


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ https://www.suryaepaper.com

సంపుటి 19 | సంచిక 122

శుక్రవారం | 20 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, తదియ మ.3.33, ఉత్తరాభాద్ర రా.9.13, వర్జ్యం ఉ.7.11 నుంచి 8.44 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.46 నుంచి 9.33 వరకు తిరిగి మ.12.37 నుంచి 1.22 వరకు



3 లో

## తెలంగాణ నేతలకు అధిష్టానం
# అభినందన

● పంచాయతీ, మున్సిపోల్స్‌లో సాధించిన విజయాలపై సంతృప్తి ● మరింత పట్టు సాధించాలని కాంగ్రెస్ పెద్దల సూచన ● మల్లికార్జున ఖర్గే, రాహుల్‌తో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం, మంత్రులు, ముఖ్య నేతల భేటీ ● పలు అంశాలపై చర్చించిన నేతలు

ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, డా.ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

## బ్లాక్ బాక్స్ కాదు... గ్లాస్ బాక్స్
# విధానం కావాలి

● ఏఐను చూసి కొందరు భయపడుతున్నారు ● మేం అందులోనే భారత్ భవిష్యత్తును చూస్తున్నాం ● ఏఐ వినియోగానికి మోడీ 3 సూచనలు ● ఏఐ నైతిక వినియోగానికి సమగ్ర రోడ్ మ్యాప్ ● విలువలు, లేకుండా సాంకేతికతను ఉపయోగిస్తే స్వీయ విధ్వంసకరం ● ఏఐ సదస్సును చూసి గ్లోబల్ సౌత్ గర్విస్తోందని వెల్లడి ● అన్ని ప్రపంచ దేశాలకూ ఏఐ ఫలాలు అందాలని సూచన ● ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోడీ కీలకోపన్యాసం



6 లో

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని చూసి కొందరు భయపడుతున్నారని, కానీ అందులో దేశ భవిష్యత్తును భారత్ చూస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. దేశ భవిష్యత్ వికాసంలో మైలురాయిలా ఏఐ నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సానుకూల, ఆశావాద దృక్పథంతో ఏఐ ఆవిష్కరణలను భారత్ స్వాగతిస్తోందన్నారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు-2026లో భాగంగా గురువారం దిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ముఖ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మోదీ కీలకోపన్యాసం ఇచ్చారు.

## నష్టాలతో స్టాక్
# మార్కెట్లు



5 లో

● విలవిల...రూ.7.5 లక్షల కోట్లు ఆవిరి! ● 1200 పాయింట్లకుపైగా నష్టపోయిన సెన్సెక్స్ ● అంతర్జాతీయ ఉద్రిక్తతలు, క్రూడాయిల్ ధరలే కారణం ● అన్ని రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి

## ఉచితాలు
# అనుచితాలు



6 లో

● ఉచిత పథకాల వల్ల రాష్ట్రాల అభివృద్ధికి విఘాతం ● ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సుప్రీం సూచన

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 26 నుంచి తెలంగాణ
# అసెంబ్లీ సమావేశాలు

● 28న బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ● 23న కేబినెట్‌లో చర్చించి నిర్ణయం ● 10-15 రోజులు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం



3 లో

ఈ నెల 26 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల విశ్వసనీయ సమాచారం. దానిపై ఈనెల 23న జరగబోయే కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 28న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాలు దాదాపు 10 నుంచి 15 రోజులు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## దేశంలోనే మోడల్‌గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు



3 లో

● సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పరిశీలన జరగాలి ● యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మత్తులు చేపట్టండి ● సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి ● ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

## ధరణి దోపిడీపై
# ఉక్కుపాదం

● కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు ● మంత్రి పొంగులేటి

తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థని ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు.



వివరాలు-3లో

## అంతా ఇంతే!




ముందు పంచినా
ఆ తర్వాత గుంజుకుంటాం కదా !

## నేడు బీసీల
# నిరసన



2 లో

● రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు దీక్షలు - నిరసనలు ● ఒకవైపు పరీక్షలు జరుగుతుంటే జడ్పీటీసీ - ఎంపీటీసీ ఎన్నికలా..? ● ఇంకోవైపు కోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసు ● బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళతారు ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

# సమ్మక్క - సారలమ్మల వీరగాథ

● ఆసక్తిగా విన్న రాహుల్, ఖర్గే.. ● మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతల అభినందనలు

వివరాలు-2లో



# ధర్మం, ధైర్యం చత్రపతి శివాజీ నైజం



● జాతి స్వాభిమానాన్ని నిలిపిన యోధుడు ● స్వాభిమానానికి ప్రతీక శివాజీ ● ఆయన పరిపాలన ఎందరికో ఆదర్శం ● ఎంపీ ఈటల రాజేందర్

వివరాలు-7లో

## గద్దర్ అవార్డుల కమిటీలో
# కీలక మార్పు



● జ్యూరీ కమిటీలో కీలక మార్పులు చేసిన ప్రభుత్వం ● స్పెషల్ జ్యూరీ ఛైర్మన్‌గా ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ నియామకం ● ఈ మేరకు ఉత్తర్వులు జారీ




# గద్దర్ సినిమా అవార్డుల కమిటీలో కీలక మార్పు



● జ్యూరీ కమిటీలో కీలక మార్పులు చేసిన ప్రభుత్వం

● స్పెషల్ జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ నియామకం ● ఈ మేరకు ఉత్తర్వులు జారీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025 జ్యూరీ కమిటీలో కీలక మార్పులు చేశారు. స్పెషల్ జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజను నియమించారు. దర్శకుడు రాఘవేంద్రరావు స్థానంలో తమ్మారెడ్డి భరద్వాజకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు గురువారం తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది ఉగాది సందర్భంగా మార్చి 19న అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఈ పురస్కారాలకు ఎంపికైన చిత్రాల స్క్రీనింగ్ ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభమైంది. తెలుగు సినీ పరిశ్రమకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని, భారతీయ సినీ రంగానికి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించిన విషయం తెలిసిందే. తెలంగాణ సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు అంటూ గద్దర్‌ను వారు కొనియాడారు. ప్రతిభ, పారదర్శకత ప్రమాణంగా గద్దర్ సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ పురస్కారాలకు ఎంపిక చేసే సినిమాల్లో వాణిజ్య అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో మంచి సినిమాలను మరింత ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందన్నారు. గతేడాదిలాగే ఇప్పుడూ భారీ స్థాయిలో అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తామన్నారు.

# నేడు బీసీల నిరసన



● రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు -- దీక్షాలు- నిరసనలు ● ఒకవైపు పరీక్షలు జరుగుతుంటే జడ్పీటీసీ - ఎంపీటీసీ ఎన్నికలా..?

● ఇంకోవైపు కోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసు ● బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళతారు

● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం జడ్పిటిసి - ఎంపిటిసి ఎన్నికలకు వెళ్తామని అధర -- బాధరగా చర్యలు చేపడుతుంది. ఒకవైపు మార్చి, ఏప్రిల్ నెలలో మొత్తం పరీక్షల సీజన్ యుంది. ఇలాంటి సమయంలో ఎన్నికలకు ఎలా వెళతారని సవాల్ చేశారు. ఇంకోవైపు కోర్టులో కేసు నడుస్తుండగా మరో వైపు 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళతారని ఆర్ కృష్ణయ్య ప్రశ్నించారు. ఒక వైపు ఫ్రిబ్రవరి 25 నుంచి మార్చి 20 వరకు ఇంటర్ ప్రాక్టికల్ మార్చి 14 నుంచి ఏప్రిల్ 20 వరకు **10వ తరగతి పరిక్షలు**

ఏప్రిల్ నెలలో డిగ్రీ సెమిస్టర్ పరిక్షలు యున్నవి. ఏప్రిల్ నెలలో ఇంజనీరింగ్ పరిక్షలు ఏప్రిల్ -- మే నెలలో ఎంసెట్ -- ఐ సెట్ పరిక్షలు యున్నవి. విద్యార్థులు -- టీచర్లు ప్రభుత్వ సిబ్బంది బిజిగా యుండగా ఎన్నికల ఎలా -- ఎవరితో నిర్వహిస్తారని ఆర్. కృష్ణయ్య ప్రశ్నించారు. జడ్పిటిసి - ఎంపిటిసి ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళతారని రేపు 20న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు ముట్టడిలు - ధర్నాలు -- దీక్షాలు- నిరసనలు చేపట్టాలని రాష్ట్ర బి.సి. ప్రజలకు తెలంగాణ బి.సి జాక్ చైర్మన్, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. బి.సి.లకు అన్యాయం చేయాలనీ అన్ని పార్టీలు కుట్రలు చేస్తున్నాయి. బి.సి.లు తెగించి పోరాడకపోతే భవిష్యత్తు తరాలకు అన్యాయం జరుగుతుంది. ప్రభుత్వం నిర్లక్ష్యంగా బిసి వ్యతిరేక వైఖరితో బి.సి లను అణిచి పెడుతుంటే రాజకీయ పార్టీలన్నీ ప్రత్యక్ష పాత్ర వహిస్తున్నాయి. ద్వంద వైఖరి అవలంబిస్తుంది. ఇప్పుడు 42 శాతం సాధించకపోతే భవిష్యత్తులో ఎప్పుడూ రాదని హెచ్చరించారు. బి.సి.లు చివరి పోరాటంకు సిద్దం కావాలి. ఒకవైపు హైకోర్టులో కేసు నడుస్తుంది. కోర్టు తీర్పు రాకముందే అధరా - బదలాగా ఎన్నికలకు వెళ్లవలసి అవసరం ఏముంది. కేసు 100% బీసీల పక్షాన రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగానే ఉంది. కేసు బీసీల పక్షాన వస్తుందని భయపడే 17 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ బీసీలకు అన్యాయం చేయ తలబెట్టారని విమర్శించారు.

గత ఒక సంవత్సరం నుంచి 100 సార్లుకు పైగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, ధర్నాలు, ర్యాలీలు, నిరాహార దీక్షలు, కుల సంఘాల సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, సత్యా గ్రహ దీక్షలు, ధర్మదీక్షలు, న్యాయ పోరాట దీక్షలు చివరకు రాష్ట్రస్థాయి బంద్ జరిపాం.

అయినా ప్రభుత్వం ఉద్యమాలను స్పందించకుండా - ఉద్యమాలు గుర్తించకుండా గుడ్డిగా బలవంతం గా బీసీలకు అన్యాయం చేస్తూ ముందుకు వెళుతుంది. దీనిని ఎట్టి పరిస్థితిలో సహించమని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.

పైగా బీసీ సంఘాలను - నాయకులను బెదిరించి, హెచ్చరించి ఉద్యమాలను తమదారుకి తెచ్చుకుంటూ ఉద్యమాలు నీరు గార్చడానికి కుట్రలు చేస్తుంది. దీనిని ఎట్టి పరిస్థితులలో సహించమని హెచ్చరించారు. ఉద్యమం - బీసీ వాదం ప్రజలలోకి వెళ్తుంది. ఎవరు ఆపిన ఆగదని దీనిని ప్రజలే ముందుకు నడిపిస్తారని హెచ్చరించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా కోర్టులలో బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలోని బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం బి.సి ఉద్యమం పల్లె పల్లెకు వెళ్ళింది. ఇంటింటికి వెళ్ళింది. ఇది ప్రజా ఉద్యమంగా మారిందని దీనిని ఎవరు అడ్డుకోలేరని కృష్ణయ్య స్పష్టం చేశారు.



# భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీదే అధికారం

● రాష్ట్రంలో బీజేపీకి ఆదరణ పెరుగుతుంది ● రాష్ట్రంలో మేధావులు అందరూ బీజేపీకి మద్దతు ఇస్తున్నారు

● పాలన గాలికి వదిలేసి సీఎం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారు ● రాష్ట్రంలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

● కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో బిజెపికి ఆదరణ పెరుగుతుందని, తెలంగాణ రాజకీయ చరిత్రలో మొట్ట మొదటిసారిగా సొంతగా కరీంనగర్ లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా కేంద్ర మంత్రి స్థానిక ఎంపీ బండి సంజయ్ ను ఘనంగా సత్కరిస్తున్నట్లు తెలిపారు. గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా కార్పొరేటర్ గా పోటీ చేసి గెలుపొందిన కరీంనగర్ 10వ డివిజన్ కార్పొరేటర్ సొగాని కొమరయ్య భారతీయ జనతా పార్టీలో చేరారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తో పాటు మేయర్ పీఠం కైవసం చేసుకునేందుకు కృషి చేసిన సునీల్ రావు ను ఎన్నికల ఇన్చార్జి మనోహర్ రెడ్డి ను మిగిత సభ్యులకు ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. గురువారం బీజేపీలో చేరిన ఇండిపెండెంట్ కార్పొరేటర్ విద్యావేత్త కొమురయ్య ను పార్టీలోకి సాధారంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి ఆదరణ పెరుగుతుందన్నారు. మొన్న జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయం దీనికి సంకేతం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది మేధావులు బిజెపిలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారు రోజు నాతో మాట్లాడుతున్నారు. త్వరలో బిజెపిలో చేరేందుకు సిద్ధమవుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు చిట్ చాట్ లతో పబ్బం గడుపుతు పరిపాలన ను గాలికి వదిలేసారు అన్నారు. తెలంగాణలో విద్యావ్యవస్థను భ్రష్టపట్టించారు స్వయంగా ముఖ్యమంత్రి విద్యాశాఖను చూస్తున్న ఎలాంటి మార్పు లేదు గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ల పేరుతో విద్యావ్యవస్థను బ్రష్టు పట్టిస్తే రేవంత్ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటూ డ్రామాలు ఆడుతూ విద్య వ్యవస్థను గాలికి వదిలేసిందన్నారు. ఉద్యోగుల సంఘం నేతలు మొన్ననే నాతో మాట్లాడడం జరిగింది రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక గత రెండేళ్లుగా 60 మందికి పైగా చనిపోయారని ఉద్యోగల సంఘం ఆవేదన వ్యక్తశీ చేసిందన్నారు.

ఫీజు రియంబర్స్మెంట్, రిటర్మెంట్ బెనిఫిట్స్ ఎందుకు ఇవ్వడం లేదో రాష్ట్రప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. గత ప్రభుత్వం ఎలాంటి తప్పులు చేసిందో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పులు చేస్తూ విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్ట పట్టిస్తున్నారన్నారు. కరీంనగర్ తెలంగాణ గుండెకాయ లాంటిది. ఉద్యమాల గడ్డ. అలాంటి ఉద్యమాల గడ్డపై మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడమంటే భవిష్యత్ తెలంగాణ బిజెపిదే అని అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



● కాంగ్రెస్ పార్టీకి మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరిక ● ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్‌తో ములాఖత్ అయిన హరీష్

● బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని హెచ్చరిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, ప్రజలు ఇచ్చిన తీర్పును కాదని బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. శుక్రవారం ఆదిలాబాద్ జైలులో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో ఆయన ములాఖత్ అయ్యారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లిలో పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేసిందన్నారు.

మహిళల పట్ల కాంగ్రెస్ నేతలు అసభ్యకరంగా ప్రవర్తించడం సరికాదని, మంత్రి వివేక్ సైతం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మద్యం మత్తులో బీఆర్ఎస్ మహిళా కౌన్సిలర్లను అగౌరవపరిచారన్నారు. కానీ ఈ విషయాన్ని మంత్రి సైతం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇంత జరిగినా ఎన్నికల కమిషన్ చోద్యం చూస్తోందా అని ప్రశ్నించారు. పోలీసులు సైతం కాంగ్రెస్ నాయకులకు చుట్టముల వ్యవహరిస్తున్నారన్నారు.

**పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదు..**

బాల్క సుమన్‌ను సమీపంలో ఉన్న జైల్లో పెట్టడకుండా 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇల్లు వేయడం అన్యాయమని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం ఖూనీ చేస్తుంటే రాహుల్ గాంధీకి పట్టదా అన్నారు. ప్రజా తీర్పును కాలరాయడం సరికాదన్నారు.

అదేవిధంగా పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చుట్టంలా వ్యవహరిస్తున్నారని చట్టం ఎవరికి చుట్టం కాదని అన్నారు.

భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదని.. పోలీసులు తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రజల రక్షణ కోసం కవాతు నిర్వహించాల్సిన పోలీసులు బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేసేందుకు పోలీసు కవాతు నిర్వహిస్తున్నరన్నారు. ఇందులో మాజీ మంత్రి జోగురామన్న, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, ఎమ్మెల్సీ శంభో పతి రాజు, నాయకులు దివాకర్ రావ్, ప్రవీణ్ కుమార్, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.



# 6 గ్యారెంటీల అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించండి

● సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ

● లేదంటే కాంగ్రెస్‌ను నిలదీస్తాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ఇప్పటికీ కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 95 శాతం పెండింగ్?లోనే ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈసారి 2026-27 బడ్జెట్?లో అయినా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. నిధులు కేటాయించకపోతే తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని రెండు బడ్జెట్లలో హామీల అమలు కోసం కేటాయింపులు చేయని ప్రభుత్వం ఈ బడ్జెట్?లో అయినా నిధులు కేటాయించాలని నాలుగు కోట్ల ప్రజల పక్షాన కోరుతున్నానన్నారు.

**ఇచ్చిన హామీలు నెరవేర్చండి:** ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని కేటీఆర్ కోరారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు.

ఆయా వర్గాలకి రెండు సంవత్సరాలుగా ఎగగొట్టిన హామీలను... కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈసారి కేటాయింపులు చేయాలన్నారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాన్ని నిలబెట్టుకోవాలన్నారు. 2026-2027 బడ్జెట్‌లో 6 గ్యారెంటీలు, 420 హామీలు, డిక్లరేషన్ల కింద ఇచ్చిన వాగ్దానాల అమలుకు తగిన నిధులు కేటాయించకపోతే ఎక్కడికక్కడ మోసకారి కాంగ్రెస్?ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు.

**సీఎం, మంత్రులు ప్రజాక్షేత్రంలో తిరగలేదు:** కేసీఆర్ హయాంలో తెలంగాణను పంజాబ్?నే తలదన్నేలా, దేశానికే ధాన్యాగారంగా తీర్చిదిద్దిన రైతులకు అందిన రైతుబంధును 15 వేలకు వెంచాతమని మాటిచ్చి మోసం చేసినందుకు ముందు క్షమాపణలు చెప్పి, ఆ మొత్తాన్ని బడ్జెట్?లో కేటాయించాలన్నారు. తొలి ఏడాదే రెండులక్షల ఉద్యోగాల భర్తీతోపాటు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుకు కూడా బడ్జెట్?లో కేటాయింపులు చేయాలన్నారు.

ప్రస్తుతం మీడియాలో, ఇతర మాధ్యమాల ద్వారా వస్తున్న వార్తలు, సమాచారం ప్రకారం రానున్న బడ్జెట్‌లో కూడా అభయహస్తంలో హామీ ఇచ్చిన గ్యారెంటీలు, హామీలకు నిధుల కేటాయింపు చేస్తున్నట్లు కనబడటం లేదని ప్రజాపాలన పేరిట మరొక్కసారి ప్రజలను మభ్యపెట్టడానికి, నిట్టనిలువునా మోసగించడానికే సన్నాహాలు చేస్తున్నట్లు కనబడుతోందన్నారు. పనికిరాని అంశాలను తెరపైకి తెచ్చి ప్రతిసారి అటెన్షన్ డైవర్ట్ చేయాలని మీరు చేస్తున్న కుట్రలు తెలంగాణ సమాజానికి అర్థమైపోయాయన్నారు. నాటి గ్యారంటీ కార్డులే ఇవాళ బాకీ కార్డులై మీ పాపాలను ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తున్నాయి..

ప్రజల నోట్లో మట్టి కొట్టిన మీ పాపాల ప్రక్షాళన జరగాలంటే కనీసంఈ సారి బడ్జెట్ లోనైనా మ్యానిఫెస్టోలో హామీల ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఇచ్చిన వాగ్దానాల అమలుకు తగిన నిధులు కేటాయించకపోతే, ఎక్కడికక్కడ మోసకారి కాంగ్రెస్?ను ప్రజలపక్షాన నిలదీస్తామని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజాగ్రహానికి ముఖ్యమంత్రితోపాటు, మంత్రులు ప్రజాక్షేత్రంలో తిరగలేరని హెచ్చరించారు.

# ఓటరు జాబితాల సవరణపై ఈఆర్వోలకు శిక్షణ

ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని సీఈఓ కార్యాలయంలో నాలుగు జిల్లాలకు చెందిన ఎన్నికల నమోదు అధికారులకు (ఈఆర్వోలు) ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మెద్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మొత్తం 50 మంది ఈఆర్వోలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ శిక్షణలో ఓటరు జాబితాల తయారీ, సవరణ, నిర్వహణ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు, త్వరలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై వివరంగా చర్చించారు. ఎన్నికల జాబితాల్లో ఖచ్చితత్వం, పారదర్శకత, సమగ్రతను పాటించేందుకు ఫీల్డ్ స్థాయి అధికారుల సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు. క్లెయిమ్స్, ఆబ్జెక్షన్ల పరిశీలన, చట్టపరమైన నిబంధనలు, సమయపట్టికల అమలు, సాంకేతికత వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

ఈ సందర్భంగా శ్రీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల జాబితాల పరిశుభ్రతను కాపాడడం ఈఆర్వోల కీలక బాధ్యత అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడంతో పాటు, అనర్హుల పేర్లను చట్టబద్ధంగా తొలగించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఎస్ఐఆర్ అమలులో ఎదురయ్యే సవాళ్లు, పరిష్కారాలపై చర్చించగా, అధికారుల సందేహాలను నివృత్తి చేసే ఇంటరాక్టివ్ సెషన్లు కూడా నిర్వహించారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

# సమ్మక్క - సారలమ్మల వీరగాథ

● ఆసక్తిగా విన్న రాహుల్, ఖర్గే.. ● మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతల అభినందనలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ మంత్రులతో కాంగ్రెస్ అగ్రనేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క--సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క -- సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# మే నెలలో కొత్త పార్టీ

పార్టీ పేరులో తెలంగాణ పేరు ఉంటుంది : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత.

వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

# నేడు నిజామాబాద్‌లో టీ పీసీసీ చీఫ్ పర్యటన

నగర పాలక సంస్థ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న ఉమారాణి

తెలంగాణ బ్యూరో ప్రతనిధి : నేడు శుక్రవారం ఉదయం 11.30 గంటలకు నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్‌గా కూరగాయల ఉమారాణి రమేష్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.నగర అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం లక్ష్యాల సాధనలో భాగంగా కొత్త మేయర్ బాధ్యతలు చేపట్టడం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా, నగర అభివృద్ధికి కొత్త దిశను చూపేలా ఉమారాణి రమేష్ ముందడుగు వేయనున్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొననున్నారు.

# సీపీతో స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ మర్యాదపూర్వక భేటీ

కొత్త చట్టాలపై చర్చించిన న్యాయ మూర్తి మంద మురళి



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః నగరంలో న్యాయ, భద్రతా వ్యవస్థల సమన్వయానికి ప్రాధాన్యం ఇస్తూ స్పెషల్ 10వ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్, నాంపల్లి కోర్టు మంద మురళి నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సౌహార్ద వాతావరణంలో జరిగింది.

సమావేశంలో ఇటీవల అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలు, వాటి అమలులో ఎదురయ్యే సవాళ్లు, విచారణా విధానాల్లో మార్పులు, కేసుల నిర్వహణలో వేగం పెంచడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది. న్యాయ వ్యవస్థ, పోలీస్ శాఖల మధ్య సమన్వయం పెరిగితే ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించగలమని అభిప్రాయపడ్డారు. మంద మురళి మాట్లాడుతూ, కొత్త చట్టాల అమలులో పారదర్శకత, సమర్థత అత్యంత కీలకమని, పోలీస్ శాఖ సహకారం అవసరమని పేర్కొన్నారు. నేరాల నియంత్రణతో పాటు విచారణ ప్రక్రియను చట్టబద్ధంగా, వేగంగా పూర్తి చేయడానికి పరస్పర అవగాహన అవసరమని చెప్పారు.

సీపీ సజ్జనార్ మాట్లాడుతూ, న్యాయస్థానాల మార్గదర్శకాలు పోలీస్ శాఖకు దిశానిర్దేశం చేస్తాయని, కొత్త చట్టాలపై అధికారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల భద్రత, న్యాయం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ భేటీ ద్వారా న్యాయ--పోలీస్ వ్యవస్థల మధ్య సమన్వయం మరింత బలోపేతం అవుతుందని వర్గాలు అభిప్రాయపడ్డాయి. నగరంలో చట్టసంరక్షణ మరింత కట్టుదిట్టం అవుతుందని, కేసుల పరిష్కారం వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తమైంది.




# 26 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

● 28న బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ● 23న కేబినెట్‌లో చర్చించి నిర్ణయం
● 10-15 రోజులు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం



హైదరాబాద్ : ఈ నెల 26 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల విశ్వసనీయ సమాచారం. దానిపై ఈనెల 23న జరిగబోయే కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 28న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాలు దాదాపు 10 నుంచి 15 రోజులు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.
రసవత్తరంగా బడ్జెట్ సమావేశాలు : ఈసారి బడ్జెట్ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయం మరింత ఆసక్తిగా ఉండనుంది. ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని చూస్తున్నాయి. 6 గ్యారెంటీల అమలు 13 అంశాల హామీలపై తదితర రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి ప్రాజెక్టులు, యూరియా కొరత, ఉద్యోగ నియామకాలు, హిల్ట్ పాలసీ వంటి సమస్యలపై అసెంబ్లీ వేదికగా గళమెత్తనున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్షాల దాడిని సమర్థవంతంగా ఎదుర్కోవాలనే అంశాలపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈసారి బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత, మాజీ సీఎం కేసీఆర్ వస్తారా? లేదా అనే ప్రశ్నలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. ఒకవేళ కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరైతే మరింత ఇంట్రెస్టింగ్‌గా ఉండే అవకాశం ఉంది.
3 లక్షల కోట్లతో గతేడాది బడ్జెట్ : 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,04,965 కోట్ల అంచనా వ్యయంతో కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది పూర్తిస్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆ బడ్జెట్లో సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆర్థిక మంత్రి భట్టి తెలిపారు. ఆరు గ్యారంటీలకు సుమారు రూ.56,084 కోట్లను కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు కాగా, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా వెల్లడించారు. రాష్ట్రం రుణాలు రూ.5,04,814 కోట్లుగా ఉన్నాయని తెలిపారు. శాసనసభలో బడ్జెట్ భట్టి విక్రమార్క 1.43 గంటల పాటు ప్రసంగించిన సంగతి తెలిసిందే.
మార్పు తెచ్చేలా మా పాలన : గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని, తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిరంతరం పనిచేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ప్రజలకు నిజాలు చెప్పకపోతే సార్థకంగా చెప్పేవే నిజమని అనుకుంటారని, మార్పు తెచ్చేలా బాధ్యతాయుత పాలన అందిస్తామని తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు ఇవే...

**మహాలక్ష్మి పథకం**
ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం
రూ. 500 కే గ్యాస్ సిలిండర్
ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

**రైతు భరోసా**
రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు రూ. 15,000.
వ్యవసాయ కూలీలకు(కౌలు రైతులు) రూ. 12,000 ఆర్థిక సాయం.
వరి పంటకు రూ. 500 బోనస్.

**గృహ జ్యోతి**
ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పంపిణీ.

**ఇందిరమ్మ ఇళ్లు**
ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు. స్థలం ఉండి అర్హులైన వారికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం.
తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం కేటాయింపు.

**రాజీవ్ యువవికాసం**
విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు.
ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్థాయిలో పాఠశాలల ఏర్పాటు.

**చేయూత**
వృద్ధులు, వితంతువులు ఇతరులకు నెలకు రూ. 4,000 ఆసరా పెన్షన్.
రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 10 లక్షల వరకు ఉచిత బీమా.
ఈ ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ఎన్నికల సమయంలో విస్తృతంగా ప్రచారం చేయడంతో అధికారంలోకి వచ్చింది. మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్గా ప్రస్తుతం ఐటీ శాఖ మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు వ్యవహరించారు. ఈసారి బడ్జెట్ సమావేశాల్లో ఆరు గ్యారెంటీల ప్రస్తావన కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నుంచి రానున్నట్లు సమాచారం.

## శివాజీ స్వరాజ్య స్ఫూర్తితో బీసీల రాజకీయ సంగ్రామం

● శివాజీ స్ఫూర్తితో బీసీల రాజకీయ పునరుజ్జీవనం - ర్యాగ అరుణ్
● కులగణన--42% రిజర్వేషన్లే మా లక్ష్యం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతోత్సవాలలో: గుజ్జ సత్యం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన మీడియా సమావేశం బీసీ ఉద్యమానికి కొత్త దిశను నిర్దేశించింది. సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాగ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సమావేశంలో బీసీ జేఏసీ కన్వీనర్ రాగ నేత, ఓయూ జేఏసీ విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు వంశీ నేత, ఎంబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నిమ్మల వీరన్న, బీసీ శివాజీ ఆర్మీ స్టేట్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ఓయు జెఏసి చైర్మన్ బాలకృష్ణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ నేత తదితరులు పాల్గొన్నారు. గుజ్జ సత్యం మాట్లాడుతూ, "శివాజీ మహారాజ్ కేవలం యోధుడు మాత్రమే కాదు, సమానత్వాన్ని స్థాపించిన శక్తివంతమైన పరిపాలకుడు. ఆయన 'అష్టప్రధాన్ మండలి'లో వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సమగ్ర పాలనకు నాంది పలికారు" అని గుర్తు చేశారు. మహిళల గౌరవం, రైతుల రక్షణ, స్థానిక పరిపాలన బలోపేతం వంటి అంశాల్లో శివాజీ తీసుకున్న నిర్ణయాలు నేటి పాలకులకు ఆదర్శమని పేర్కొన్నారు. "శివాజీ స్వరాజ్యం అంటే ప్రజల పాలన. అదే స్ఫూర్తితో బీసీలకు స్వీయ రాజకీయాధికారం రావాలి. జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం దక్కాలి" అని ఆయన స్పష్టం చేశారు. "డేటా ఆధారిత ప్రజాస్వామ్యం" కులగణన చేపట్టి బీసీల వాస్తవ సంఖ్యను వెల్లడించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "డేటా లేకుండా న్యాయం జరగదు. కులగణన ఆధారంగా రిజర్వేషన్ల పునర్విభజన అవసరం" అని అన్నారు. తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని, ఇందుకోసం పార్లమెంట్‌లోనూ పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాగ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, "శివాజీ మహారాజ్ సామాన్య ప్రజలకు రాజ్యాధికారం అందించిన మహానుభావుడు. అదే విధంగా బీసీలు కూడా పాలనలో కీలక పాత్ర పోషించాలి" అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల విజయాలు ఉద్యమానికి నిదర్శనమని చెప్పారు. "105 మున్సిపాలిటీల్లో బీసీ చైర్పర్సన్లు ఎన్నిక కావడం, వైస్ చైర్పర్సన్లలో గణనీయ ప్రాతినిధ్యం దక్కడం బీసీ ఐక్యత ఫలితం" అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ మహా ర్యాలీలు, యువజన చైతన్య సభలు నిర్వహించి, బీసీ హక్కులపై అవగాహన పెంచుతామని ప్రకటించారు. "42% రిజర్వేషన్లు, కులగణన, జనాభా దామాషా పదవుల కేటాయింపు సాధించే వరకు మా ఉద్యమం ఆగదు" అని స్పష్టం చేశారు. శివాజీ ధైర్యం, వ్యూహాత్మక నాయకత్వం నేటి బీసీ యువతకు స్ఫూర్తి కావాలని అన్నారు. "విద్య, ఉపాధి, రాజకీయాల్లో బీసీ యువత ముందుకు రావాలి. శివాజీ చూపిన స్వరాజ్య భావనను సామాజిక న్యాయ స్వరాజ్యంగా మలచాలి" అని పిలుపునిచ్చారు.

## తెలంగాణ నేతలకు అధిష్టానం అభినందన

● పంచాయతీ, మున్సిపోల్స్‌లో సాధించిన విజయాలపై సంతృప్తి ● మరింత పట్టు సాధించాలని కాంగ్రెస్ పెద్దల సూచన
● మల్లికార్జున ఖర్గే, రాహుల్‌తో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం, మంత్రులు, ముఖ్య నేతల భేటీ ● పలు అంశాలపై చర్చించిన నేతలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహ, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, డా.ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.
సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, "ప్రజల తెలంగాణ" లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల



ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

## సీఎం రేవంత్ క్వాష్ పిటిషన్‌పై
# హైకోర్టులో విచారణ వాయిదా

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్‌స్టేషన్లలో 2023లో రేవంత్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి.
ఈ కేసులకు సంబంధించి భూపాలపల్లి కోర్టులో హాజరునుంచి హైకోర్టు మినహాయింపునిచ్చింది. బహిరంగ సభల్లో తనపై తీవ్ర ఆరోపణలు చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు రేవంత్‌పై 2 కేసులు నమోదయ్యాయి.
ఈ రెండు కేసులను కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు..
కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలుకు గండ్ర తరఫు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం 3 వారాలకు వాయిదా వేసింది.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II సర్కిల్-43, తార్నాక,
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన
**నిట్ నెం.11/EE-II/CIR-43/SBZ/GHMC/2025-26,** **తేదీ: 18-02-2026**
**పని పేరు:** (1) సిసి రోడ్డు వేయడం (2) షిఫ్టింగ్ కోసం కార్మికులను మరియు టిప్పర్‌ను నియమించుకోవడం (3) కంప్యూటర్ ఉపకరణాల సరఫరా మరియు సంస్థాపన మొదలైనవి, (4) జెడ్‌సి పేషి ప్యాంట్రీ గది పునరుద్ధరణ (5) ఎస్‌డబ్ల్యుడి వార్షిక డీసిల్టింగ్ (3వ రీకాల్) (5 పనులు). (1) 10 పిఎస్‌సిసి స్తంభాలను అందించడం (2వ రీకాల్) (1 పని) **అంచనా వ్యయం వరుసగా (రూ. లక్షలలో) : 27.98, 1.52 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం :** 20-02-2026 మ॥ 1.00 గం॥ల నుండి 24-02-2026 మ॥ 1.00 గం॥ వరకు మరియు 20-02-2026 మ॥ 1.00 గం॥ల నుండి 26-02-2026 మ॥ 1.00 గం॥ వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-**II,** సర్కిల్ - 43, తార్నాక, GHMC, సికింద్రాబాద్ జోన్, సెల్ నెం. 9704405076. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-43, తార్నాక, సికింద్రాబాద్ జోన్, GHMC
**DIPR.RO.No.15591-PP/CL/Advt/1/2025-26 , Dt: 19-02-2026**

## ధరణి దోపిడిపై ఉక్కుపాదం..

● కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు.. ● మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థని ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని మంత్రి పొంగులేటి అన్నారు.
**లోపాలు సరిదిద్దుతుండగానే..**
బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ కు సంబంధించి సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో లోపాలు బయటపడ్డాయని.. వాటిని సరిదిద్దుతుండగానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని మంత్రి పేర్కొన్నారు. అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారన్నారు. అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పారు.
**కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు**
నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని మంత్రి ఆరోపించారు. ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

# రాత్రంతా వ్యాపారాలు షురూ

● చేసుకునేలా సర్కార్ వెసులుబాటు..! ● వ్యాపారస్తులకు ఇక లాభాలే లాభాలు..
● రంజాన్ పర్వదినం పుస్కరించుకుని అనుమతులు



హైదరాబాద్ : ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ మాసం మొదలైపోయింది. ప్రత్యేక ప్రార్థనలతో, ఉపవాసాలతో భక్తి ప్రవృత్తుల నడుమ రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు ముస్లింలు సిద్ధమయ్యారు. ముఖ్యంగా హైదరాబాద్ జంట నగరాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ముస్లింలు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఎంతో నిష్ఠతో అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఇప్పటికే నగరాల్లో వ్యాపార, దుకాణ సముదాయాలు కిటకిటలాడుతూ కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో వ్యాపారస్తులు రాత్రంతా తమ వ్యాపారాలను నిర్వహించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. రంజాన్ పవిత్రమైన మాసం కావడంతో రాత్రంతా వ్యాపారాలు చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ క్రమంలో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర సర్కార్ జారీ చేసింది. ప్రభుత్వ సానుకూల నిర్ణయం పట్ల వ్యాపారస్తులు, ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత పవిత్రమైన రంజాన్ మాసాన్ని కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి మరింత ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశం తమకెంతో మేలు చేస్తుందని, ఈ నెలంతా పెద్దఎత్తున వ్యాపారం జరుగుతుందని, ఇది తమకు ఆర్థికంగా ఎంతో లాభాలు చేకూరుస్తుందని వ్యాపారస్తులు చెబుతున్నారు. కాగా, ప్రభుత్వ నిర్ణయం మేరకు పోలీసులు ముస్లింలకు, బడా వ్యాపారస్తులకు పలు సూచనలు చేశారు. రంజాన్ అంటేనే ముందుగా గుర్తొచ్చేది హలీమ్..! ఇది లేకుండా రంజాన్ మాసం పూర్తవదనేది హలీం ప్రియులు చెబుతున్న మాట. ఎంతో మంది హలీమ్ కోసం ఏడాదంతా ఎంతో ఆశగా ఎదురుచూస్తుంటారు కూడా. ఈ క్రమంలో హలీమ్ వ్యాపారులకు పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. హలీమ్ వ్యాపారం చేసుకోండి.. అదే విధంగా రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులే చూసుకోవాలని సూచిస్తున్నారు. హలీమ్ ఏర్పాటు చేసే దుకాణ సముదాయాల వద్ద వచ్చిన కస్టమర్లకు నాణ్యతతో కూడిన హలీమ్‌ను అందించడంతో పాటు జనం పెద్దఎత్తున గుమిగూడకుండా చూడాలని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కాగా, 2026లో జీహెచ్ఎంసీ ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాట్ల కోసం రాజకీయ నాయకులు సైతం ప్రణాళికలు చేసుకుంటున్నారు. పార్టీలకు అతీతంగా పవిత్ర రంజాన్ మాసాన్ని ఆనందంగా జరుపుకోవాలని.. అందుకు గాను తెలంగాణలోని ఆయా పార్టీలు సహకరించాలని తెలంగాణ పోలీస్ శాఖ కోరింది.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**
**Regd. Office:** Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.
దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 10.03.2026 ఉ . 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.
**Auction Date: 10.03.2026 - ASIFABAD DISTRICT - SIRPUR KHAGAZNAGAR:** 4040001617, 4040001710, 4040001930, 4040002118, 4040002184, 4040002190, 4040002198, 4040002329. **Auction Date: 10.03.2026 - JAGTIAL DISTRICT - JAGTIAL:** 2268001549, 2268001786, 2268001843, 2268001961, 2268001991, 2268002002, 2268002003, 2268002321, 2268002342, 2268002354, 2268002372, 2268002374, 2268002375, 2268002421, 2268002472, 2268002553, 2268002554, 2268002614, 2268002618, 2268002991, 2268003030. **JAGTIAL-YAWAR ROAD:** 3918000225, 3918000674, 3918000741, 3918000751, 3918000907, 3918001059, 3918001178, 3918001230, 3918001231, 3918001238, 3918001284, 3918001338, 3918001353, 3918001400, 3918001415, 3918001418, 3918001438, 3918001771. **KARIM NAGAR-MALLIAL:** 3922002813, 3922003083, 3922003133. **Auction Date: 10.03.2026 - MANCHERIAL DISTRICT - BELLAMPALLY:** 3257000893, 3257000905, 3257000912, 3257000945, 3257000950, 3257001010, 3257001013, 3257001037, 3257001054, 3257001242, 3257001243. **CHINOOR-ADILABAD:** 3957000253, 3957000425, 3957000612, 3957000614, 3957000759, 3957000790, 3957000797, 3957000891, 3957000915, 3957000922, 3957001041, 3957001048, 3957001053. **LUXETTIPET-ADILABAD:** 3904001199, 3904001338, 3904001432, 3904001607, 3904001628, 3904001633, 3904001656, 3904001660. **MANCHERIAL-HIGHWAY ROAD:** 3909000227, 3909000458, 3909000997, 3909001026, 3909001094, 3909001202, 3909001203, 3909001231, 3909001239, 3909001299, 3909001392, 3909001418, 3909001445, 3909001481, 3909001497, 3909001750, 3909001833, 3909002035. **MANCHERIAL-MAIN ROAD:** 3919000489, 3919000894, 3919000924. **Auction Date: 10.03.2026 - SIDDIPET DISTRICT - CHERIYAL-WARANGAL:** 3863000283, 3863000351, 3863000358, 3863000439, 3863000466, 3863000594, 3863000854, 3863001000, 3863001022, 3863001075, 3863001081, 3863001085, 3863001087, 3863001091, 3863001094, 3863001126, 3863001136, 3863001149, 3863001156, 3863001282. **GAJWEL:** 3032000384, 3032001091, 303200177. **HUSNABAD:** 4005000970, 4005001194, 4005001238, 4005001246, 4005001259, 4005001264, 4005001279, 4005001298, 4005001342, 400501313. **SIDDIPET:** 1189001450, 1189003346, 1189003439, 1189003510, 1189003795, 1189004048, 1189004060, 1189004075, 1189004249, 1189004274, 1189004321, 1189004413, 1189004477, 1189004480, 1189004490, 1189004521, 1189004532, 1189004547, 1189004564, 1189004569, 1189004570, 1189004576, 1189004596, 1189004632, 1189004637, 1189004639, 1189004650, 1189004665, 1189004667, 1189004680, 1189004684, 1189004718, 1189004720, 1189004735, 1189004757, 1189004770, 1189004776, 1189004783, 1189004786, 1189004799, 1189004821, 1189004831, 1189004849, 1189004859, 1189004864, 1189005035, 1189005115, 1189005153, 1189005334, 1189005359.
**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 20.03.2026 ఉ. 10.00 గం.లకు ASIFABAD DISTRICT - ASIFABAD:** FIRST FLOOR, GANDHAM MURALI MOHAN , 6-133 1 ST FLOOR ,GANDHI CHOWK ,ASIFABAD, GANDHI CHOWK ROAD, OPPOSITEGANDHI CHOWK , ASIFABAD, TELANGANA , 504293, **JAGTIAL DISTRICT - KORUTLA:** FIRST FLOOR, MAMATHA COMPLEX , 2-6-295, KALLUR ROAD CHOWRASTA, BESIDEUNION BANK , KORUTLA, TELANGANA , 505326, **MANCHERIAL DISTRICT - MANCHERIAL-MAIN ROAD:** GROUND FLOOR, . , 8-494, MAINROAD, BESIDECENTRAL BANK , MANCHERIAL, TELANGANA , 504208, **SIDDIPET DISTRICT - SIDDIPET:** FIRST FLOOR, RENUKA CHAMBER , 32882, MEDAK ROAD, OPPOSITERAITHU BAZAR , SIDDIPET, TELANGANA , 502103 .. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి
MUTHOOT FINCORP LTD

# దేశంలోనే మోడల్‌గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు

● సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పరిశీలన జరగాలి ● విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
● యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టండి ● లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం జరుగుతుంది
● సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి ● ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్ః రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బడ్జెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.
ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ ప్రక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అద్దెలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. తమ ప్రభుత్వం బీసీ లకు బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ ఉ కాస్మొటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అద్దెలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అద్దెలు చెల్లిస్తుంది.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**
**Regd. Office:** Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.
దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 07.03.2026 ఉ . 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.
**Auction Date: 07.03.2026 - ADILABAD DISTRICT - ADILABAD-NEW BUS STAND ROAD:** 3952003218, 3952003420, 3952003648, 3952003684, 3952003743, 3952003806, 3952003871, 3952003985, 3952004179, 3952004302, 3952004504, 3952004663. **BHAINSA-ADILABAD:** 3956000095, 3956000109, 3956000143, 3956000149, 3956000168, 3956000252, 3956000254, 3956000259, 3956000273, 3956000343, 3956000349, 3956000362, 3956000470, 3956000526, 3956000533, 3956000565, 3956000595, 3956000668, 3956000687, 3956000710, 3956000724, 3956000729, 3956000738. **ECHODA:** 4024000404, 4024000420, 4024000537, 4024000933, 4024000939, 4024000980, 4024001010, 4024001209, 4024001222, 4024001307, 4024001539, 4024001823, 4024001838, 4024001842. **JANNARAM-PONKAL:** 4003000156, 4003000166, 4003000181, 4003000337, 4003000400, 4003000454, 4003000464, 4003000571, 4003000670, 4003000673, 4003000706, 4003000743, 4003000757, 4003000765, 4003000767, 4003000768, 4003001007. **KHANAPUR:** 4022002877, 4022003006, 4022003010, 4022003061, 4022003111, 4022003389, 4022003806, 4022003816, 4022003849, 4022003852, 4022003907, 4022003951, 4022003956, 4022003958, 4022003962, 4022003973, 4022004008, 4022004020, 4022004035, 4022004036, 4022004068, 4022004073, 4022004076. **NETAJI CHOWK-ADILABAD:** 3932002213, 3932002944, 3932003030, 3932003166. **NIRMAL-ANDHRAPRADESH:** 1960001841, 1960002193, 1960002268, 1960002287, 1960002323, 1960002330, 1960002335, 1960002358, 1960002363, 1960002372, 1960002389, 1960002390, 1960002479, 1960002621, 1960002657, 1960002670, 1960002702, 1960002706, 1960002724, 1960002751, 1960002786, 1960002791, 1960002805, 1960002858, 1960002892, 1960002901, 1960002906, 1960002912, 1960002939, 1960002972, 1960003113. **NIRMAL-RTC BUS STAND:** 3960000156, 3960000228, 3960000363, 3960000367, 3960000404, 3960000408, 3960000508, 3960000575, 3960000581, 3960000586, 3960000651, 3960000659, 3960000710, 3960000755, 3960000758, 3960000760, 3960001035, 3960001056. **UTNOOR:** 4014000168, 4014000171, 4014000317, 4014000460, 4014000463, 4014000519, 4014000621, 4014000675, 4014000718, 4014000749, 4014000767, 4014000769, 4014000773, 4014000800, 4014000806, 4014000809, 4014000842, 4014000856, 4014000960, 4014001139. **Auction Date: 07.03.2026 - KAMAREDDY DISTRICT - BANSWADA-NIZAMABAD:** 3911000280, 3911000387, 3911000911, 3911001014, 3911001056, 3911001059, 3911001151, 3911001184, 3911001273, 3911001275, 3911001279, 3911001605. **BICHKUNDA-NIZAMABAD:** 3935004041, 3935004232, 3935004391, 3935004752, 3935004856, 3935004883, 3935004942, 3935004988, 3935005260, 3935005269, 3935005529. **KAMAREDDY:** 1858000261, 1858000861, 1858000931, 1858000946, 1858001638, 1858001652, 1858001668, 1858001669, 1858001692, 1858001741, 1858001743, 1858001761, 1858001768, 1858001771, 1858001777, 1858001814, 1858001819, 1858001849, 1858001906, 1858001907, 1858001940, 1858001957, 1858001995, 1858002005, 1858002035, 1858002051, 1858002166, 1858002192, 1858002281. **PITLAM:** 4018002971, 4018003423, 4018003424, 4018003557, 4018003679, 4018003698, 4018003716, 4018003728, 4018003744, 4018003745, 4018003816, 4018003847, 4018003879, 4018003882, 4018003899, 4018003900, 4018003902, 4018003973. **YELLAREDDY-NIZAMABAD:** 3908000741, 3908000897, 3908001285, 3908001322, 3908001813, 3908001818, 3908001850, 3908001959, 3908002023, 3908002052, 3908002065, 3908002098, 3908002164, 3908002214, 3908002243, 3908002288. **Auction Date: 07.03.2026 - NIZAMABAD DISTRICT - ARMOOR:** 2140000320, 2140000416, 2140000732, 2140000737, 2140000815, 2140000967, 2140000974, 2140000975, 2140000995, 2140001013, 2140001019, 2140001054, 2140001061, 2140001079, 2140001080, 2140001130, 2140001131, 2140001144, 2140001191, 2140001201, 2140001205, 2140001207, 2140001214, 2140001217, 2140001224, 2140001229, 2140001230, 2140001248, 2140001543. **ARMUR-NIZAMABAD:** 3917002755, 3917003016, 3917003077, 3917003367, 3917003468, 3917003510, 3917003592, 3917003638, 3917003689, 3917003727, 3917003748, 3917003762, 3917003768, 3917003793, 3917003795, 3917003796, 3917003804, 3917003889, 3917003958, 3917004110, 3917004139. **BHEEMGAL:** 4027001081, 4027001370, 4027001382, 4027001438, 4027001476, 4027001503, 4027001519, 4027001548, 4027001658, 4027001668, 4027001722, 4027001835, 4027001841, 4027001843, 4027001850, 4027001860, 4027001875, 4027001884, 4027001906, 4027001908, 4027001909, 4027001911, 4027001992, 4027002007, 4027002018, 4027002037, 4027002082, 4027002097, 4027002098, 4027002099, 4027002110, 4027002129, 4027002135, 4027002159, 4027002163, 4027002166, 4027002171, 4027002188, 4027002474. **BODHAN-ANDHRA PRADESH:** 2181000166, 2181000304, 2181000331, 2181000396, 2181000480, 2181000536, 2181000632, 2181000659, 2181000878, 2181001252, 2181001274, 2181001281, 2181001351, 2181001357, 2181001372, 2181001398, 2181001439, 2181001451, 2181001453, 2181001457, 2181001473, 2181001478, 2181001529, 2181001536, 2181001555, 2181001570, 2181001582, 2181001777, 2181001973. **KANTESHWAR-NIZAMABAD:** 3916002865, 3916002876, 3916002899, 3916002915, 3916002936, 3916002942, 3916003321, 3916003467, 3916003488, 3916003655, 3916003753, 3916003754, 3916003845, 3916003851, 3916003854, 3916003887, 3916003932, 3916003962, 3916004003, 3916004006, 3916004027, 3916004029, 3916004031, 3916004142, 3916004157, 3916004329, 3916004386, 391600852. **NANDIPET:** 4414000904, 4414000968, 4414000999, 4414001386, 4414001394, 4414001411. **NIZAMABAD:** 1737000466, 1737000498, 1737000608, 1737000612, 1737000676, 1737000968, 1737000977, 1737001005, 1737001007, 1737001025, 1737001026, 1737001027, 1737001050, 1737001086, 1737001087, 1737001100, 1737001116, 1737001117, 1737001120, 1737001145, 1737001158, 1737001431, 1737001512. **NIZAMABAD-BODHAN ROAD:** 3253000302, 3253000551, 3253000601, 3253000738, 3253000795, 3253000906, 3253000961, 3253000999, 3253001036, 3253001109, 3253001114, 3253001238, 3253001239, 3253001253, 3253001376, 3253001411, 3253001486, 3253001854, 3253001906, 3253002000, 3253002001, 3253002006, 3253002050, 3253002055, 3253002061, 3253002104, 3253002190, 3253002293, 3253002307, 3253002320, 3253002333, 3253002361, 3253002421, 3253002424, 3253002428, 3253002441, 3253002448, 3253002467, 3253002476, 3253002477, 3253002481, 3253002486, 3253002488, 3253002496, 3253002529, 3253002545, 3253002637, 3253003036. **NIZAMABAD-GODOWN ROAD:** 3920000522, 3920000599, 3920000647, 3920000847, 3920001271, 3920001290, 3920001321, 3920001344, 3920001361, 3920001389, 3920001440, 3920001562, 3920001698. **NIZAMABAD-VINAYAK NAGAR:** 3194002324, 3194002376, 3194002916, 3194002983, 3194003005, 3194003027, 3194003047, 3194003049, 3194003128, 3194003141, 3194003153, 3194003154, 3194003166, 3194003170, 3194003175, 3194003184, 3194003351.
**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 18.03.2026 ఉ. 10.00 గం.లకు ADILABAD DISTRICT - NIRMAL-ANDHRAPRADESH:** FIRST FLOOR, SRI RAMA COMPLEX , D.NO.1-2-28/D2, MANCHIRYAL-X-ROAD, BESIDERAO BROTHERS PVT LTD , NIRMAL,TELANGANA , 504106, **KAMAREDDY DISTRICT - KAMAREDDY:** FIRST FLOOR, G SRINIVAS , DOOR.NO:5-5-42,W.NO:5,B.NO:3, N.H-7, OPPOSITEIOB BANK , KAMAREDDY, TELANGANA , 503111, **NIZAMABAD DISTRICT - NIZAMABAD-GODOWN ROAD:** MUTHOOT FINCORP LTD , DOOR NO: 7-8-86, FIRST FLOOR, OLD D.NO-7-8-756/4 AND PART OF 7-8-756/3,(1968),OLD D.NO-7-8-756/4,4A,(1999),, GODOWN ROAD,G C MANSION,NIZAMABAD DISTRICT,TELANGANA. 503001 .. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి
MUTHOOT FINCORP LTD

## ఆసియా శక్తి కేంద్రాలుగా భారత్, దక్షిణ కొరియా

భారతదేశం, దక్షిణ కొరియా దేశాల మధ్య గత వారం జరిగిన ద్వైపాక్షిక చర్చలు ఇరు దేశాల వ్యూహాత్మక సంబంధాలలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించాయి. ఈ సమావేశంలో ముఖ్యంగా రక్షణ, సెమీకండక్టర్ల తయారీ, స్వచ్ఛ ఇంధనం వంటి కీలక రంగాలపై లోతైన చర్చలు జరిగాయి. రెండు దేశాల ప్రతినిధులు అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను విశ్లేషిస్తూనే, ఆసియా ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడటంలో తమ భాగస్వామ్యం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుతమైన వాణిజ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, సముద్ర మార్గాల్లో భద్రతను పటిష్టం చేయాలని ఇరుపక్షాలు ఒక ఒప్పందానికి వచ్చాయి.ఈ చర్చలలో ప్రధానంగా సెమీకండక్టర్ల సరఫరా గొలుసును బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. భారతదేశాన్ని ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా మార్చాలనే లక్ష్యంలో భాగంగా దక్షిణ కొరియా కంపెనీలు తమ పెట్టుబడులను మరింత పెంచనున్నాయి. దీనివల్ల మన దేశంలో అధునాతన చిప్ తయారీ కేంద్రాలు ఏర్పాటు కావడమే కాకుండా, వేల సంఖ్యలో కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అంతేకాకుండా ఎలక్ట్రానిక్ వాహనాల తయారీ, బ్యాటరీ సాంకేతికతలో పరస్పర సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించారు, ఇది పర్యావరణ హితమైన రవాణా వ్యవస్థకు ఎంతో దోహదపడుతుంది.రక్షణ రంగంలో సహకారం గురించి మాట్లాడుతూ, ఇరు దేశాలు ఉమ్మడిగా అధునాతన ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేశాయి. ముఖ్యంగా డిజిటల్ రక్షణ, సైబర్ భద్రత వంటి అంశాల్లో ఒకరి అనుభవాలను మరొకరు పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. గతంలో జరిగిన రక్షణ ఒప్పందాల పురోగతిని సమీక్షించిన నాయకులు, భవిష్యత్తులో యుద్ధ విమానాల తయారీ, నౌకాదళ సామర్థ్యం పెంపులో కలిసి పనిచేస్తామని ప్రకటించారు. ఇది భారతదేశపు స్వయం సమృద్ధి లక్ష్యానికి మరింత బలాన్ని చేకూరుస్తుంది.ఆర్థిక సంబంధాల విషయంలో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని మరింత సరళతరం చేయడంపై చర్చలు జరిగాయి. రెండు దేశాల మధ్య వాణిజ్య లోటును తగ్గించి, ఎగుమతులను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. భారతదేశం నుండి వ్యవసాయ ఉత్పత్తులు, సాఫ్ట్‌వేర్ సేవలను దక్షిణ కొరియా మార్కెట్లోకి సులభంగా పంపడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే దక్షిణ కొరియా యొక్క అత్యున్నత సాంకేతికత భారతీయ స్టార్టప్ వ్యవస్థకు తోడైతే అద్భుతమైన ఫలితాలు వస్తాయని మేధావులు అభిప్రాయపడ్డారు.

ఈ చర్చలు కేవలం వాణిజ్య పరంగానే కాకుండా సాంస్కృతిక, విద్యా రంగాల్లో కూడా సంబంధాలను మెరుగుపరిచాయి. ఇరు దేశాల విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, పరిశోధనలలో ఉమ్మడి భాగస్వామ్యం పెంచడం ద్వారా యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలని నిర్ణయించారు. మారుతున్న ప్రపంచ పరిణామాల నేపథ్యంలో భారత్, దక్షిణ కొరియా దేశాలు ఒకరికొకరు తోడుగా నిలుస్తూ, రాబోయే దశాబ్ద కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ ద్వైపాక్షిక చర్చలు కేవలం ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఒక బలమైన, దీర్ఘకాలిక స్నేహానికి పునాదిగా నిలిచాయి.

దక్షిణ కొరియా, భారత్ మధ్య జరిగిన ఈ తాజా చర్చల్లో హరిత ఇంధన వనరుల అభివృద్ధి మరొక ప్రధానాంశంగా నిలిచింది. పర్యావరణ మార్పులను ఎదుర్కోవడానికి హైడ్రోజన్ ఎనర్జీ, సోలార్ విద్యుత్ రంగాలలో అత్యాధునిక సాంకేతికతను పంచుకోవడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ సంస్థలు భారతదేశంలో క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం భారీగా నిధులు సమకూర్చడమే కాకుండా, కార్బన్ ఉద్గారాలను తగ్గించే సరికొత్త పద్ధతులను ఇక్కడి పరిశ్రమలకు పరిచయం చేయనున్నాయి. ఇది భారతదేశం నిర్దేశించుకున్న సున్నా ఉద్గారాల లక్ష్యానికి ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుంది.

డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో కూడా ఈ చర్చలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. 6జీ సాంకేతికత, కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్ వంటి భవిష్యత్తు అవసరాల కోసం ఉమ్మడి పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయాలని నాయకులు నిర్ణయించారు. దీనివల్ల రెండు దేశాల శాస్త్రవేత్తలు కలిసి పనిచేసే అవకాశం కలగడమే కాకుండా, సాంకేతిక ఆవిష్కరణలలో ఆసియా ఖండం ప్రపంచానికే మార్గదర్శిగా మారుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యాలను మెరుగుపరచడానికి దక్షిణ కొరియా యొక్క స్మార్ట్ సిటీ అనుభవం భారత్‌కు ఎంతో ఉపయోగపడనుంది. పర్యాటక రంగం పెంపుదలపై కూడా ప్రత్యేక దృష్టి సారించిన ఈ చర్చల్లో, వీసా ప్రక్రియను మరింత సులభతరం చేసే అంశం ప్రస్తావనకు వచ్చింది. దక్షిణ కొరియా నుండి భారతదేశానికి వచ్చే పర్యాటకుల సంఖ్యను పెంచడానికి బౌద్ధ సర్క్యూట్ వంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా భారతీయ నిపుణులు, ఐటీ ఇంజనీర్లు దక్షిణ కొరియాలో పని చేయడానికి అవసరమైన చట్టపరమైన వెసులుబాటును కల్పించాలని ఆ దేశ ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ చర్యల వల్ల రెండు దేశాల మధ్య ప్రజల మధ్య సంబంధాలు (పీపుల్-టు-పీపుల్ కనెక్ట్) బలపడి, సాంస్కృతిక బంధం మరింత విస్తరిస్తుంది. వ్యాపార నిర్వహణను సులభతరం చేయడానికి ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టే దక్షిణ కొరియా సంస్థలకు ఎటువంటి అడ్డంకులు ఎదురవకుండా చూడటానికి, లైసెన్సుల మంజూరులో వేగం పెంచడానికి ఒక ప్రత్యేక విభాగాన్ని కేటాయించనున్నారు. ఇది విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, ఇరు దేశాల వ్యాపార వర్గాల మధ్య పరస్పర నమ్మకాన్ని పెంచుతుంది. ఈ ద్వైపాక్షిక చర్చల ఫలితంగా వచ్చే దశాబ్దంలో ద్వైపాక్షిక వాణిజ్యం కొత్త శిఖరాలకు చేరుతుందని ఆర్థిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అంతర్జాతీయ వేదికలపై పరస్పర సహకారం అందించుకోవడం గురించి కూడా ఈ చర్చల్లో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి దక్షిణ కొరియా మరోసారి తన మద్దతును ప్రకటించింది. ప్రపంచ రాజకీయాల్లో భారతదేశం పోషిస్తున్న బాధ్యతాయుతమైన పాత్రను ప్రశంసించింది. ముఖ్యంగా ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో, అంతర్జాతీయ శాంతి స్థాపనలో రెండు దేశాలు గ్లోబల్ సౌత్ తరఫున గొంతుకను బలోపేతం చేయాలని నిర్ణయించుకున్నాయి. ఇది అంతర్జాతీయంగా భారత్ యొక్క దౌత్య పరమైన ప్రాబల్యాన్ని మరింత పెంచుతుంది.సప్లై చైన్ రెసిలియన్స్ ఇనిషియేటివ్ ద్వారా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించి, నమ్మకమైన భాగస్వామిగా భారత్ ప్రాముఖ్యతను దక్షిణ కొరియా గుర్తించింది. కీలకమైన ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ సరఫరాలో ఇరు దేశాలు పరస్పర సహకార ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇది భారతదేశంలోని సెమీకండక్టర్ తయారీ పరిశ్రమకు, ఎలక్ట్రిక్ వాహనాల రంగానికి అవసరమైన ముడి పదార్థాల లభ్యతను సులభతరం చేస్తుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ఆర్థిక రక్షణ కవచంలా పనిచేసి, గ్లోబల్ మార్కెట్లో వచ్చే ఒడిదుడుకుల నుండి ఇరు దేశాలను రక్షిస్తుంది.అంతరిక్ష పరిశోధనలో కూడా భారత్, దక్షిణ కొరియా మధ్య కొత్త పొత్తులు మొదలయ్యాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థతో కలిసి దక్షిణ కొరియా తన ఉపగ్రహ ప్రయోగాలను చేపట్టడానికి, సంయుక్త గ్రహాంతర మిషన్లను రూపొందించడానికి ఆసక్తి చూపింది. తక్కువ ఖర్చుతో అత్యున్నత సాంకేతికతను అందించే భారత అంతరిక్ష నైపుణ్యం, దక్షిణ కొరియా యొక్క అధునాతన ఎలక్ట్రానిక్ పరిజ్ఞానం కలిస్తే అంతరిక్ష రంగంలో సరికొత్త విప్లవం వస్తుందని ఇరు దేశాలు భావిస్తున్నాయి. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో చంద్రుడు లేదా ఇతర గ్రహాల అన్వేషణలో ఉమ్మడి ప్రాజెక్టులను చూసే అవకాశం ఉంది.మొత్తం మీద చెప్పాలంటే, భారత్, దక్షిణ కొరియా దేశాల మధ్య జరిగిన ఈ ద్వైపాక్షిక చర్చలు కేవలం కొన్ని ఒప్పందాలకే పరిమితం కాకుండా, ఆసియా ఖండంలో ఒక సరికొత్త ఆర్థిక, వ్యూహాత్మక శక్తిని నిర్మించే దిశగా బలమైన పునాది వేశాయి. సెమీకండక్టర్ల తయారీ, రక్షణ రంగంలో ఉమ్మడి భాగస్వామ్యం, హరిత ఇంధనం వంటి అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకున్న నిర్ణయాలు ఇరు దేశాల భవిష్యత్తును సానుకూలంగా ప్రభావితం చేయనున్నాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవడం, సరఫరా గొలుసును బలోపేతం చేసుకోవడం ద్వారా చైనా వంటి దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయడానికి ఈ చర్చలు ఎంతో తోడ్పడతాయి. అంతిమంగా, పరస్పర గౌరవం, నమ్మకంతో కూడిన ఈ భాగస్వామ్యం ప్రపంచ పటంలో భారతదేశాన్ని ఒక బలమైన పారిశ్రామిక శక్తిగా నిలబెట్టడమే కాకుండా, ఇరు దేశాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఒక గొప్ప మార్పుకు నాంది పలికింది.

# అమెరికా-ఇండియా కనెక్ట్ సరికొత్త విప్లవం!

- కృత్రిమ మేధస్సు రంగంలో అసాధారణమైన అభివృద్ధి పథం
- ఈ ప్రయాణంలో గూగుల్ భాగస్వామ్యం అత్యంత కీలకం
- సముద్ర గర్భంలో నిర్మించబోయే వ్యూహాత్మక ఫైబర్-ఆప్టిక్ కేబుల్ మార్గాలు
- కేబుల్ ద్వారం ద్వారా భారత్ ప్రపంచ స్థాయి కనెక్టివిటీ కేంద్రంగా మన సాగరతీరం
- విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న 15 బిలియన్ డాలర్ల కృత్రిమ మేధస్సు కేంద్రం



తేజస్విని
హైదరాబాద్

విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న 15 బిలియన్ డాలర్ల కృత్రిమ మేధస్సు కేంద్రం తాజాగా న్యూఢిల్లీ వేదికగా జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రపంచ సాంకేతిక రంగంలో సరికొత్త చర్చకు దారితీసింది. ఈ సదస్సులో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ పాల్గొని, భారత్ మరియు అమెరికా దేశాల మధ్య సాంకేతిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా అమెరికా-ఇండియా కనెక్ట్ అనే భారీ ప్రాజెక్టును ప్రకటించారు. భారతదేశం కృత్రిమ మేధస్సు రంగంలో అసాధారణమైన అభివృద్ధి పథంలో ఉందని, ఈ ప్రయాణంలో గూగుల్ కీలక భాగస్వామిగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.సుందర్ పిచాయ్ తన ప్రసంగంలో భారత దేశం యొక్క డిజిటల్ మౌలిక సదుపాయాలను కొనియాడారు. ముఖ్యంగా వాయిస్,విజువల్ సెర్చ్ వాడకంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని గుర్తుచేశారు. ఈ కొత్త సాధనాల ద్వారా కేవలం డేటా వేగం పెరగడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో కృత్రిమ మేధస్సు సామాన్యులకు సైతం చేరువవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**అమెరికా-ఇండియా కనెక్ట్: సముద్ర గర్భంలో డేటా విప్లవం**

ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన అంశం సముద్ర గర్భంలో నిర్మించబోయే వ్యూహాత్మక ఫైబర్-ఆప్టిక్ కేబుల్ మార్గాలు. ఇవి అమెరికా, భారత్ మరియు దక్షిణార్ధ గోళంలోని ఇతర దేశాలను అనుసంధానిస్తాయి. దీనివల్ల డేటా బదిలీ వేగం గణనీయంగా పెరుగుతుంది, కృత్రిమ మేధస్సు అప్లికేషన్లు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయి. విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న 15 బిలియన్ డాలర్ల కృత్రిమ మేధస్సు కేంద్రం దీనికి ప్రధాన స్థావరంగా ఉంటుంది, ఇక్కడ భారీ స్థాయి కంప్యూటింగ్ సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది.ఈ అంతర్జాతీయ సముద్రగర్భ కేబుల్ ద్వారం ద్వారా భారత్ ప్రపంచ స్థాయి కనెక్టివిటీ కేంద్రంగా మారుతుంది. ఇది కేవలం వేగవంతమైన ఇంటర్నెట్ కోసం మాత్రమే కాకుండా, సంక్లిష్టమైన నమూనాలను రన్ చేయడానికి అవసరమైన క్లౌడ్ మౌలిక సదుపాయాలను అందిస్తుంది. ఈ అనుసంధానం వల్ల చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు కూడా ప్రపంచ స్థాయి సాంకేతికతను తక్కువ ఖర్చుతో వినియోగించుకునే అవకాశం కలుగుతుంది.

**నైపుణ్యాభివృద్ధి - శిక్షణ కార్యక్రమాలు**

సాంకేతికతతో పాటు మానవ వనరుల అభివృద్ధిపై కూడా గూగుల్ భారీ లక్ష్యాలను ప్రకటించింది. ఇందులో భాగంగా 20 మిలియన్ల మంది ప్రభుత్వ ఉద్యోగులకు కర్మయోగి భారత్ వేదిక ద్వారా కృత్రిమ మేధస్సు శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే, విద్యార్థులు మరియు వృత్తి నిపుణుల కోసం ఇంగ్లీష్, హిందీతో పాటు తెలుగు వంటి ప్రాంతీయ భాషల్లో ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టారు.పాఠశాల స్థాయిలో కూడా దీనిపై అవగాహన పెంచేందుకు 10,000 అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌లో సుమారు 11 మిలియన్ల మంది విద్యార్థులకు కృత్రిమ మేధస్సు సహాయకులను అందుబాటులోకి తెస్తున్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా రోబోటిక్స్ మరియు కోడింగ్ వంటి అంశాల్లో నైపుణ్యం సాధించగలరు. పాఠ్యపుస్తకాలను పరస్పర చర్చాత్మక డిజిటల్ రూపంలోకి మార్చడం ద్వారా అభ్యసన ప్రక్రియను మరింత ఆసక్తికరంగా మార్చనున్నారు.

**సామాజిక ప్రయోజనాలు - శాస్త్రీయ పరిశోధన**

సుందర్ పిచాయ్ ప్రకటించిన మరో ముఖ్యాంశం సైన్స్ కోసం కృత్రిమ మేధస్సు సవాలు. దీనికోసం గూగుల్ సుమారు 30 మిలియన్ డాలర్ల నిధిని కేటాయించింది. గూగుల్ డీప్‌మైండ్ భాగస్వామ్యంతో భారతీయ శాస్త్రవేత్తలు వాతావరణ మార్పులు, వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి అధునాతన నమూనాలను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా వాతావరణ మార్పు లను ముందే పసిగట్టి రైతులకు సూచనలు ఇచ్చే వ్యవస్థలపై దృష్టి సారించా రు.ఆరోగ్య రంగంలో కూడా కృత్రిమ మేధస్సు వినియోగాన్ని పెంచడానికి గూగుల్ ప్రాధాన్యత ఇస్తోంది. ఎక్స్-రేలు, స్కాన్ల విశ్లేషణలో దీని సహాయం తీసుకోవడం ద్వారా రోగ నిర్ధారణ వేగంగా జరుగుతుంది. ఇది పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా, మారుమూల గ్రామాల్లోని ప్రజలకు కూడా నాణ్యమైన వైద్యం అందేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. బాధ్యతాయుతమైన మరియు పారదర్శకమైన సాంకేతిక అభివృద్ధికి గూగుల్ కట్టుబడి ఉందని పిచాయ్ స్పష్టం చేశారు.

స్టార్టప్ వ్యవస్థకు ఊతం :

భారతదేశంలోని నవకల్పనలకు (స్టార్టప్స్) గూగుల్ తన పూర్తి మద్దతును ప్రకటించింది. ఇందులో భాగంగా ఏఐ ఫస్ట్ స్టార్టప్ హబ్‌ను ఏర్పాటు చేసి, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన సాంకేతిక వనరులను, నిధులను అందించనున్నారు. దీనివల్ల స్థానిక సమస్యలకు కృత్రిమ మేధస్సు ద్వారా పరిష్కారాలు కనుగొనే అవకాశం ఏర్పడుతుంది, ఇది దేశీయంగా కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే కాకుండా, భారతీయ స్టార్టప్‌లు ప్రపంచ మార్కెట్లో పోటీపడేలా చేస్తుంది.సుందర్ పిచాయ్ అభిప్రాయం ప్రకారం, ఈ అమెరికా-ఇండియా కనెక్ట్ ప్రాజెక్ట్ వల్ల వచ్చే దశాబ్ద కాలంలో భారత జిడిపికి అదనంగా బిలియన్ల కొద్దీ డాలర్లు చేకూరే అవకాశం ఉంది. కేవలం సాఫ్ట్‌వేర్ రంగమే కాకుండా, తయారీ రంగం మరియు లాజిస్టిక్స్ వంటి రంగాల్లో కూడా ఈ సాంకేతికత విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుంది. దీనివల్ల సరఫరా గొలుసు నిర్వహణ మరింత సులభతరం అవుతుంది, ఖర్చులు తగ్గుతాయి.

**సాంకేతికత - భద్రత:**

సాంకేతికత ఎంత వేగంగా పెరుగుతుందో, అంతే స్థాయిలో భద్రతా పరమైన సవాళ్లు కూడా పెరుగుతాయని పిచాయ్ హెచ్చరించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, సైబర్ భద్రత కోసం ప్రత్యేకమైన ఏఐ మోడళ్లను భారత్‌లో ప్రవేశపెడుతున్నారు. డేటా గోప్యతను కాపాడుతూనే, ఆన్‌లైన్ మోసాలను అరికట్టడానికి గూగుల్ తన గ్లోబల్ సెక్యూరిటీ నెట్‌వర్క్‌ను భారత ప్రభుత్వ సంస్థలతో పంచుకోనుంది.డీప్‌ఫేక్ వంటి తప్పుడు సమాచార వ్యాప్తిని అరికట్టడానికి గూగుల్ తన వాటర్‌మార్కింగ్ సాంకేతికతను విస్తృతం చేస్తోంది. దీనివల్ల సామాన్య ప్రజలు ఏది అసలైన సమాచారమో, ఏది కృత్రిమంగా సృష్టించినదో సులభంగా గుర్తించగలరు. ప్రజల విశ్వాసాన్ని చూరగొనడమే తమ ప్రధాన లక్ష్యమని, అందుకే నైతిక విలువలతో కూడిన కృత్రిమ మేధస్సు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

**డేటా సార్వభౌమాధికారం -స్థానిక నియంత్రణ:**

భారతదేశం యొక్క డేటా భద్రత విషయంలో గూగుల్ అత్యంత కఠినమైన ప్రమాణాలను అనుసరిస్తోంది. ఈ కొత్త ప్రాజెక్ట్ కింద సేకరించిన లేదా ప్రాసెస్ చేసిన డేటా అంతా భారతీయ సరిహద్దుల్లోనే ఉండేలా డేటా రెసిడెన్సీ నిబంధనలను గూగుల్ క్లౌడ్ అమలు చేస్తోంది. దీనివల్ల భారతీయ పౌరుల సమాచారం విదేశీ సంస్థల చేతుల్లోకి వెళ్లకుండా, కేవలం భారత ప్రభుత్వ చట్టాలకు మరియు నిబంధనలకు లోబడి మాత్రమే ఉంటుంది.

ముఖ్యంగా వ్యూహాత్మక రంగాలైన రక్షణ, ఆర్థిక సేవలు, ఆరోగ్య రంగాలకు సంబంధించిన డేటాపై భారత్‌కు పూర్తి నియంత్రణ ఉంటుంది. గూగుల్ ప్రవేశపెట్టిన క్లయింట్ సైడ్ ఎన్‌క్రిప్షన్ సాంకేతికత ద్వారా డేటాను నిల్వ చేసే సంస్థలు కూడా ఆ సమాచారాన్ని చూడలేవు. ఇది దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని హ్యాకర్ల నుండి లేదా అనధికారిక విదేశీ జోక్యం నుండి కాపాడుతుంది. ఆర్థిక భద్రత పరంగా చూస్తే, ఈ ప్రాజెక్ట్ భారతదేశాన్ని కేవలం సాంకేతికతను దిగుమతి చేసుకునే దేశం నుండి, సొంతంగా ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేసే శక్తిగా మారుస్తుంది. విశాఖపట్నంలోని ఏఐ హబ్ వంటి మౌలిక సదుపాయాల వల్ల భారత్ విదేశీ సర్వర్లపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. ఇది దేశీయ కంపెనీలకు ఖర్చులను తగ్గించడమే కాకుండా, విదేశీ మారకద్రవ్యం బయటకు వెళ్లకుండా ఆదా చేస్తుంది.

ఏదైనా అంతర్జాతీయ సంక్షోభం తలెత్తినప్పుడు కూడా భారతదేశం యొక్క డిజిటల్ సేవలు అంతరాయం కలగకుండా ఉండటానికి ఈ స్వయంప్రతిపత్తి ఎంతో అవసరం. సొంత సముద్రగర్భ కేబుల్ నెట్‌వర్క్ ఉండటం వల్ల ప్రపంచ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో భారత్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది దేశీయంగా లక్షలాది కొత్త ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా, భారతీయ సాఫ్ట్‌వేర్ ఎగుమతులను మరింత బలోపేతం చేసి ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తుంది.భారతదేశ ఆత్మ గ్రామాల్లో ఉందని నమ్మే పిచాయ్, వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి ప్రత్యేక ప్రణాళికలను వివరించారు. అగ్రి-స్టాక్ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు భూమి నాణ్యత, విత్తనాల ఎంపిక, మార్కెట్ ధరల విశ్లేషణ వంటి అంశాల్లో ఏఐ సహాయం అందిస్తారు. దీనివల్ల పంట దిగుబడి పెరగడమే కాకుండా, అనవసరమైన ఎరువుల వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కూడా కాపాడవచ్చు.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేని చోట్ల కూడా పనిచేసే ఆఫ్‌లైన్ ఏఐ టూల్స్‌ను గూగుల్ డెవలప్ చేస్తోంది. దీనివల్ల ఇంటర్నెట్ కనెక్టివిటీ సమస్యలు ఉన్నప్పటికీ, రైతులు మరియు చిన్న వ్యాపారులు తమకు కావలసిన సమాచారాన్ని పొందే వీలుంటుంది. ఈ విప్లవం ద్వారా నగరాలకు మరియు గ్రామాలకు మధ్య ఉన్న సాంకేతిక అంతరాన్ని పూర్తిగా తొలగించడమే తమ అంతిమ లక్ష్యమని సుందర్ పిచాయ్ ఈ సదస్సులో ఘనంగా ప్రకటించారు.భారతదేశంలో డేటా నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి గూగుల్ తన క్లౌడ్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరిస్తోంది. కేవలం ముంబై, ఢిల్లీ వంటి నగరాలకే పరిమితం కాకుండా, ద్వితీయ శ్రేణి నగరాల్లో కూడా డేటా సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల స్థానిక ప్రభుత్వాలు తమ సేవలను వేగంగా, పారదర్శకంగా ప్రజలకు అందించే వీలుంటుంది. ఉదాహరణకు, భూ రికార్డుల నిర్వహణ, పన్నుల చెల్లింపు వంటి పౌర సేవలు కృత్రిమ మేధస్సు సహాయంతో ఎటువంటి అవినీతికి తావులేకుండా జరుగుతాయి.

ఈ మౌలిక సదుపాయాల కల్పన వల్ల సామాన్య ప్రజలకు ఇంటర్నెట్ ఖర్చులు తగ్గడమే కాకుండా, డేటా భద్రత కూడా పెరుగుతుంది. సుందర్ పిచాయ్ మాటల్లో చెప్పాలంటే, డేటా అనేది కొత్త చమురు అయితే, కృత్రిమ మేధస్సు ఆ చమురును శుద్ధి చేసే యంత్రం. భారతదేశం తన సొంత డేటాను ఇక్కడే భద్రపరుచుకుంటూ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాంకేతికతను వాడుకునేలా గూగుల్ సహకారం అందిస్తుంది.భారతదేశంలోని భాషా వైవిధ్యం ప్రపంచంలోనే ప్రత్యేకం. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్ట్ వాణి అనే కొత్త సాధనాన్ని పిచాయ్ ప్రకటించారు. దీని ద్వారా భారతదేశంలోని వందలాది మాండలికాలను కృత్రిమ మేధస్సు నేర్చుకుంటుంది. దీనివల్ల చదవడం, రాయడం రాని వ్యక్తులు కూడా తమ మాతృభాషలో ఫోన్ ద్వారా మాట్లాడి ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకోవచ్చు లేదా ఆన్‌లైన్ వ్యాపారాలు చేసుకోవచ్చు.తెలుగు, తమిళం, కన్నడ వంటి భాషల్లో అత్యంత ఖచ్చితమైన అనువాద సాధనాల ను గూగుల్ సిద్ధం చేస్తోంది. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న జ్ఞానం తెలుగు విద్యార్థులకు వారి సొంత భాషలో అందుబాటులోకి వస్తుంది. భాష అనేది ఇకపై నేర్చుకోవడానికి లేదా అభివృద్ధికి అడ్డంకి కాకూడదనేది గూగుల్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ సాంకేతికత ద్వారా భారతదేశంలోని ప్రతి పౌరుడు గ్లోబల్ డిజిటల్ ఎకానమీలో భాగస్వామి కాగలరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ అమెరికా-ఇండియా కనెక్ట్ అనేది కేవలం రెండు కంపెనీలు లేదా రెండు దేశాల మధ్య ఒప్పందం మాత్రమే కాదని, ఇది మానవాళి అభివృద్ధికి వేసే ఒక పెద్ద అడుగు అని సుందర్ పిచాయ్,పేర్కొన్నారు. రాబోయే పదేళ్లలో భారత దేశం ప్రపంచానికి ఏఐ రాజధానిగా మారుతుందని ఆయన జోస్యం చెప్పారు. యువతలో ఉన్న సృజనాత్మకతకు, గూగుల్ అందించే సాంకేతికత తోడైతే అద్భుతా లు సృష్టించవచ్చని పిచాయ్ పిలుపునిచ్చారు.

మొత్తం మీద చెప్పాలంటే, సుందర్ పిచాయ్ ప్రకటించిన ఈ అమెరికా-ఇండియా కనెక్ట్ కేవలం ఒక సాంకేతిక ఒప్పందం మాత్రమే కాకుండా, భారతదేశాన్ని ప్రపంచ ఏఐ మ్యాప్‌లో అగ్రగామిగా నిలబెట్టే ఒక చారిత్రాత్మక ముందడుగు. విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న భారీ ఏఐ హబ్, సముద్రగర్భ కేబుల్ నెట్‌వర్క్, లక్షలాది మందికి అందించే నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా దేశంలో డిజిటల్ విప్లవం కొత్త పుంతలు తొక్కనుంది. డేటా సార్వభౌమాధికారానికి పెద్దపీట వేస్తూ, ప్రాంతీయ భాషల్లో కృత్రిమ మేధస్సును సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఈ ప్రాజెక్ట్ తొలగిస్తుంది. అంతిమంగా, 2030 నాటికి భారతదేశం కేవలం సాంకేతికతను వాడే దేశంగానే కాకుండా, ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలను అందించే ఏఐ పవర్‌హౌస్‌గా మారుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# అధికార సమీకరణాలు..సిద్ధాంతాల పరీక్ష!

ఫిరోజ్ ఖాన్
9640466464

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో వైవిధ్యం ఎంత సహజమో, వైరుధ్యం కూడా అంతే అనివార్యమనే సంకేతాలు స్థానిక సంస్థల పరిణామాల ద్వారా వ్యక్తమవుతున్నాయి. జాతీయ స్థాయిలో పరస్పర విమర్శలు, తీవ్ర రాజకీయ పోటీ సర్వసాధారణం. అయితే అదే పార్టీలు స్థానిక సంస్థల స్థాయిలో పరస్పర అవగాహనకు రావడం రాజకీయ వేదికపై కొత్త చర్చకు దారితీస్తోంది. ఇటీవల తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న సమీకరణాలు ఈ వాస్తవాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఢిల్లీ వేదికగా దేశ ప్రయోజనాల కోసం పోరాడుతున్నామని ప్రకటించే అగ్ర నాయకత్వాలు ఒకవైపు గల్లీ స్థాయిలో అధికార పీఠం కోసం ప్రత్యర్థులతో వేదికలు పంచుకుంటున్న స్థానిక నేతలు మరోవైపు కనిపిస్తున్నారు. భిన్న సిద్ధాంతాలు కలిగిన పార్టీలు సంఖ్యాబలం కోసం ఏకమవ్వడంపై ఓటరులో విస్మయం వ్యక్తమవుతోంది.

**సిద్ధాంతాల ముసుగులో వ్యూహాలు:** రాజకీయ క్షేత్రంలో నేడు ఒక వింత ధోరణి గోచరిస్తోంది. బహిరంగ చర్చల్లో పరస్పరం విమర్శించుకునే ప్రధాన పార్టీలు, మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సమయానికి ఒక అంగీకారానికి వస్తున్నట్లు కనిపిస్తోంది. కొన్ని ప్రాంతాలు ఒక పార్టీకి బలమైన ఆధారంగా భావించబడుతున్నప్పటికీ, అక్కడ కూడా ప్రత్యర్థి అభ్యర్థులకు మద్దతు లభించడం వెనుక వ్యూహాత్మక లెక్కలు ప్రధాన కారణమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే జాతీయ స్థాయి విభేదాల కంటే స్థానిక రాజకీయ వాస్తవాలే నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నట్లు కనిపిస్తోంది. మున్సిపాలిటీల్లో చోటుచేసుకున్న పరిణామాలు చట్టపరమైన వెసులుబాట్ల పరిధిలోనే ఉన్నప్పటికీ, ఒక పార్టీ గుర్తుపై గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రత్యర్థి మద్దతుతో పదవులు దక్కించుకోవడం నైతిక చర్చకు దారితీస్తోంది. ప్రజా ప్రాతినిధ్య స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరించడం ప్రజాప్రతినిధుల బాధ్యతగా భావించబడుతోంది. చట్టబద్ధతతో పాటు ప్రజా విశ్వాసం కూడా సమానంగా పరిరక్షించబడాలి.

**శ్రేణుల్లో నమ్మకం పెరగాల్సిన అవసరం:** రాష్ట్రంలో కీలక పదవుల్లో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పార్టీలకు ఆశించిన ఫలితాలు రాకపోవడంపై చర్చ కొనసాగుతోంది. కార్యకర్తలకు దిశానిర్దేశం, భరోసా కల్పించడం, వ్యూహాత్మక బలోపేతం చేయడం అత్యవసరం. కేవలం పదవుల ప్రాతిపదికన కాకుండా సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లడం ద్వారానే పార్టీ వ్యవస్థ స్థిరపడుతుంది. ఇది రాజకీయ పార్టీల భవిష్యత్తుకు, ప్రజాస్వామ్య క్రమశిక్షణకు కీలకం. పొత్తుల వెనుక స్థానిక ప్రయోజనాలు ప్రభావం చూపుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి ప్రాజెక్టులు, వనరుల వినియోగం, పరిపాలనా సౌలభ్యం వంటి అంశాలు నాయకుల నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నట్లు కనిపిస్తోంది. నిర్ణయాలు చట్టబద్ధమైనవే అయినప్పటికీ, అవి ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా. పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం ప్రజాస్వామ్యానికి మూలాధారం.

**సమతుల్య అభివృద్ధి లక్ష్యం:**

పార్టీల్లో అంతర్గత విభేదాలు బహిర్గతమవుతున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. అధిష్టానం సూచనలకంటే స్థానిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు భావనలు వ్యక్తమవుతున్నాయి. దీనివల్ల నిబద్ధత గల కార్యకర్తలలో నిరాశ పెరగవచ్చు. పార్టీ వ్యవస్థ బలోపేతం కావాలంటే క్రమశిక్షణ, సమన్వయం, స్పష్టమైన మార్గదర్శకత్వం అవసరం. మున్సిపాలిటీలు రాజకీయ వేదికలుగా కాకుండా పట్టణాభివృద్ధి కేంద్రాలుగా పనిచేయాలి. విభిన్న పార్టీల ప్రజాప్రతినిధులు రాజకీయ విభేదాలను పక్కనబెట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలిసి పనిచేయాలి. రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు కల్పించిన స్వయంప్రతిపత్తిని గౌరవిస్తూ, అభివృద్ధి పనులు వేగవంతం చేయడం ప్రాధాన్యంగా ఉండాలి. బాధ్యతాయుత పరిపాలన ద్వారానే ప్రజల విశ్వాసం పెరుగుతుంది.




**ప్రజా విశ్వాసమే అసలైన బలం:**

జాతీయ స్థాయిలో పోటీ, స్థానిక స్థాయిలో సమన్వయం అనే రాజకీయ వాస్తవాలు భారత రాజకీయ వ్యవస్థలో సహజంగా కనిపిస్తున్నప్పటికీ, ప్రతి నిర్ణయం ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఉండాలి. సిద్ధాంతాల కంటే అధికారం ప్రాధాన్యం పొందే ధోరణి ప్రజాస్వామ్యానికి మేలు చేయదు. ప్రజాప్రతినిధులపై మరింత ప్రజా బాధ్యతను నిర్ధారించే చట్టపరమైన వ్యవస్థలు అవసరమనే సంకేతాలను ఈ పరిణామాలు ఇస్తున్నాయి. రాజకీయ సమీకరణాలు మారవచ్చు, కానీ ప్రజాస్వామ్య స్ఫూర్తి నిలకడగా ఉండాలి. ప్రజల విశ్వాసమే రాజకీయ వ్యవస్థకు అసలు బలం. ఆ విశ్వాసం దెబ్బతింటే అధికారపు గద్దె ఎంత బలమైనదైనా స్థిరంగా నిలవదు. పారదర్శకత, బాధ్యత, నైతికతలే ప్రజాస్వామ్యానికి నిజమైన ఆధార స్తంభాలని గుర్తించే సమయం ఇది.

# దిగుమతి నుంచి ఎగుమతిదారుగా భారత్ పరుగులు

ఏ దేశమైనా ఆర్థికంగా పురోగమించాలన్నా, ఆ దేశానికి సుస్థిర ఆర్థిక భద్రత దక్కాలన్నా ఎగుమతులే ప్రధానం. దిగుమతులపై ఆధారపడితే దేశ ఆర్థిక ప్రగతి అసాధ్యం. ఎగుమతులతో ప్రపంచ మార్కెట్ ను శాసించినపుడే దేశ ఆర్థిక పురోగతి సాధ్యం. తాజాగా వెలుగులోకి వచ్చిన లెక్కలు దేశ ఆర్థిక ప్రగతికి సంకేతాలిస్తున్నాయి. ఇపుడిపుడే ప్రపంచ వాణిజ్య రంగంలో భారత్ అడుగులు వేగంగా మారుతున్నాయి. ఒకప్పుడు దిగుమతులపై ఆధారపడే ఆర్థిక వ్యవస్థగా విమర్శలు ఎదుర్కొన్న మన దేశం, ఇప్పుడు ఎగుమతుల ద్వారా తన శక్తిని ప్రపంచానికి చాటుకుంటోంది. 2025 సంవత్సరానికి సంబంధించిన తాజా గణాంకాలు చూస్తే, భారత ఎగుమతుల్లో సుమారు 80 శాతం కేవలం కొద్ది కీలక దేశాలకే వెళ్లడం గమనార్హం. ఇది మన ఆర్థిక వ్యూహానికి బలాన్నిచ్చే సూచనగా కనిపించినా, అదే సమయంలో కొంత ఆలోచన దిశగా మన కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి. అలాంటి ఆలోచనకు అనుగుణంగానే తాజాగా కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాల నేపథ్యంలో దిగుమతుల నుంచి భారత దేశం భరిస్తున్న భారాన్ని తగ్గించేందుకు తాజా కేంద్రం కీలక చర్యలు తీసుకొంటోంది. దిగుమతులపై ఆధారపడని భారతదేశం ఏర్పాటు చేసే దిశగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 ఏడాదికి సంబంధించిన బడ్జెట్ లో కీలక కేటాయింపులు చేశారు. స్వదేశీ ఉత్పులకు ప్రాధాన్యత పెంచేలా మేకిన్ ఇండియాను బలోపేతం చేసేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకొంది. తాజా బడ్జెట్‌లో సెమీ కండక్టర్ ఇండియా మిషన్ 2.0కు రూ. 40 వేల కోట్లు కోట్లు కేటాయించి, కంటైనర్ల తయారీకి రూ.10 వేల కోట్లతో ఓ కొత్త పథకాన్ని ప్రకటించారు. దేశీయంగా షిప్పింగ్, మౌలిక సదుపాయాల పరికరాల తయారీని ప్రోత్సహించడం దీని లక్ష్యం. అలాగే, టెక్స్‌టైల్ రంగం కోసం ఐదు సూత్రాల ప్రణాళికను కూడా ఆమె ప్రకటించారు. ఈ ప్రణాళికలు ఫలిస్తే మాత్రం మన దేశం ఎగుమతిదారిగా ప్రపంచానికి దిక్సూచిగా మారే అవకాశాలు లేకపోలేదు. తాజా గణాంకాలు కూడా ఇవే స్పష్టంచేస్తున్నాయి.అమెరికా మార్కెట్‌లో భారత స్థానం మరింత పటిష్టమైంది. మొత్తం ఎగుమతుల్లో 16 శాతానికి పైగా వాటాతో అమెరికా అగ్రస్థానంలో నిలవడం యాదృచ్ఛికం కాదు. ఐటీ సేవలు, ఔషధ ఉత్పత్తులు, ఇంజినీరింగ్ వస్తువులు, వజ్రాలుఇలాంటి రంగాల్లో భారత్ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగింది. ఒకవైపు వ్యూహాత్మక భాగస్వామ్యం, మరోవైపు భారీ వినియోగదారుల మార్కెట్ఈ రెండు అంశాలు కలిసి అమెరికాను భారత ఎగుమతుల ప్రధాన గమ్యస్థానంగా నిలబెట్టాయి. గల్ఫ్ దేశాలు, ముఖ్యంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో ఉన్న వాణిజ్య బంధం కూడా మరింత బలపడింది. భౌగోళిక సమీపత, వాణిజ్య ఒప్పందాలు, ఎనర్జీగోల్డ్ ట్రేడ్ వంటి అంశాలు ఈ సంబంధాన్ని బలపరుస్తున్నాయి. ఆసియా దేశాల్లో చైనా, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలు కూడా కీలక మార్కెట్లుగా కొనసాగుతున్నాయి. చైనాతో రాజకీయంగా ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, వాణిజ్య రంగంలో పరస్పర ఆధారితత కొనసాగుతుండడం గమనించదగ్గ విషయం. మరోవైపు యూరప్ కూడా భారత ఉత్పత్తులకు బలమైన మార్కెట్‌గా నిలుస్తోంది. నెదర్లాండ్స్, జర్మనీ, బెల్జియం, ఇటలీ, ఫ్రాన్స్ వంటి దేశాలకు పెద్ద మొత్తంలో ఎగుమతులు జరగడం, భారత తయారీ రంగం నాణ్యత యొక్క గొప్పతనాన్ని చాటిచెబుతోంది. ముఖ్యంగా మెషినరీ, ఆటో కంపోనెంట్స్, కెమికల్స్, టెక్స్‌టైల్స్ వంటి రంగాల్లో మన ప్రాబల్యం పెరుగుతోంది. ఇదే సమయంలో బ్రెజిల్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు విస్తరించడం, భారత గ్లోబల్ దిశను విస్తృతం చేస్తోంది.అయితే ఈ గణాంకాల్లో ఒక కీలక అంశం గురించి మనం కచ్చితంగా చర్చించుకోవాలి. అదే మన దేశం 80 శాతం ఎగుమతులు కేవలం కొద్దిమంది భాగస్వాములకే పరిమితం కావడం ఎంతవరకు సురక్షితం అన్నది. ఒక పెద్ద మార్కెట్‌లో ఆర్థిక మాంద్యం వచ్చినా, జియోపాలిటికల్ ఉద్రిక్తతలు పెరిగినా, దాని ప్రభావం మన ఎగుమతులపై తీవ్రంగా పడే అవకాశం ఉంది. అందుకే మార్కెట్ల విభిన్నీకరణ అవసరం మరింత పెరుగుతోంది. ఆఫ్రికా, లాటిన్ అమెరికా, మధ్య ఆసియా వంటి ప్రాంతాల్లో కొత్త అవకాశాలను వెతకడం అత్యవసరం. మరో కీలక అంశం విలువ ఆధారిత ఎగుమతులు. కేవలం ముడి పదార్థాలు లేదా తక్కువ విలువ కలిగిన వస్తువులు కాకుండా, హైటెక్ ఉత్పత్తులు, డిజిటల్ సేవలు, డిఫెన్స్ ఎక్విప్మెంట్ వంటి రంగాల్లో విస్తరణ అవసరం. 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' వంటి కార్యక్రమాలు నిజమైన ఫలితాలు ఇవ్వాలంటే, ప్రపంచ మార్కెట్లలో పోటీ సామర్థ్యం పెరగాలి. ప్రపంచానికి భారత్ ఒక కీలక సరఫరాదారుగా, విశ్వసనీయ భాగస్వామిగా ఎదుగుతోంది. అయితే దీర్ఘకాలిక స్థిరత్వం కోసం వ్యూహాత్మక దృష్టి, విభిన్న మార్కెట్లలో విస్తరణ, నాణ్యతలో మెరుగుదల తప్పనిసరి. ఎగుమతుల వృద్ధి కేవలం గర్వకారణం మాత్రమే కాదుభవిష్యత్ ఆర్థిక భద్రతకు మూలస్తంభం.

సయ్యద్ నిసార్ అహ్మద్
780 101 9343

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు
క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక మెయిల్ ఐడికి గాని
పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మార్కెట్‌ను కుదిపేసిన యుద్ధ భయాలు

**₹8 లక్షల కోట్లు ఆవిరి!**



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా కూలిపోయాయి. బ్యాంకింగ్, మెటల్, ఆటో, ఎఫ్ఎంసీజీ రంగాల స్టాక్స్‌లో భారీ అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు కుదేలయ్యాయి. ఈ క్రమంలో, ఇరాన్‌పై అమెరికా దాడి చేసే అవకాశాలు, ఫెడ్ వడ్డీ రేట్లపై గందరగోళం వంటి కారణాలు మార్కెట్ దిగిపోతో, మదుపర్ల సంపద రూ. 8 లక్షల కోట్ల వరకు ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల విలువ రూ.472 లక్షల కోట్ల నుంచి రూ.464 లక్షల కోట్లకు చేరుకుంది. సెన్సెక్స్ ఓ దశలో 1400 పాయింట్ల వరకు పడిపోయింది, నిఫ్టీ 25,500 దిగువకు చేరింది.

మార్కెట్‌లో పతనం కారణాలు

ప్రధానంగా, ఇరాన్‌పై అమెరికా దాడి చేసే భయాలు స్టాక్ మార్కెట్లలో ఆందోళనను కలిగించాయి. పశ్చిమాసియాలో అమెరికా తన సైనిక బలాన్ని పెంచుతుండగా, ఇరాన్ తన అణుస్థావరాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇదే సమయంలో, ఉక్రెయిన్-రష్యా మధ్య జరుగుతున్న శాంతి చర్చలు ఫలితంసరిగా రాలేదు, ఇది కూడా మార్కెట్‌ను ప్రభావితం చేసింది. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం జాతీయ మార్కెట్లపై తీవ్రంగా పడింది.

ఫెడ్ వడ్డీ రేట్ల ప్రభావం

ఫెడ్ వడ్డీ రేట్లపై భిన్న అభిప్రాయాలు కూడా మార్కెట్ పతనానికి కారణమయ్యాయి. ఫెడ్ అధికారుల మధ్య వడ్డీ రేట్ల తగ్గింపుపై దుమారం నడుస్తున్న సమయంలో, అది వచ్చే తర్వాతే నిర్ణయమవుతుందని, మరికొందరు ద్రవ్యోల్బణం తగ్గడం వరకు వడ్డీ రేట్లు తగ్గించకూడదని అభిప్రాయపడుతున్నారు. దీర్ఘకాలంలో వడ్డీ రేట్లు తగ్గితే, భారత్ వంటి వర్ధమాన మార్కెట్లకు నిధుల ప్రవాహం తగ్గిపోతుంది.

ఆర్థిక పరిస్థితులపై ప్రభావం

పశ్చిమాసియాలో యుద్ధ భయాలు పునరుత్తేజం చెందడంతో అంతర్జాతీయ క్రూడాయిల్ ధరలు పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70 డాలర్ల మార్కును దాటింది. మన దేశం క్రూడాయిల్ దిగుమతులపై ప్రధానంగా ఆధారపడి ఉండటం, ఈ ధరల పెరుగుదలతో ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడుతోంది. వీటి ప్రభావంతో, మార్కెట్ సూచీలు పెద్దనష్టాలను చవిచూశాయి. భవిష్యత్తులో మార్కెట్ సెంటిమెంట్స్.మార్కెట్‌లో ఇలాంటి అనిశ్చితులు కొనసాగితే, మదుపర్ల మధ్య భయాందోళన ఇంకా పెరిగిపోవచ్చు. ఆయా పరిస్థితులలో, మార్కెట్ తాత్కాలిక నష్టాలు జరగవచ్చు, కానీ దీర్ఘకాలంలో మౌలిక ధోరణులు పరిశీలించి పెట్టుబడులు పెట్టడం మేలు.

గ్లోబల్ పరిణామాలు మరియు ప్రస్తుత ఆర్థిక వాతావరణం.ప్రపంచవ్యాప్తంగా యుద్ధాల భయాలు, ఉత్పత్తి దృష్టికోణంలో మార్పులు, అమెరికా ద్రవ్య వృద్ధి రేట్ల పెరుగుదల వంటి అంశాలు ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. భారత్‌లో కూడా వీటి ప్రభావం చూపిస్తున్నది, ఇది కేవలం స్టాక్ మార్కెట్ మాత్రమే కాకుండా, సమగ్ర ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

ముద్రాస్థితులపై దృష్టి పెట్టాలి. ఈ సమయంలో, మార్కెట్‌లలో పెట్టుబడులు పెడుతున్న ప్రతి వ్యక్తి, భవిష్యత్తు ఆర్థిక మార్పులపై ప్రత్యేక దృష్టిని పెట్టాలి. అటువంటి అసమర్థతలు, గందరగోళాలు, ప్రస్తుత అనిశ్చితి వాతావరణంలో, సరైన పెట్టుబడులు పెట్టడం చాలా ముఖ్యం.

## శక్తివంతమైన ఫోన్ ఇన్ఫినిక్స్ నోట్ ఎడ్జ్




ఇన్ఫినిక్స్ నోట్ ఎడ్జ్ స్మార్ట్‌ఫోన్‌ను ప్రదర్శించింది, ఇది మాస్-ప్రీమియం విభాగంలో కొత్త పాఠాలు రూపొందించబడింది. దీని 6.78 అంగుళాల 3డి కర్వ్ 1.5 కె అమోలెడ్ డిస్‌ప్లే, 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, డిమెన్సిటీ 7100 5జి చిప్‌సెట్, 6500 ఎంఏహెచ్ బ్యాటరీ, జెబిఎల్ సౌండ్ సిస్టమ్, మరియు ఐపీ65 రేటింగ్ వంటి విశేషాలను కలిగి ఉంది. ఎడ్జ్‌లో ఫ్లాగ్‌షిప్ స్థాయి డిజైన్, దీర్ఘకాలిక బ్యాటరీ పనితీరు, మరింత మెరుగైన 5+ కనెక్టివిటీని అందించే ప్రదర్శనను అందిస్తుంది.ఎక్స్‌ఓఎస్ 16 సాఫ్ట్‌వేర్ మరియు అనేక ఫీచర్లతో, ఈ ఫోన్ 6 సంవత్సరాల జీవితకాలాన్ని గమనిస్తుంటే, వినియోగదారులకు అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుంది.

## బిట్స్ పిలానీ: ట్యూషన్-బ్లైండ్ అడ్మిషన్స్ పరిచయం

BITS Pilani
Pilani | Dubai | Goa | Hyderabad | Mumbai

బిట్స్ పిలానీ, విద్యా రంగంలో విశిష్టతను నిలబెట్టుకున్న సంస్థ, టాప్ 500 బిట్సాట్ ర్యాంకర్ల కోసం ట్యూషన్-బ్లైండ్ అడ్మిషన్స్ ప్రకటించింది. 2026-27 విద్యా సంవత్సరంతో, కుటుంబ వార్షిక ఆదాయం ₹20 లక్షల వరకు ఉన్న విద్యార్థులకు పూర్తి ట్యూషన్ స్కాలర్‌షిప్‌ను అందించనుంది, అది విద్యార్థి తమ సిజిపిఎ 7.5 కంటే ఎక్కువగా ఉంచితే నాలుగు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. ఈ విధానం, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, ఆర్థిక పరిమితులు మనస్సు లోపం కలిగించకుండా వారికి అవకాశాలను అందించడంపై బిట్స్ పిలానీ చేస్తున్న సార్వభౌమ కృషిని ప్రతిబింబిస్తుంది.

### ఫోన్‌పే బయోమెట్రిక్ ఆథెంటికేషన్‌తో యూపీఐ చెల్లింపులు

PhonePe

ఫోన్‌పే యూజర్లకు యూపీఐ చెల్లింపుల కోసం బయోమెట్రిక్ ఆథెంటికేషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కొత్త ఫీచర్ ద్వారా, యూజర్లు ఫింగర్‌ప్రింట్ లేదా ఫేస్ రికగ్నిషన్ ద్వారా చెల్లింపులను ఆమోదించవచ్చు, తద్వారా యూపీఐ పిన్ ను నేరుగా ఎంటర్ చేయాల్సిన అవసరం తొలగిపోతుంది. ₹5,000 వరకు ఉన్న లావాదేవీలకు ఈ ప్రక్రియ అందుబాటులో ఉంటుంది. ఇది యూజర్లకు వేగంగా, సులభంగా చెల్లింపులు చేయడంలో సహాయపడుతుంది, అలాగే భద్రతను పెంచుతుంది. ఈ ఫీచర్ ప్రస్తుతం ఆండ్రాయిడ్ పరికరాల్లో అందుబాటులో ఉంది, ఐఓఎస్ పరికరాల్లో త్వరలో అందుబాటులో రానుంది.

## డీఐసీసీఐ ఐ.ఐ. సదస్సు ప్రారంభం



డాలిట్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డీఐసీసీఐ) ఢిల్లీలో "ఐ.ఐ. సమగ్రత కోసం మరియు భవిష్యత్ పనివైపు" అనే అంతర్జాతీయ సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఐ.ఐ.) ను సమాన వృద్ధి మరియు ఉపాధి భద్రత కోసం ఎలా ఉపయోగించుకోవచ్చో చర్చించారు. కేంద్ర ఆర్థిక సలహాదారు డా. వీ. ఆనంత నాగేశ్వరన్ ఐ.ఐ. ఉత్పత్తితత్వాన్ని పెంచడంలో శిక్షణ, మౌలిక వసతులు మరియు డిజిటల్ రంగాలలో సమాన ప్రవేశం అవసరమని చెప్పారు. ఐ.ఐ. పరిష్కారాలు విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, ఆర్థిక సమగ్రత వంటి రంగాలలో సాధికారత పెంచేందుకు ఉపయోగపడతాయని నిర్ణయించబడింది. ఢిల్లీ డిక్లరేషన్‌ను ఆవిష్కరించి, దీనిని భారత ఐ.ఐ. ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ప్రవేశపెట్టాలని నిర్ణయించుకున్నారు.

## వివో వి70 మరియు వి70 ఎలైట్ విడుదల




వివో సంస్థ భారతదేశంలో తమ కొత్త వి70 మరియు వి70 ఎలైట్ స్మార్ట్‌ఫోన్‌లను ప్రకటించింది. ఈ స్మార్ట్‌ఫోన్‌లు అత్యాధునిక డిజైన్, శక్తివంతమైన పనితీరు మరియు మెరుగైన కెమెరా సాంకేతికతలను కలిగి ఉన్నాయి. ఇందులో 50 ఎంపీ జీస్ నైట్ టెలీఫోటో కెమెరా, 4కె 60ఎఫ్‌పిఎస్‌లు వీడియో రికార్డింగ్, మరియు ఐఐ హోలీ పోర్ట్రైట్ వంటి ప్రత్యేక ఫీచర్లు ఉన్నాయి. వి70 ఎలైట్ లో స్నాప్‌డ్రాగన్ 8లు జెన్ 3 ప్రాసెసర్, 6500 ఎంఏహెచ్ బ్యాటరీ, మరియు 90వా ఫ్లాష్ ఛార్జ్ ఉన్నాయి. అలాగే, ఈ ఫోన్లు 1.5 కె ఓఎల్ఈడీ డిస్ప్లే, ఐపీ68 ఐపీ69 వాటర్ రెసిస్టెన్స్, మరియు వినియోగదారుల అవసరాలకు సరిపడే ఆరిజిన్‌ఓఎస్ 6 ఆపరేటింగ్ సిస్టమ్‌తో వస్తాయి. దీని ధర 45,999 రూపాయల నుండి ప్రారంభమవుతుంది మరియు వినియోగదారులు ఫిబ్రవరి 26 నుంచి వీటిని ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేయవచ్చు.

### అడోబి భారతదేశంలో విద్యార్థులకు ఉచిత ఏఐ ఆధారిత సాధనాలు

Adobe

అడోబి భారతదేశంలోని విద్యార్థుల కోసం ఫోటోషాప్, అక్రోబాట్, ఫైర్‌ఫ్లై వంటి ప్రముఖ ఉత్పత్తులను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఆధారంగా, విద్యార్థులు ఐఏ ఆధారిత సృజనాత్మకత మరియు ఉత్పత్తి సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన టూల్స్, శిక్షణ మరియు ధృవీకరణలను పొందవచ్చు. భారత ప్రభుత్వం యొక్క "క్రియేట్ ఇన్ ఇండియా" విజన్‌ను మద్దతు పలుకుతూ, 15,000 పాఠశాలలు మరియు 500 కళాశాలల్లో ఈ అవకాశాన్ని అందించనుంది. తద్వారా, విద్యార్థులు గ్రాఫిక్ డిజైన్, వీడియో, అనిమేషన్, గేమింగ్, మార్కెటింగ్, మరియు టెక్నాలజీ వంటి రంగాలలో మంచి అవకాశాలను సాధించడానికి సిద్ధమవుతారు. అదేవిధంగా, అడోబి యొక్క ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పథకాలు, శిక్షణా కార్యక్రమాలు భారతదేశంలోని 15,000 పాఠశాలలు, 500 కళాశాలలతో భాగస్వామ్యంగా అందించబడుతున్నాయి.

# ఎల్.ఐ.సి. మ్యూచువల్ ఫండ్ టెక్నాలజీ ఫండ్ ప్రారంభం

**ఏఐ, డేటా సెంటర్లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై దృష్టి**



లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్.ఐ.సి.) మ్యూచువల్ ఫండ్ 2026 ఫిబ్రవరి 19న తన కొత్త టెక్నాలజీ మ్యూచువల్ ఫండ్‌ను ప్రారంభించదలిచింది. ఈ ఫండ్‌కు లక్ష్యం భారతదేశంలో టెక్నాలజీ రంగంలోని వివిధ ప్రగతి పథాలను ఆశ్రయించి పెట్టుబడులు పెట్టడం. సాంప్రదాయ ఐటీ సేవలపై దృష్టి పెట్టకుండా, ఇది సెమీకండక్టర్, డేటా సెంటర్లు, డిజిటల్ వాణిజ్య ప్లాట్‌ఫారమ్‌లు, ఇంటర్నెట్ వ్యాపారాలు మరియు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులను పెడుతుంది. ఈ ఫండ్ 2026 ఫిబ్రవరి 20న ప్రారంభమై, మార్చి 6న ముగుస్తుంది.

ఫండ్ యాజమాన్యం దృష్టిలో, సాంకేతిక రంగంలోని వృద్ధి అవకాశాలు పెరుగుతున్నాయనే నమ్మకంతో, ఈ ఫండ్ కొత్త టెక్నాలజీ రంగాలపై దృష్టి సారిస్తుంది. 2026--27 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం సమర్థవంతమైన సెమీకండక్టర్ అభివృద్ధికి, డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడినట్టు ప్రకటించింది. ఇది భారతదేశం లో టెక్నాలజీ రంగంలో వృద్ధి చేసే అవకాశాలను మరింత బలపరిచింది.

ఈ ఫండ్ టెక్నాలజీ రంగం వ్యాప్తంగా పెట్టుబడులను వ్యాప్తి చేస్తుంది. ఈ వ్యూహంలో శ్రద్ధ వహించబడే అంశాలు: స్థిరమైన వృద్ధి గల సంస్థలు, మంచి నగదు ప్రవాహాలు మరియు స్థిరంగా పెరిగే వ్యాపార మోడల్స్. ముఖ్యంగా, ఈ ఫండ్ ఒక నిర్దిష్ట టెక్నాలజీ సంస్థలపై మాత్రమే దృష్టి పెట్టకుండా, వివిధ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులను చేస్తుంది.

ఈ న్యూస్ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ)లో, కనీసం రూ. 1,000 నుంచి పెట్టుబడి ప్రారంభించవచ్చు. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) ద్వారా కూడా రూ. 100 లోపు రోజువారీ, రూ. 200 మంత్లీ, మరియు రూ. 1,000 త్రైమాసిక పెట్టుబడులు పెట్టవచ్చు. ఎన్ఎఫ్ఓ ప్రారంభమైన తర్వాత ఈ ఫండ్ తిరిగి అందుబాటులో ఉంటుంది, తద్వారా పెట్టుబడిదారులు సులభంగా ఈ టెక్నాలజీ ఫండ్‌లో పెట్టుబడులు పెట్టగలుగుతారు.

# పశు వికాస్ డే: 1.55 లక్షల గ్రామ ప్రజల జీవితాలకు మార్పు



ఎస్.ఎం.ఎఫ్.జి. ఇండియా క్రెడిట్, భారతదేశంలోని ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీ సంస్థ, 2026 ఫిబ్రవరి 14న తన 8వ పశు వికాస్ డే (పివిడి) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం 'సర్వోత్తమ సేవ: పశు, కుటుంబం మరియు ప్రగతి' అనే అంశంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పశుపాలన ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మరియు సుస్థిర పురోగతిని ప్రోత్సహించడంపై దృష్టి పెట్టింది. 2014లో ప్రారంభమైన ఈ కార్యక్రమం, పశు రైతులకు ఉచిత వైద్య సేవలు మరియు నిపుణుల సలహాలను అందించటం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో రైతుల ఆరోగ్య అవసరాలను తీర్చడానికి సమర్పించబడింది.

పశు వికాస్ డే ద్వారా 1.55 లక్షల మంది ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలు కల్పించబడ్డాయి. వీటిలో 1.4 లక్షల పశువులు చికిత్స పొందగా, 14,000 మందికి ఆరోగ్య సహాయం అందించబడింది. ఈ కార్యక్రమం 16 రాష్ట్రాల్లోని 510 ఎస్.ఎం.ఎఫ్.జి. గ్రామశక్తి శాఖల ద్వారా నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో, 47 ప్రాంతాలలో పశు వికాస్ డే నిర్వహించబడి, 8,350 పశువులకు ఆరోగ్య సేవలు అందించబడ్డాయి, ఈ ప్రక్రియలో 2,300 కుటుంబాలు లాభపడ్డాయి.

ఎస్.ఎం.ఎఫ్.జి. ఇండియా క్రెడిట్ యొక్క చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రవి నారాయణన్ చెప్పారు, "సర్వోత్తమ సేవ అనేది సేవను అత్యుత్తమ స్థాయిలో అందించడం, ఎమ్పతీతో పాటు ప్రభావం కలిగించే మరియు లక్ష్యాన్ని స్థిరమైన మార్పుగా మార్చడం.

గ్రామీణ భారతదేశంలో పశుపాలన ఆరోగ్యం, కుటుంబ భద్రత మరియు ఆర్థిక పురోగతి ఒక్కదానితో ఒకటి."

ఈ కార్యక్రమం గ్రామీణ వ్యవసాయ కుటుంబాలకు సుస్థిరమైన ఫలితాలను కలిగించే లక్ష్యంగా రూపొందించబడింది.

ఇప్పటి వరకు ఈ కార్యక్రమం అనేక జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులను పొందింది. 2015లో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, 2018లో బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్స్, 2019లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, 2024లో వరల్డ్ రికార్డ్స్ యూనియన్‌లో ఈ కార్యక్రమాన్ని పెద్దదిగా గుర్తించారు. 2025లో, ఎస్.ఎం.ఎఫ్.జి. ఇండియా క్రెడిట్ పశు వికాస్ డే ద్వారా గినెస్ వరల్డ్ రికార్డ్‌ను సృష్టించింది, ఇది దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఒకేసారి నిర్వహించిన 'ప్రపంచంలోనే పెద్ద పశు పాలన పాఠం'గా గుర్తింపబడింది.

# జనరల్ మిల్స్ ఇండియా నాశిక్‌లో కొత్త ఉత్పత్తి ప్లాంట్ ప్రారంభం



జనరల్ మిల్స్ ఇండియా, అమెరికాకు చెందిన ఫోర్చ్యూన్ 500 ఆహార సంస్థ జనరల్ మిల్స్ యొక్క భాగం, మహారాష్ట్ర నాశిక్‌లో తన కొత్త ఉత్పత్తి ప్లాంట్ ప్రారంభించినట్లు 2026 ఫిబ్రవరి 19న ప్రకటించింది. ఈ ప్లాంట్ సంస్థ యొక్క భారత్‌లో ఉత్పత్తి స్థావరాలను విస్తరించడమే కాక, దేశంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆహార మరియు బేకరీ రంగానికి తమ దీర్ఘకాలిక కట్టుబాటును మరింత బలపరుస్తుంది.

ఈ ప్లాంట్‌ను నిర్మించేందుకు జనరల్ మిల్స్ సుమారు రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టింది. ఇది నాశిక్‌లోని సంస్థ యొక్క రెండవ ఉత్పత్తి స్థావరంగా నిలుస్తుంది.

ఈ ప్లాంట్ ఆధునిక ఉత్పత్తి సాంకేతికతలను మరియు ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలను ఉపయోగించి నిర్మించబడింది, ఇందులో ఆహార భద్రత, ఉన్నత నాణ్యత మరియు బాధ్యతాయుతమైన వనరుల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టబడింది.

ఈ కొత్త ప్లాంట్, పిల్స్‌బరీ ఉత్పత్తుల సరఫరాను మరింత సమర్థవంతంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

దీని ద్వారా ఉత్పత్తుల లీడ్ టైమ్‌ను తగ్గించి, దేశవ్యాప్తంగా పిల్స్‌బరీ ఉత్పత్తుల అందుబాటును పెంచుతుంది. దీంతో, భారతదేశంలోని అనేక బేకరీలు పిల్స్‌బరీ నాణ్యతను ఉపయోగించి తమ వృద్ధికి తోడ్పడే అవకాశాన్ని పొందుతాయి, అలాగే బేకరీ రంగం సమగ్ర అభివృద్ధికి పునాదులు వేస్తుంది.

ఈ ప్లాంట్ ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రభావం చూపుతుంది. ఇది ఇప్పటికే తయారీ, సరఫరా, మరియు మద్దతు సేవలలో ప్రత్యక్ష మరియు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను సృష్టించింది. అలాగే, కచ్చితమైన మెటీరియల్ మరియు అనుబంధ సేవలపై పెరిగిన డిమాండ్ స్థానిక సరఫరాదారులు మరియు వ్యాపారాల అభివృద్ధికి దోహదం చేస్తుంది. "నమమాటిది, పిల్స్‌బరీ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా అందుబాటులో పెంచుకోవడంలో భాగంగా, ఈ కొత్త ప్లాంట్ ప్రారంభించడంపై మేము గర్వపడుతున్నాము," అని జనరల్ మిల్స్ గ్లోబల్ ఎమర్జింగ్ మార్కెట్స్ విభాగం వైస్ ప్రెసిడెంట్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ బల్కీ రాధాకృష్ణన్ చెప్పారు.

# కాగ్నిజెంట్ మరియు గూగుల్ క్లౌడ్ యొక్క వ్యూహాత్మక భాగస్వామ్యం

**వ్యాపార స్థాయిలో ఏజెంటిక్ ఏఐ అమలు**




2026 ఫిబ్రవరి, బెంగళూరూ: కాగ్నిజెంట్ గూగుల్ క్లౌడ్‌తో తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొత్త దశలో ప్రవేశపెట్టింది. ఈ భాగస్వామ్యం గూగుల్ క్లౌడ్‌పై నిర్మితమైన కాగ్నిజెంట్ యొక్క ఏఐ బిల్డర్ అప్రోచ్ మరియు స్వంత సాంకేతికతలను ఉపయోగించి సంస్థలు తమ ఏఐ వ్యూహాలను వ్యాపార స్థాయిలో అమలు చేయడంలో సహాయం చేస్తుంది. ఇటీవల ప్రకటించిన జెమినీ ఎంటర్ప్రైజ్ ప్రాజెక్ట్ పై ఆధారపడిన ఈ భాగస్వామ్యం, ఏజెంటిక్ ఏఐ యొక్క సామర్థ్యాన్ని వాస్తవ ప్రపంచంలో కొలిచే వ్యాపార ఫలితాలుగా మారుస్తుంది. ఈ భాగస్వామ్య కొత్త దశలో, కాగ్నిజెంట్ గూగుల్ వర్క్‌స్పేస్ మరియు జెమినీ ఎంటర్ప్రైజ్‌ను అంతర్గతంగా అమలు చేస్తూ, ఉద్యోగుల అనుభవం, ఉత్పాదకత మరియు డెలివరీ వేగం పెంచేందుకు కొత్త పనితీరు మార్గాలను పరిచయం చేస్తోంది. ఈ అంతర్గత అమలు ఆధారంగా, కాగ్నిజెంట్ వినియోగదారుల కోసం కొత్త ఉత్పాదకత ఆఫర్‌ను అందిస్తుంది, ఇది జెమినీ ఎంటర్ప్రైజ్ మరియు గూగుల్ వర్క్‌స్పేస్‌ను కలపడం ద్వారా వినియోగదారుల పనులను సరళీకృతం చేస్తుంది. ఈ సరళీకృత పని ప్రవాహాలు సహకార కంటెంట్ సృష్టి మరియు సరఫరాదారుల సంభాషణ వంటి ఉపయోగాలలో కేటాయించబడ్డాయి.

"ఈ భాగస్వామ్యం కాగ్నిజెంట్‌ను ఏఐ బిల్డర్‌గా స్థిరపరుస్తుంది, ఇది లక్ష్యభేదమైన, వ్యాపార-గ్రేడ్ పరిష్కారాలను రూపొందించడానికి ప్రత్యేకంగా కట్టుబడిన సేవల భాగస్వామి," అని కాగ్నిజెంట్ కేవల్తు టెక్నాలజీస్ మరియు ఇన్‌సైట్స్ విభాగం అధ్యక్షుడు అన్నాదురై ఎలాంగో అన్నారు. "మేము వినియోగదారుల కోసం పరిశ్రమ నిర్దిష్ట ప్లాట్‌ఫారమ్‌లను తయారు చేస్తూ, వ్యవస్థల్లో సందర్భాన్ని ఎంబెడ్ చేసి, ఏజెంటిక్ పరిష్కారాలను రూపొందించడంలో మా సేవా నైపుణ్యాన్ని మిళితం చేస్తున్నాం."ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించడానికి, కాగ్నిజెంట్ గూగుల్ క్లౌడ్‌తో గణనీయమైన పెట్టుబడులు పెట్టి, జెమినీ ఎంటర్ప్రైజ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌సెలెన్స్ స్థాపించింది. ఇది వ్యాపార స్థాయిలో ఏజెంటిక్ ఏఐని అనుకూలంగా అమలు చేయడానికి అవసరమైన డెలివరీ సామర్థ్యాలను పెంచుతుంది.

జెమినీ-పలుకుబడి పరికరాలు, కాగ్నిజెంట్ ఐగ్నిషన్ మరియు ఏజెంటి ఫౌండ్రీ ద్వారా కాగ్నిజెంట్ త్వరితమయిన విలువను అందించడంలో సాయపడుతుంది, గూగుల్ క్లౌడ్ ప్రోగ్రామ్స్ తో కలిసి.

"ఈ భాగస్వామ్యం, కాగ్నిజెంట్ మరియు గూగుల్ క్లౌడ్ కలిసి వ్యాపార స్థాయిలో ఏజెంటిక్ ఏఐను ఎలా అమలు చేయవచ్చో చూపిస్తున్న ఒక వాస్తవ మోడల్," అన్నారు గూగుల్ క్లౌడ్ గ్లోబల్ ఎకోసిస్టమ్ అండ్ చానెల్స్ అధ్యక్షుడు కెవిన్ ఇచ్పురాని. కాగ్నిజెంట్ మరియు గూగుల్ క్లౌడ్ భాగస్వామ్యం, సంస్థలకు ఏజెంటిక్ ఏఐను మరింత విస్తృతంగా అంగీకరించడంలో సహాయపడుతుంది. ఈ భాగస్వామ్యం కేవలం ప్లాట్‌ఫారమ్ ఎంపిక దాటుకుని, అమలు-తీము౹ఎ ఆపరేటింగ్ మోడల్స్‌తో గణనీయమైన వ్యాపార ప్రభావాలను సృష్టించేందుకు అనుమతిస్తుంది. కాగ్నిజెంట్, గూగుల్ క్లౌడ్‌తో కలిసి, ఏజెంటిక్ ఏఐ ప్రాజెక్ట్‌లను అనుకూలంగా డెలివర్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది, తద్వారా సంస్థలు ఏఐను తమ వ్యాపార ప్రక్రియలలో సమర్థంగా అనుసంధానించుకుని, వ్యాపార ఫలితాలను కొలిచే విధంగా సాధించగలుగుతాయి.

## కె.ఎస్.హెచ్.ఎం.ఆర్. హోలి వీకెండ్ 2026: రంగుల ఉత్సవం




ప్రపంచ ప్రసిద్ధి గాంచిన డీజే మరియు సంగీత నిర్మాత కె.ఎస్.హెచ్.ఎం.ఆర్, 2026 సంవత్సరంలో హోలి ఉత్సవాలకు ప్రత్యేకంగా భారతదేశం చేరుకోనున్నారు. ఈ వేడుకలో అతని సంగీతం, భారతీయ రాగాలు మరియు అంతర్జాతీయ ఎలక్ట్రానిక్ సంగీతంతో మిళితమై ఒక అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది. కె.ఎస్.హెచ్.ఎం.ఆర్ యొక్క ప్రదర్శనలు, అతని శక్తివంతమైన సంగీతం, విస్తృత విజువల్స్ మరియు ఎలక్ట్రిఫైయింగ్ వాతావరణంతో ప్రేక్షకులను ఉత్సాహంతో నింపుతాయి. భారతదేశంలోని ప్రముఖ నగరాలలో – ముంబై, చెన్నై, బెంగళూరు, భువనేశ్వర్, హైదరాబాద్ – ఈ సాంకేతికంగా అద్భుతమైన సంగీత ప్రదర్శనలు నిర్వహించబడతాయి. అతని పాటలు, అనేక సంవత్సరాలుగా అనేక దేశాల్లో అభిమానుల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయి. కె.ఎస్.హెచ్.ఎం.ఆర్ తన సంగీతంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల అభిమానాన్ని గెలుచుకున్నాడు, ప్రత్యేకంగా భారతదేశంలో అతని సంగీతంతో ఉన్న అనుబంధం అనేక విభిన్నమైన రంగాలను కలుపుతూ అనుభూతులను పంచుతుంది. ఈ ప్రదర్శనలు కేవలం సంగీతం మాత్రమే కాకుండా, భారతీయ ఉత్సవాల ఉత్సాహాన్ని, రంగులతో కూడిన ఆనందాన్ని ప్రదర్శిస్తాయి. బుక్‌మైషో ద్వారా టికెట్ల బుకింగ్ కోసం సిద్ధం అయిపోండి!

## నితిన్ గడ్కరీ: 100 సంవత్సరాల అశ్రద్ధ




ముంబై, ఫిబ్రవరి 2026: కేంద్ర రోడ్డు రవాణా మరియు హైవేలు మంత్రి నితిన్ గడ్కరీ, దేశ నిర్మాణంలో తమ దృష్టిని సాధించే విధానం కోసం ప్రసిద్ధి పొందిన వ్యక్తి, శతక్: రాష్ట్రీయ స్వయంశేవక్ సంఘ్ కు 100 సంవత్సరాలు" అనే చిత్రాన్ని భారతదేశం యొక్కజాతి నిర్మాణంలో ఒక అనవసరమైన మరియు అస్పష్టమైన భాగంగా గుర్తించారు. గడ్కరీ, సంఘం యొక్క పాత్రను మరింత బాగా అర్థం చేసుకోవడానికి ఈ సినిమాను చూడాలని ప్రజలను ప్రేరేపించారు. ఆయన చెప్పారు, "నేను స్వయంసేవకుడిగా, చాలా సార్లు సంఘం యొక్క చిత్రం మరియు వాస్తవం మధ్య దూరం ఉన్నట్లు అనిపిస్తుంది. ఇది దురదృష్టవశాత్తు సంఘంతో జరిగింది. మీరు సమీపంగా రాంచిపోవాలని, దాని ఆలోచనలను తెలుసుకోవాలని మరియు ఆత్మనిర్మాణం, అంకితభావం మరియు దేశభక్తి యొక్క మనోభావాన్ని అర్థం చేసుకోవాలని నేను ఆహ్వానిస్తున్నాను. వగాహన మరియు గమనికలను రేఖించడంతో పాటు, గడ్కరీ దేశ అభివృద్ధిలో సంఘం చేసిన కార్యాలను, అడివి ప్రాంతాలలో సేవలు, సహకార సంస్థలు మరియు విద్యా ప్రాజెక్టులలో విస్తృతతలను ప్రస్తావించారు.

### రమజాన్ 2026: దుబాయ్‌లో అత్యుత్తమ ఇఫ్తార్ అనుభవాల గైడ్



రమజాన్ నెల దుబాయ్‌ను అనుభవించడానికి అత్యంత సంతృప్తికరమైన సమయం. 19 ఫిబ్రవరి నుండి 19 మార్చి 2026 వరకు, ఈ పవిత్ర నెల శాంతియుత మరియు మనోహరమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఈ సమయంలో నగరం యొక్క రొమాంచకమైన ఆహారాన్ని మరియు సమాజ సేవా అనుభవాలను పొందడానికి ఇది అనుకూలమైన సమయమవుతుంది. భారతీయ ప్రయాణీకులకు ప్రత్యేకంగా, ఆతిథ్య, కథనాలు మరియు సామూహిక భోజనం వంటి సాంప్రదాయ విలువలు అనుభూతిని పంచుతాయి. రమజాన్ సమయంలో మాత్రమే అందుబాటులో ఉన్న ప్రత్యేకమైన వేదికలు, వంటకాలు మరియు అలంకరణతో ఈ అనుభవం మరింత ప్రత్యేకమవుతుంది. ఈ ప్రదేశం దుబాయ్‌లో అత్యంత ప్రసిద్ధమైన రమజాన్ టెంట్, అందులో అందించిన విభిన్న వంటకాలు, మిడిల్ ఈస్టన్, భారతీయ, ఆసియాత్మక మరియు అంతర్జాతీయ వంటకాలు ఉన్నాయి. ఈ పెద్ద హోటల్ టెంట్ ఒక సంప్రదాయ అరబియన్ మజ్లిస్‌లాగా డిజైన్ చేయబడింది.

### జైడస్ వాద్యములో తొలి ఒసిలేటింగ్ పాజిటివ్ పీషర్ పరికరం




జైడస్ లైఫ్సయెన్సెస్ తమ కొత్త ఉత్పత్తి పీపీఏఐఆర్ ను ప్రారంభించింది, ఇది భారతదేశంలో మొట్టమొదటి సరసమైన ఒసిలేటింగ్ పాజిటివ్ ఎక్స్‌పిరేటరీ పీషర్ (ఓపీఈపి) పరికరం. ఇది శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అయిన సిఓపిడి, అస్త్మా, బ్రోంచెక్టాసిస్‌తో బాధపడుతున్న రోగులకు మ్యూకస్‌ను తొలగించడంలో, శ్వాసతత్పరతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ పరికరం మందులు అవసరం లేకుండా పనిచేస్తుంది మరియు భారతదేశంలోని 90 లక్షల మందికి పైగా రోగులకు ఉపయుక్తంగా ఉంటుంది. జైడస్ ఈ పరికరాన్ని 990 రూపాయల శుల్కంతో అందుబాటులో ఉంచింది.

## కియా సెల్తోస్ 6 లక్షల విక్రయ గమ్యం



కియా ఇండియా, 2019లో విడుదలైన సెల్తోస్ యొక్క 6 లక్షల విక్రయ గమ్యాన్ని చేరుకున్నట్లు ప్రకటించింది. ఈ మైలురాయి, రోడ్డుపైన వృద్ధి చెందుతున్న వినియోగదారుల నమ్మకాన్ని మరియు మార్కెట్‌లో దీని స్వీకారంను ప్రతిబింబిస్తుంది. సెల్తోస్ అనేది ప్రత్యేకమైన రూపకల్పన, పలు పవర్‌ట్రెయిన్ ఎంపికలు, ఆకర్షణీయమైన ఇంటీరియర్స్‌తో సరికొత్త ఒప్పందాన్ని తీసుకొచ్చింది. అధిక భద్రతా లక్షణాలు మరియు కనెక్టివిటీతో కూడిన ఈ ఎస్‌యూవీ, భారతదేశంలో మధ్యస్థాయి ఎస్‌యూవీ విభాగంలో మార్గదర్శిగా నిలిచింది. కొత్త జెనరేషన్ సెల్తోస్ ఇంకా అభివృద్ధి చెందుతూ, కియా ఇండియాకు మరిన్ని ఉత్పత్తి విక్రయాల వృద్ధికి దారి చూపిస్తుంది.భారతీయ రోడ్లపై 4.95 లక్షలకు పైగా కనెక్ట్ చేయబడిన కార్లతో, ఇది దేశంలోని కనెక్ట్ చేయబడిన కార్ నాయకులలో ఒకటి. ఈ బ్రాండ్ 370 నగరాల్లో 819 టచ్ పాయింట్ల విస్తృత నెట్‌వర్క్‌ను కలిగి ఉంది మరియు దేశవ్యాప్తంగా దాని పాదముద్రను బలోపేతం చేయడంపై దృష్టి సారించింది.

## టీసీఐ, ఫ్లయింగ్ వీల్స్ ఎస్ట్రాటెజికో భాగస్వామ్యం




ఫ్రాన్స్ ప్రెసిడెంట్ ఎమాన్యుయల్ మాక్రోన్తో భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య అధికారిక సమావేశం సందర్భంగా, ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (టీసీఐ) మరియు ఫ్లయింగ్ వీల్స్ సర్వీసెస్ (ఎఫ్‌డబ్ల్యూఎస్) మధ్య ఒక వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రకటించబడింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఇండియాలో సమగ్ర లాజిస్టిక్ పరిష్కారాలను బలపరచాలని, ప్రత్యేకంగా బరువైన మరియు పెద్ద లోడ్ల సరఫరా కోసం ఆవిష్కరించిన ఎల్‌సిఎ60టి విమానాలను ఉపయోగించి రిమోట్ ప్రాంతాలకు మరింత సురక్షితంగా, తక్కువ కార్బన్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలనే లక్ష్యంతో పని చేయనున్నారు. ఈ భాగస్వామ్యం, ప్రధానంగా దేశంలోని నాడు-ప్రాంతాల సమగ్ర కనెక్టివిటీ అభివృద్ధికి దోహదం చేయనుంది.

## ఫోక్స్‌వ్యాగన్ టేరాన్ ఆర్-లైన్ విడుదల



ఫోక్స్‌వ్యాగన్ ఇండియా 46.99 లక్షల రూపాయల ప్రారంభ ధరలో తన కొత్త లగ్జరీ ఎస్‌యూవీ టేరాన్ ఆర్-లైన్‌ను విడుదల చేసింది. ఈ వాహనం 2ఎల్ టిఎస్ఐ ఈవో4 పెట్రోల్ ఇంజిన్‌తో 204 పి.ఎస్. శక్తి మరియు 320 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది 14-లెవల్ 2 అదాస్ ఫంక్షన్‌లను కలిగి ఉంది, 23 ఆధునిక లక్షణాలతో లోడ్ చేయబడింది. టేరాన్ ఆర్-లైన్ ప్రత్యేకమైన ఆర్-లైన్ డిజైన్, శుద్ధి చేసిన ఇంటీరియర్స్, 12-వే ఎలక్ట్రిక్ సీట్స్, ప్యానోరామిక్ సన్‌రూఫ్, హార్మన్ కార్డన్ సౌండ్ సిస్టమ్, మరియు 4మోషన్ ఆల్-వీల్ డ్రైవ్ వంటి ప్రత్యేక లక్షణాలతో వస్తుంది. ఈ వాహనంలో 9 ఎయిర్‌బ్యాగ్స్, 3-జోన్ క్లైమాట్రానిక్ ఎయిర్ కండిషనింగ్, మరియు ఆగ్మెంటెడ్ రియాలిటీ హెడ్-అప్ డిస్‌ప్లే వంటి సురక్షిత మరియు సాంకేతిక ఫీచర్లు ఉన్నాయి. అలాగే, ఇది 7 రంగుల ఎంపికలో అందుబాటులో ఉంది.




# 'బ్లాక్ బాక్స్ కాదు గ్లాస్ బాక్స్ విధానం కావాలి'



**ఏఐను చూసి కొందరు భయపడుతున్నారు-మేం అందులోనే భారత్ భవిష్యత్తును చూస్తున్నాం-ఏఐ వినియోగానికి మోదీ 3సూచనలు ఏఐ నైతిక వినియోగానికి సమగ్ర రోడ్ మ్యాప్- విలువలు, లేకుండా సాంకేతికతను ఉపయోగిస్తే స్వీయ విధ్వంసకరం- రూపొందించాల్సిన అవసరం ఉందన్న ప్రధాని మోడీ- ఏఐ సదస్సును చూసి గ్లోబల్ సౌత్ గర్విస్తోందని వెల్లడి- అన్ని ప్రపంచ దేశాలకూ ఏఐ ఫలాలు అందాలని సూచన- ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోదీ కీలకో పన్యాసం**

న్యూఢిల్లీ : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని చూసి కొందరు భయపడుతున్నారని, కానీ అందులో దేశ భవిష్యత్తును భారత్ చూస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. దేశ భవిష్యత్ వికాసంలో మైలురాయిలా ఏఐ నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సానుకూల, ఆశావాద దృక్పథంతో ఏఐ ఆవిష్కరణలను భారత్ స్వాగతిస్తోందన్నారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు-2026లో భాగంగా గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ముఖ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మోదీ కీలకోపన్యాసం ఇచ్చారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అనైతిక ప్రవర్తనకు అవకాశం అపరిమితంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అందుకోసమే ఏఐ వినియోగానికి సమగ్ర రోడ్ మ్యాప్ రూపొందించాల్సిన అవసరం ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. మానవ విలువలు, సరైన మార్గదర్శకత్వం లేకుండా సాంకేతికతను ఉపయోగిస్తే అది స్వీయ విధ్వంసకరంగా మారవచ్చని హెచ్చరించారు. అందుకే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను తప్పనిసరిగా మానవ విలువలు, స్పష్టమైన దిశ ఉండాలని చెప్పారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో భాగంగా నిర్వహించిన లీడర్స్ ప్లీనరీలో ప్రధాని మోదీ ప్రసంగించారు. డేటా సార్వభౌమత్వాన్ని గౌరవించడం సహా పారదర్శక భద్రతా నియమాలను రూపొందించాలని సూచించారు.

"భారత్ బుద్ధుని జన్మించిన దేశం. సరైన ఉద్దేశం ఉంటేనే సరైన నిర్ణయాలు ఉంటాయని బుద్ధుడు చెప్పారు. అందుకోసమే అందరూ కలిసి ఏఐని సరిగ్గా వినియోగించుకునేందుకు సమగ్రమైన రోడ్‌మ్యాప్ రూపొందించాల్సిన అవసరం ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అనైతిక పద్ధతిలో వాడుకునేందుకు అపరిమిత అవకాశాలు ఉన్నాయి. వీటన్నింటిని అరికట్టేలా ఏఐ కంపెనీలు చర్యలు తీసుకోవాలి. మనకు బ్లాక్ బాక్సు బదులుగా గ్లాస్ బాక్స్ విధానం అవసరం. అందులో భద్రతా నియమాలను ధ్రువీకరించవచ్చు. జవాబుదారీతనం మరింత స్పష్టంగా మారుతుంది. వ్యాపారంలో నైతిక ప్రవర్తన కూడా మెరుగుపడుతుంది. మనం ఏఐ కి ఆకాశమే హద్దుగా ఎదిగే ఆకాశాన్ని ఇవ్వాలి, కానీ అదే సమయంలో మన చేతుల్లోనే పగ్గాలు ఉంచుకోవాలి. కృత్రిమ మేధస్సు అనేది ఒక పరివర్తనాత్మక శక్తి. దీనికి సరైన దిశానిర్దేశం లేకపోతే, అది ఒక పెను వినాశకారిగా మారుతుంది. అదే దానికి సరైన దిశ దొరికితే, అద్భుతమైన పరిష్కారంగా మారుతుంది. ఏఐని యంత్ర-కేంద్రిత విధానం నుంచి మానవ-కేంద్రిత విధానంగా ఎలా మార్చాలి, దానిని సున్నితంగా, బాధ్యతాయుతంగా ఎలా తీర్చిదిద్దాలి అనేదే ఈ గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రాథమిక లక్ష్యం." అని ప్రధానమంత్రి అన్నారు.

ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గూగుల్, ఓపెన్ఏఐ, ఆంత్రోపిక్ సీఈవోలు సుందర్ పిచాయ్, సామ్ ఆల్ట్‌మన్, డారియో అమోడీ సహా పలువురు ప్రపంచ టెక్ దిగ్గజాలతో మోదీ గ్రూప్ ఫోటో దిగారు. ఈ సదస్సుకు ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్, ఫ్రాన్స్, బ్రెజిల్, శ్రీలంక అధ్యక్షులు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్, లులా డాసిల్వా, అనుర కుమార దిసానాయకే సహా భూటాన్, ఫిన్లాండ్, మారిషస్, క్రొయేషియా, సీషెల్స్, సెర్బియా, ఎస్టోనియా దేశాల అధినేతలు హాజరయ్యారు.

మానవ్ విజన్ ఉండాలని చెప్పిన ప్రధాని మోదీ

అంతకుముందు కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఆయన వివరించారు.

ఎం - మోరల్ అండ్ ఎథికల్ సిస్టమ్: నైతిక విలువలు, బాధ్యతలను పరిగణనలోకి తీసుకుని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వ్యవస్థలకు మార్గనిర్దేశం చేయాలి.

ఏ - అకౌంటబుల్: పారదర్శక నిబంధనలు రూపొందించి, జవాబుదారీతనంతో ఏఐ వ్యవస్థలు పనిచేసేలా చూడాలి.

ఎన్ - నేషనల్ సావర్నిటీ: ఒక దేశంలో సృష్టించిన డేటా ఆ దేశానికే చెందాలి. ఆ దేశ పరిధిలోనే ఉండేలా చూడాలి.

ఏ - యాక్సెసిబుల్ అండ్ ఇంక్లూజివ్: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వ్యవస్థలు గుత్తాధిపత్యంతో పని చేయకుండా అన్నివర్గాల వారికీ అందుబాటులోకి రావాలి.

వి - వేలిడ్ అండ్ లెజిటిమేట్: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ చట్టబద్ధంగా, విశ్వసనీయమైనదిగా పనిచేయాలి. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి.

యుపిఐ పై ప్రధాని మోదీ ప్రశంసలు

ఈ క్రమంలోనే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సామర్థ్యాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. అనేక గడ్డు పరిస్థితులను దాటుకుని భారత్ ఇప్పుడు సులభంగా లావాదేవీలు నిర్వహిస్తుందని గుర్తుచేశారు. డిజిటల్ అంతరాన్ని తగ్గించడంలో యూపీఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు.

ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ప్రజాస్వామికీకరణ జరగాలని భారత్ కోరుకుంటోందని ప్రధానమంత్రి వెల్లడించారు. ప్రత్యేకించి గ్లోబల్ సౌత్ దేశాలకూ ఏఐ ఫలాలు అందాలన్నారు. అందుకే సర్వజన హితాయ, సర్వజన సుఖాయ (అందరి సంక్షేమం, అందరి సంతోషం) అనే థీమ్‌తో ఏఐ ఇంపాక్ట్ సదస్సును భారత్ నిర్వహిస్తోందని తెలిపారు. చారిత్రక ఏఐ సదస్సును భారత్ నిర్వహిస్తుండటం యావత్ గ్లోబల్ సౌత్‌కు గర్వ కారణమన్నారు. కొత్త టెక్నాలజీని తయారు చేయడంతో పాటు దాన్ని అందిపుచ్చుకోవడంలోనూ భారత్ ముందుంటుందని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా టెక్ నిపుణులు లభించే కేంద్ర బిందువుగా భారత్ ఎదిగిందన్నారు.

'ఏఐకు సరైన దిశ లేకుంటే విధ్వంసమే'

'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది విప్లవాత్మక శక్తి. దానికి సరైన దిశ అనేది లేకుంటే, అదొక విధ్వంసంలా పరిణమిస్తుంది. ఒకవేళ సరైన దిశను ఏఐకు చూపిస్తే, అదొక ఉపయోగకర ఉపకరణంగా మారిపోతుంది. మెషీన్ సెంట్రిక్‌గా ఉన్న ఏఐ టెక్నాలజీని మానవ కేంద్రిత ఉపకరణంగా ఎలా మార్చాలి? సెన్సిటివ్ స్థితిలో ఉన్న ఏఐను బాధ్యతాయుత స్థితిలోకి ఎలా తీసుకెళ్లాలి? ఈ అంశాలపై చర్చించడం, తగిన పరిష్కారాలను కనుగొనడమే భారత్ నిర్వహిస్తున్న గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సదస్సు ప్రధాన లక్ష్యం. అందరి సంక్షేమం, అందరి సంతోషం అనే థీమ్‌తో ఈ సదస్సును మేం నిర్వహిస్తున్నాం. దీన్నిబట్టి ఏఐను భారత్ ఎలా చూస్తోందో అందరూ స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. మేం అందరి సంక్షేమం, అందరి సంతోషం కోసమే ఏఐను వినియోగిస్తాం' అని ప్రధాని మోదీ వెల్లడించారు.

అణుశక్తిలాగే ఏఐకీ రెండు కోణాలు : మోదీ

'అత్యుత్తమ దేశ నిర్మాణానికి కూడా ఏఐ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. ఈవిషయంలో ఏఐ పరిశ్రమతో ప్రపంచ దేశాలు కలిసి పనిచేయాలి. ప్రస్తుతానికి ఏఐతో దేశం కోసం ఏమేం చేయగలం అనేది ఆలోచించాలి. భావితరాలకు ఎటువంటి ఏఐ టెక్నాలజీని అందించాలి అనే దానిపైనా మనం



శ్రద్ధ పెట్టాలి. ప్రతి టెక్నాలజీలోనూ మంచి, చెడు అనే రెండు కోణాలు ఉంటాయి. అణుశక్తి కలిగిన అణుబాంబును వినియోగించడం వల్ల జరిగిన విధ్వంసాన్ని మనం చూశాం. ఇప్పుడు అదే అణు ఇంధనంతో మనం జీవితాలను మార్చుకుంటున్నాం. అందరి సంక్షేమానికి ఉపయోగపడే ఏఐ ఈ ప్రపంచానికి కావాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

జీపీఎస్‌లా ఏఐను మన కంట్రోల్‌లో పెట్టుకోవాలి

'ఏఐ టెక్నాలజీ అనేది మానవ సామర్థ్యాలను పెంచుతుంది. దీన్ని అందిపుచ్చుకునేందుకు మనం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలి. ఇప్పటికే ఉన్న స్కిల్స్‌ను మెరుగుపర్చుకోవాలి. జీవితాంతం కొత్తకొత్త అంశాలను నేర్చుకుంటూ ముందుకుసాగాలి. తద్వారా మానవ కేంద్రిత ఏఐ సాకారం అవుతుంది. ఏఐ దృష్టిలో మనుషులు కేవలం డేటా పాయింట్స్ లాంటివారు. అందుకే ఏఐ టెక్నాలజీని ప్రపంచంలో అందరికీ అందుబాటులోకి తేవాలి. ఆకాశమే హద్దుగా వ్యాపించే అవకాశాన్ని ఏఐకు మనం ఇవ్వాలి. కాకపోతే, జీపీఎస్‌లా దాని కమాండ్‌ను మన చేతుల్లోనే పెట్టుకోవాలి. మనకు అవసరమైనప్పుడే జీపీఎస్‌ను వినియోగిస్తాం. లేదంటే వినియోగించం. డీప్ ఫేక్స్ కట్టడి, ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై మార్గదర్శకాలు వంటి విషయాల్లో వెంటనే అంతర్జాతీయ ప్రమాణాల రూపకల్పన జరగాలి. డీప్ ఫేక్స్, ఏఐ జనరేటెడ్ కంటెంట్‌తో సామాజిక అస్థిరతను క్రియేట్ చేసే ముప్పు ఉంటుంది. అందుకే ప్రజలు అసలైన కంటెంట్‌ను, ఏఐ కంటెంట్‌ను నిర్దిష్టంగా గుర్తించేలా ప్రత్యేక లేబుల్స్‌ను తప్పక వినియోగించాలి' అని ప్రధాని మోదీ చెప్పారు.

తొలి వైర్‌లెస్ సిగ్నల్ లాంటిదే ఏఐ విప్లవం : మోదీ

'ప్రపంచంలోనే తొలిసారిగా టెలికాం వైర్‌లెస్ సిగ్నల్స్‌ను ప్రసారం చేసిన రోజున, యావత్ ప్రపంచం ఈజీగా లైవ్‌లో కనెక్ట్ కాగలదని ఏ ఒక్కరూ ఊహించలేకపోయారు. ఏఐ టెక్నాలజీ కూడా మానవ చరిత్రలో అలాంటి పెను విప్లవమే. ప్రస్తుతం మనం చూస్తున్నది, అంచనా వేస్తున్నది, కేవలం ఏఐ తొలి ప్రభావాన్ని మాత్రమే. ప్రజా ప్రయోజనకర ఉపకరణంగా ఏఐను భారత్ చూస్తోంది. ఏఐ టెక్నాలజీ మెషీన్లను ఇంటెలీజెంట్లుగా మార్చేస్తోంది. దీంతోపాటు అది మానవ సామర్థ్యాలనూ చాలారెట్లు పెంచుతోంది. కానీ ఒకేఒక తేడా ఉంది. వేగం, సామర్థ్యం విషయంలో ఏఐ అందరి అంచనాలను మించిపోయింది. గతంలో సమాజంపై టెక్నాలజీ ప్రభావం కనిపించడానికి దశాబ్దాల సమయం పట్టేది. ఇప్పుడు మెషీన్ లెర్నింగ్ నుంచి లెర్నింగ్ మెషీన్స్ వరకు అంతా వేగంగా, సమగ్రంగా, స్థూలంగా జరిగిపోతోంది' అని ప్రధాని మోదీ చెప్పారు.

# ఉచితాలు అనుచితాలు

**ఉచిత పథకాల వల్ల రాష్ట్రాల అభివృద్ధికి విఘాతం**

**ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సుప్రీం సూచన**

న్యూఢిల్లీ : దేశంలో పెరుగుతున్న ఉచిత పథకాల సంస్కృతిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దేశ ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసే విధంగా ఉచితాల పంపిణీ చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. రాష్ట్రాలు ఉచితాలకంటే ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సూచించింది. రాష్ట్రాలు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పనిచేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అన్నీ ఉచితంగా పంచుకుంటూపోతే అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైసా మిగలదని పేర్కొంది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపింది. ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్‌కు బదులు ఉపాధి సృష్టి కోసం కృషి చేయాలని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సూచించింది. తమిళనాడు ఎన్నికల వేళ డీఎంకే ఉచిత విద్యుత్ ప్రతిపాదనపై దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.

ఎలక్ట్రిసిటీ అమెండ్‌మెంట్ రూల్స్- 2024లోని రూల్ 23ను సవాలు చేస్తూ తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ బాగ్చీ, జస్టిస్ విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం విచారించింది. తమిళనాడు ప్రభుత్వ తరఫున సీనియర్ అడ్వకేట్ గోపాల్ సుబ్రమణియం వాదనలు వినిపించారు. బిల్లు చెల్లించలేని పేదలకు సహాయం చేయడం అర్థవంతమైన చర్య అని, కానీ, కానీ ఆర్థిక స్థోమత ఉన్నవారికీ, లేనివారికీ తేడా లేకుండా ఉచితాలు ఇవ్వడం సరైందా? అంటూ సీజేఐ ప్రశ్నించారు. ఈ మేరకు తమిళనాడు విద్యుత్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

రాష్ట్రాలు అప్పుల్లో ఉండి కూడా డబ్బు పంపిణీ చేయడంపై సీజేఐ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిధులను సాగునీరు, విద్యుత్ వంటి దీర్ఘకాలిక అభివృద్ధి పనులకు ఎందుకు కేటాయించకూడదని అడిగారు. డైరెక్ట్ క్యాష్ ట్రాన్స్‌ఫర్ (నగదు బదిలీ) విధానాలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ప్రజలు గౌరవంగా బతకడానికి మీరు ఉపాధి మార్గాలను సృష్టించాలి. ఉదయం లేచినప్పటి నుంచి ఉచిత ఆహారం, గ్యాస్, విద్యుత్ ఇస్తూ నేరుగా ఖాతాల్లోకి నగదు జమ చేస్తుంటే, ప్రజలు ఎందుకు పని చేస్తారు? ప్రతిదీ ఉచితంగా దొరుకుతున్నప్పుడు వారు ఏం పని చేస్తారు. మనం చేస్తున్నది దేశ నిర్మాణమేనా?' అని సీజేఐ ప్రశ్నించారు.

"మేము కేవలం తమిళనాడు గురించి మాత్రమే మాట్లాడటం లేదు. ఇది దేశం మొత్తానికి సంబంధించిన విషయం. మనం ఎలాంటి సంస్కృతిని ప్రోత్సహిస్తున్నాం. విద్యుత్ బిల్లులు చెల్లించగలిగే వారు, అట్టడుగు వర్గాల మధ్య వ్యత్యాసం ఏది? ఒక సంక్షేమ ప్రభుత్వంగా అట్టడుగు వర్గాలకు ఉపశమనం కలిగించాలనుకోవడం మంచిదే. కానీ, చెల్లించే స్థోమత ఉన్నవారిని, లేనివారిని మధ్య ఎటువంటి వ్యత్యాసం చూపకుండా పంపిణీ చేయడం సంతృప్తిపర్చే విధానం కాదా?. దేశవ్యాప్తంగా ఇలా జరుగుతుండటం



చూస్తుంటే, మాకు కూడా కొన్నిసార్లు బాధేస్తుంది" - సీజేఐ

లాభాపేక్ష వద్దు- స్థోమత ఉన్న వారి నుంచి వసూలు చేయండి

దేశంలోని చాలా రాష్ట్రాలు ఇప్పటికే రెవెన్యూ లోటుతో ఉన్నాయని, అలాంటి పరిస్థితుల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలను పక్కనబెట్టి ఉచితాల పంపిణీ చేయడం ఆర్థిక వ్యవస్థకు భారం అవుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఆదాయ మిగులు రాష్ట్రం అయినప్పటికీ, ఆ మొత్తాన్ని రోడ్లు, ఆసుపత్రులు,పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన బాధ్యత మీకు లేదా? అని తమిళనాడు ప్రభుత్వాన్ని సీజేఐ ప్రశ్నించారు. పిల్లలకు విద్య అందించడం, మెడికల్ కాలేజీల్లో సీట్లు సాధించిన పేద విద్యార్థులకు సహాయం చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని, అయితే సంపన్నులకు కూడా ఉచితాలు అందడంపై సీజేఐ ప్రశ్నలు కురిపించారు. ఇలాంటి విధానపరమైన అంశాలను రాష్ట్రాలు పునఃసమీక్షించాల్సిన సమయం ఆసన్నం కాలేదా? అని అడిగారు. సేవలు పొందే వ్యక్తి తప్పనిసరిగా చెల్లింపులు చేయాలనేది ప్రాథమిక సూత్రమని సీజేఐ పేర్కొన్నారు. రాష్ట్రాలు లాభాపేక్షతో ఉండాలని తాము చెప్పడం లేదని, కనీసం స్థోమత ఉన్న వారి నుంచి ఖర్చులనైనా వసూలు చేయాలని సూచించారు.



# ప్రజా సమస్యలపై సిపిఐ పోరుబాట

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతాం- ఈ నెల 20న అంబేద్కర్ విగ్రహాల వద్ద సామాజిక న్యాయ దినోత్సవం- మెడికల్ మాఫియాపై ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్లు, డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాల వద్ద నిరసనలు- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజల్లో నెలకొన్న సమస్యలపై సిపిఐ పెద్దఎత్తున పోరాటం చేయనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య వెల్లడించారు. గురువారం విజయవాడలోని దాసరి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ ఈ నెల 16, 17, 18 తేదీల్లో కాకినాడలో జరిగిన పార్టీ రాష్ట్ర సమితి సమావేశాలు విజయవంతంగా జరిగాయని, ఈ సమావేశాల్లో దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రజలు, కార్మిక లోకం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. సిపిఐ ప్రజలపక్షంగా పోరాడేందుకు భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. పలు డిమాండ్లతో కూడిన సమస్యలతో పాటు రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని, లేనిపక్షంలో పేదరిక నిర్మూలన పథకంలో అంతర్భాగంగా ఇళ్లు కట్టించేంతవరకు వారికి అద్దెను ప్రభుత్వమే భరించే సామాజిక బాధ్యతను తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపైన అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ఈ నెల 20 తేదీన రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చనీయాంశం చేయడానికి ప్రజలను కూడగడతామని, సంపదలో సామాజిక న్యాయం కోరుతూ సామాజిక న్యాయ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో పాటిస్తామని స్పష్టం చేశారు.

మెడికల్ మాఫియా పెద్దఎత్తున విజృంభిస్తోందని, నిన్న జరిగిన పార్లమెంట్‌లో ఓ మహిళా ఎంపీ వైద్య రంగంలో జరుగుతున్న మోసాలను లోపాలను గురించి అనేక అంశాలుగా పాలకులు ముందు లేవనెత్తడం జరిగిందన్నారు. హెల్త్‌కు సంబంధించిన ఇన్సూరెన్స్ కంపెనీలు దృష్టిలో పెట్టుకొని దేశంలో వైద్యం జరుగుతోందన్నారు. పేషెంట్ హాస్పిటల్‌కు వెళ్తే వ్యాధి గురించి అడగకుండా ఏ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి హెల్త్ ఇన్సూరెన్స్ ఉందని రోగిని అడిగి వైద్యానికి ఉపక్రమించడం సిగ్గుచేటన్నారు. ఇటువంటి దారుణమైన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయని పార్లమెంట్‌లో కూడా చర్చ జరిగిందన్నారు. వైద్యం చేసే వైద్యుడిగా రాజ్యాంగం కల్పించిన దానిని ఉపయోగించుకుని ప్రజల ఆరోగ్యంపైన దాడి చేస్తున్నారని అన్నారు. కేవలం లాభాపేక్షతప్ప వైద్యో నారాయణ హరి నినాదాన్ని పక్కనపెట్టి డబ్బులు సంపాదనే ధ్యేయంగా వైద్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఉన్నత ఆశయాలతో వైద్య విద్య, మంచి సేవాభావంతో వైద్యం అందిస్తున్న డాక్టర్లు ఉన్నారని అలాంటి వారిని తమ పార్టీ గౌరవిస్తుందని తెలిపారు. వైద్యం వ్యాపారం అనే పద్ధతిలో ఏదైనా ఒక రోగం వస్తే డయాగ్నస్టిక్ సెంటర్స్‌తో లింక్ చేసుకొని విపరీతంగా టెస్టులన్నీ రాసి డబ్బులు దోచే కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. విచ్చలవిడి దోపిడీకి అడ్డుకట్ట వేసేందుకు ఉమ్మడి అసెంబ్లీలో చర్చించి 2010లో చట్టం తీసుకువస్తే ఆ చట్టం ఉల్లంఘనకు గురైనట్లు కళ్ళ ముందు కనిపిస్తుందని అన్నారు. మరోవైపు వైపు బోగస్ మెడిసిన్స్, ఇతర దేశాల్లో నిషేధించినటు వంటి మందులు దేశంలోకి దిగుమతి అవుతున్నాయని. సబ్‌స్టిట్యూట్ మెడిసిన్స్‌ను విచ్చలవిడిగా అమ్ముతున్నారని, ఒక డాక్టర్ రాసినటువంటి ప్రిస్క్రిప్షన్‌లో మందులు ఇంకొక మెడికల్ స్టోర్‌లో దొరికేటువంటి ఆస్కారమే లేకుండా మెడికల్ మాఫియా మేనేజ్ చేస్తోందని తెలిపారు. పేదల కోసం జన ఔషధి పథకాన్ని తీసుకువచ్చానని, జనరెక్ మెడిసిన్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని ప్రధాని చెబుతున్నారేగాని, జనరిక్ మెడిసిన్స్ ప్రజలకు దొరకనటువంటి పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీన డ్రగ్స్ కంట్రోల్ అధికారుల కార్యాలయాల, జిల్లా కలెక్టరేట్ల దగ్గర పెద్దఎత్తున సిపిఐ నేతృత్వంలో ఈ మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా పోరాటానికి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వరంగంలోని వైద్యశాలలను విస్తరించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బందిని నియమించి, మెరుగైన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ప్రభుత్వ వైద్యశాలల్లో కార్డియాక్, యురాలజీ, న్యూరాలజీ, పల్మనాలజీకి సంబంధించిన వైద్యం ప్రభుత్వ ఆస్పత్రులలో ఉండడం లేదని, కేవలం కార్పొరేట్ ఆసుపత్రులలో ఆయా వైద్యాల పేరుతో ప్రజలు దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీకి రూ. 4000 కోట్లు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటోందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో అవసరం లేకపోయినా వైద్యం చేసి ఆరోగ్య శ్రీ నిధులు దోసేస్తున్నారని ఆరోపించారు. గుండె సంబంధిత వ్యాధులకు స్టంట్ అవసరం లేకపోయినా స్టంట్లు వేసి ఆదాయమే పరమావధిగా వైద్య వ్యాపారం సాగిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దోచిపెట్టే నిధులతో ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల వరకు ఉన్నటువంటి ప్రజలకు సమగ్ర వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలను వ్యాప్తి చేయడంతోపాటు మెడికల్ మాఫియాను అరికట్టడానికి ఉన్నటువంటి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డ్రగ్స్ కంట్రోల్ అధికారుల యొక్క అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేశారు.

అధికారంలోకి రాకముందు పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చంద్రబాబు గట్టిగా చెప్పారని, ఆ మేరకు నిర్ణయం కూడా చేశారని, ఒక్కో ఇంటి నిర్మాణం కోసం రూ.4 లక్షలు ఇస్తానని చెప్పిన హామీల అమలు గత 20 నెలల కాలంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. గత జగన్ ప్రభుత్వం 29 లక్షల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిందని, ఆ 29 లక్షల మంది అప్లికేషన్లను తీసుకొనివచ్చి కలెక్టరేట్‌లు, ఎంఆరఓలు, సచివాలయాల దగ్గరికి తీసుకొని వచ్చి అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినప్పటికీ ఇంతవరకు ఎటువంటి పరిష్కారం లేదన్నారు. ఈ రెండు బడ్జెట్లో ఇళ్ళకు సంబంధించిన అంశమే లేదని, దీనిపై చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏరు దాటేంత వరకు ఏరు మల్లన్న, ఏరు దాటిన తర్వాత తూచ్ మల్లన్న అన్నట్లుగా చంద్రబాబు తీరు ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లులేని నిరుపేదలకు జగన్మోహన్‌రెడ్డి 29 లక్షల మందికి స్థలాలు ఇచ్చారని, మూడు సెంట్లు అంటేనే ప్రజలు కూటమి పార్టీలకు ఓట్లు వేశారని గుర్తు చేశారు.

మార్చి నెల 24వ తేదీలోపు ఈ ప్రభుత్వానికి సమయం ఇస్తున్నామని, పేదలకు ఇళ్లస్థలాలపై సానుకూల ప్రకటన రాకపోతే లక్షలాది మంది నిరుపేదలతో మార్చి 24వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాల్లో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ప్రకటించారు. రూ.10 వేల కోట్లతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టామంటూ కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ప్రచారం చేశారని, ఇంతవరకు టిడ్కో లబ్దిదారులకు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. ఇళ్లు, ఇంటి స్థలం, రేషన్ కార్డులు, పెన్షన్‌లు, టీడ్కో ఇల్లు ఈ ఐదు ప్రధానమైనటువంటి అంశాలపై పెద్దఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు.

రూ.4వేల కోట్లు అవసరమైన వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి చాలా గట్టిగా చంద్రబాబు చెప్పారని, వచ్చే రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తానని చెప్పి బడ్జెట్లో కేవలం రూ.4 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. సమస్యలన్నీ ప్రక్కనపెట్టి కల్తీ రాజకీయాలు చేయడంతో కూటమి ప్రభుత్వం కల్తీలో కొట్టుకుని కొట్టుమిట్టాడుతోందన్నారు. తితిదే లడ్డూ ఒక్క దాంట్లోనే కల్తీ కాదని తినే తిండిలో కల్తీ ఉందని, నీరు, పాలు అంతా కల్తీమయంగా అన్నారు. కల్తీ లేకుండా ఏ ఆహారం లేదని ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దీనిపైన ఈ కల్తీ ఆహారాలను అరికట్టడానికి కావాల్సినటువంటి చర్యలు తీసుకోవాలని కోరారు. లడ్డూ పేరుతో రాజకీయాలు దేవుడితో రాజకీయాలు చేయొద్దని, ప్రజల మనోభావాలతో ఆడుకోవద్దని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు, దోనేపూడి శంకర్‌లు పాల్గొన్నారు.

# రాఫెల్ జెట్‌లతో భారత సైన్యం బలోపేతం..

**విమర్శలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు..**
**ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ కామెంట్స్..**



న్యూఢిల్లీ : ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ భారత్ పర్యటనలో ఉన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ఆయన పాల్గొన్నారు. గురువారం మక్రాన్ భారత్‌తో 114 రాఫెల్ జెట్ల కొనుగోలు ఒప్పందాన్ని సమర్థించారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందించారు. రాఫెల్ యుద్ధవిమానాలు భారత్‌ను బలమైన సైనిక శక్తిగా మారుస్తాయని, ఇది రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచుతాయని అన్నారు. ఈ ఒప్పందం భారత్‌లో మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తుందని కూడా చెప్పారు.

"ప్రజలు దీనిని ఎందుకు విమర్శిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఇది మీ దేశాన్ని బలోపేతం చేస్తుంది" అని అన్నారు. 114 రాఫెల్ యుద్ధ విమానాల డీల్‌ను మక్రాన్ సమర్థించారు. ఒప్పందంపై వస్తున్న విమర్శలను తోసిపుచ్చారు. ఈ ఒప్పందంలోని వాణిజ్య అంశం రాఫెల్‌ను తయారు చేసే డస్సాల్ట్ ఏవియేషన్, భారత ప్రభుత్వం మధ్య జరిగే సంభాషనల్లో భాగమని మక్రాన్ అన్నారు.

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని డిఫెన్స్ అక్విజేషన్ కౌన్సిల్(డీఏసీ) 114 రాఫెల్ జెట్ల కొనుగోలుకు ఆమోదం తెలిపిన వారం రోజులకే మక్రాన్ ఈ ప్రకటన చేశారు. దాదాపుగా ఈ ఒప్పందం విలువ రూ.3.25 లక్షల కోట్ల విలువైనది. భారత్-ఫ్రాన్స్ రక్షణ బంధం గురించి మక్రాన్ మాట్లాడుతూ.. వీలైన ఎక్కువ భాగాలు భారత్‌లో తయారు చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

# ఎస్ఐఆర్ కు సన్నాహకాలు త్వరగా పూర్తి చేయండి

**22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈసీ సూచన**
**బిహార్‌లో పూర్తైన ఎస్ఐఆర్ ప్రక్రియ-మరో 9 రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్**




న్యూఢిల్లీ : ఓటరు జాబితాకు సంబంధించి దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నిర్వహించనున్నట్లు ప్రకటించిన ఎన్నికల కమిషన్ ఆ దిశగా చర్యలను ముమ్మరం చేసింది. ఎస్ఐఆర్కు సంబంధించి సన్నాహక పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ నుంచి ఎస్ఐఆర్ మొదలయ్యే అవకాశం ఉంది. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పూర్తయితే దేశమంతా ఆ ప్రక్రియ సంపూర్ణమవుతుంది. ఎస్ఐఆర్ ప్రక్రియ బిహార్‌లో పూర్తి కాగా మరో 9 రాష్ట్రాల్లో కొనసాగుతోంది. అసోంలో ఎస్ఐఆర్ స్థానంలో నిర్వహించిన ఎస్ఆర్ ఈనెల 10న పూర్తయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.

**"నువ్వు ప్రధాని అవుతావు"**

# ప్రియాంకకు బాబా ఆశీర్వాదం..



న్యూఢిల్లీ : అస్సాం అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ గురువారం అస్సాంకు వెళ్లారు. ఆమె రెండు రోజుల పర్యటన ప్రారంభమైంది. పర్యటనకు ముందు ప్రసిద్ధి కామాఖ్య ఆలయానికి వెళ్లారు. ఆ సమయంలో అక్కడ ఉన్న బాబా(సన్యాసి) ఆశీర్వదించడం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గురువారం ఉదయం 10 గంటలకు గౌహతి ఎయిర్ పోర్టులో దిగిన ప్రియాంకా గాంధీ నేరుగా, కామఖ్య ఆలయానికి వెళ్లారు.

ఆ సమయంలో నాగా సాధువుతో ఆమె సంభాషించారు. బాబా ఆమె తలపై చేయి వేసి ఆశీర్వదిస్తూ.. "హమారా బేటీ ప్రధాన మంత్రి బనేగా (మా బిడ్డ ప్రధాన మంత్రి అవుతుంది)" అని అన్నారు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. గాంధీ ఈ ఆశీర్వాదం తర్వాత చిరునవ్వుతో అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ ఏడాది అస్సాంలో జరగబోయే ఎన్నికల్లో అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య పోటీ నెలకొంది. మరోసారి బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుంటే, గత వైభవాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ ఆరాటపడుతోంది.

# బ్రిటన్ రాజు చార్లెస్ సోదరుడు అరెస్ట్

**ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారంలో పదవి దుర్వినియోగంపై ఆరోపణలపై దర్యాప్తు**
**ఇప్పటికే ఆండ్రూ మౌంట్‌బాటెన్-విండ్సర్‌ను అరెస్టు చేసిన యూకే పోలీసులు**



బ్రిటన్ : ప్రపంచవ్యాప్తంగా సంచలనంగా మారిన ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారంలో కీలక పరిణామం జరిగింది. ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న బ్రిటన్ మాజీ యువరాజు, యూకే రాజు చార్లెస్ సోదరుడు ఆండ్రూ మౌంట్‌బాటెన్-విండ్సర్‌ను అక్కడి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ప్రభుత్వ పదవిని దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. 2010లో శిక్ష పడిన లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు ఆండ్రూ కీలకమైన వాణిజ్య నివేదికలు పంపారనే ఆరోపణలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన్ను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. అయితే యూకే చట్టాల ప్రకారం అరెస్టు చేసిన వ్యక్తి పేరును పోలీసులు అధికారికంగా బయటపెట్టలేదు. ఆండ్రూను అరెస్టు చేశారా? అని అడిగినప్పుడు 66 ఏళ్ల వయసు ఉన్న వ్యక్తిని అరెస్టు చేశామని పోలీసులు పరోక్షంగా ధ్రువీకరించారు. ప్రభుత్వ పదవి దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేపట్టామని ఓ ప్రకటనలో వెల్లడించారు. 66వ పుట్టినరోజునే ఆండ్రూను పోలీసులు అరెస్టు చేశారు. ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆండ్రూపై ఆయన సోదరుడు, బ్రిటన్ రాజు చార్లెస్-3 గత ఏడాది కఠిన చర్యలు తీసుకున్నారు. ఆండ్రూను యువరాజు హోదా నుంచి చార్లెస్ తొలగించారు.

జీహెచ్ఎంసీ విభజనపై

# హైకోర్టులో రిట్ పిటిషన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు




తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించడంపై తెలంగాణ కోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. జీవో నంబర్ 55ను సవాల్ చేస్తూ కోర్టులో గురువారెడ్డి అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్‌పై హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. 2027 జనగణన నేపథ్యంలో రిజిస్ట్రార్ జనరల్, సెన్స స్ కమిషనర్ ఆఫ్ ఇండియా జారీ చేసిన సర్క్యులర్ నంబర్ -01 ప్రకారం.. జ్యూరీ డిస్టింక్షన్ ఫ్రీజ్ అమల్లో ఉందని పిటిషనర్ వాదనలు వినిపించారు. మున్సిపల్ సరిహద్దులు మార్చడం, స్థానిక సంస్థల పునర్వ్యవస్థీకరణ చట్ట విరుద్ధమని పిటిషనర్ తెలిపారు. జీవో నంబర్ 55ను రద్దు చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ ధర్మాసనం విచారణ చేసింది. పిటిషనర్ వాదనలు విన్న అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని రెండు ప్రభుత్వాలనూ ఆదేశించింది.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో

# బీసీల ప్రధాన సమస్యల పరిష్కారం

- బీసీ కార్పోరేషన్, ఫెడరేషన్లు ఏర్పాటు చేయించి నిధులు కేటాయింపు చేయిస్తాం
- కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు ప్రయత్నిస్తాం
- బీసీ ఫెడరేషన్ కులాల సమితికి: గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ భరోసా



తెలంగాణ బ్యూరో : త్వరలో జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీల ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని , ప్రధానంగా కామారెడ్డి డిక్లరేషన్ కి సంబంధించి కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలు అమలయ్యేలా చూస్తామని తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బీసీలకు రూ. 20 వేల కోట్లు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించేలా చూస్తానని, అలాగే బీసీ కార్పొరేషన్లు మరియు ఫెడరేషన్లు ఏర్పాటు చేయించి వాటికి పాలక మండళ్లు ఏర్పాటు చేయించి ఆ మేరకు వారికి బడ్జెట్ కేటాయింపులు జరిగేలా ప్రభుత్వంతో చర్చిస్తామని అన్నారు. బీసీ ఫెడరేషన్ కులాల సమితి అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు, కోశాధికారి బోరెద ప్రవీణ్ కుమార్ , తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు జస్వంత్ భాస్కరుడు ఈ మేరకు గురువారం నాడు గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ని అఫ్జల్ గంజ్ లోని ప్రధాన గ్రంథాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ ఇటీవల సారోళ్ళు , సోమ వంశ క్షత్రియ, ఫకీర్, వంజర, శిష్టకరణం, దూదేకుల, తుర్క కాశ, బొందిలి, ఆరెకటిక కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని వీటితోపాటు 2024 మార్చి 12న రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, సగర (ఉప్పర), వాల్మీకి బోయ, కృష్ణ బలిజ (పూసల), బట్రాజు, కుమ్మరి, (శాలివాహన), విశ్వబ్రాహ్మణ, మేదరి, కల్లుగీత ఈ 11 ఫెడరేషన్లకు మరియు మేర, గంగపుత్ర రెండు కార్పొరేషన్లకు వెంటనే పాలకమండలు ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నారన్నారు.

# ఇంటర్ హాల్ టికెట్లు విడుదల

- మొబైల్ ఎస్ఎంఎస్ ద్వారా డౌన్‌లోడ్ లింక్ పంపిన బోర్డు
- హాల్ టికెట్‌పై క్యూఆర్ కోడ్..సెంటర్ లొకేషన్ సులభంగా తెలుసుకునే సదుపాయం
- తప్పులు ఉంటే వెంటనే ప్రిన్సిపాల్ ద్వారా ఫిర్యాదు చేయాలని బోర్డు సూచన

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హాల్ టికెట్ల ప్రక్రియ పూర్తయింది. మార్చి 2026లో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల హాల్ టికెట్లను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తాజాగా విడుదల చేసింది. ఈ ఏడాది దాదాపు 9.9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండటంతో, బోర్డు అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 25, 2026 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. అయితే, విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయంతో పాటు, వారి సంబంధిత కళాశాల ప్రిన్సిపాళ్ల నుండి ధ్రువీకరించిన హాల్ టికెట్లను తీసుకోవాలని బోర్డు సూచించింది. విద్యార్థుల సౌకర్యార్థం వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే లింక్‌ను ఎస్ఎంఎస్ ద్వారా కూడా పంపుతున్నారు. ఈసారి సాంకేతికతను జోడిస్తూ బోర్డు కీలక మార్పులు చేసింది. విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలను సులభంగా , ఖచ్చితంగా గుర్తించడానికి వీలుగా హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ను ముద్రించారు. దీనిని స్కాన్ చేయడం ద్వారా సెంటర్ లొకేషన్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఒకవేళ హాల్ టికెట్‌లో పేరు, ఫోటో, సంతకం లేదా సబ్జెక్టులకు సంబంధించి ఏవైనా తప్పులు ఉంటే, వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా బోర్డు దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు హెచ్చరించారు.

పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. హాల్ టికెట్లు అందిన వెంటనే అన్ని వివరాలు సరిచూసుకోవడం, పరీక్షా కేంద్రాన్ని ఒక రోజు ముందే సందర్శించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని బోర్డు అధికారులు తెలిపారు. ఈ నెలాఖరు నుంచే ప్రారంభం కానున్న ఈ వార్షిక పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా వందలాది కేంద్రాలను సిద్ధం చేశారు.

# కేటీఆర్ మాటలు ప్రజలు నమ్మరు



యెన్నం శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: కేటిఆర్ ఎన్ని ప్రగల్భాలు పలికిన ప్రజలు నమ్మరని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేటిఆర్ ను ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలు అనుకోట్లేదు. కేసీఆర్ స్థానానికి కేటిఆర్ సరిపోడు కేసీఆర్, కేటిఆర్ ను గ్రామీణ ప్రజలు ఆదరించలేదు. అర్బన్ ఓటర్లు ఆదరించలేదు. మీరు కలలు కంటున్న అధికారం ఎప్పటికి రాదు ఇప్పటికైన కేసీఆర్ పామ్ హౌస్ ను వీడి బయటకు వచ్చి ప్రతిపక్ష పాత్ర పోషించాలి. అప్పుడే అధికారంలోకి వస్తారు. రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలపై పోరాటం చేసిండు కాబట్టి ముఖ్యమంత్రి అయిండు. మీటింగ్ లో తిట్టి,సోషన్ మీడియాలో పోకస్ అయితే అధికారం లోకి రారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడానికి మూడు ప్రధాన కారణాలు. రేవంత్ రెడ్డి పరిపాలన విదానం. రైతులను మహిళలను మెప్పిస్తున్నారు. రాహుల్ గాంధీ డైరెక్షన్ లో సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్నారని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ధర్మం, ధైర్యం చత్రపతి శివాజీ నైజం

- జాతి స్వాభిమానాన్ని నిలిపిన యోధుడు
- స్వాభిమానానికి ప్రతీక శివాజీ
- ఆయన పరిపాలన ఎందరికో ఆదర్శం
- ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ధర్మం, ధైర్యం, స్వాభిమానాలకు ప్రతీకగా నిలిచిన మహానాయకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. మహంకాళి నగర్, శంషుగూడలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ హిందూ స్వరాజ్య రాజ్య స్థాపనకు కలను కనడమే కాక ఆ కలను నిజం చేసిన పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. స్వరాజ్య సంకల్పాన్ని కార్యరూపంలో చూపిన శివాజీ మహారాజ్ నాయకత్వం, పరిపాలనా దూరదృష్టి తరతరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. జాతి గౌరవాన్ని కాపాడుతూ ప్రజాకేంద్రిత పాలనను నెలకొల్పిన మహానేతగా శివాజీ మహారాజ్ చరిత్రలో నిలిచారని పేర్కొంటూ యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు ప్రసంగిస్తూ జాతి ఆత్మను మేల్కొలిపిన అజేయ శక్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. అపార శక్తులున్న సామ్రాజ్యాల మధ్య స్వరాజ్య సంకల్పంతో ముందుకు సాగిన ఆయన ధైర్యం, గెరిల్లా వ్యూహాల్లో ప్రతిఫలించిన చాతుర్యం, పరిపాలనలో ప్రతిబింబించిన రాజధర్మం శివాజీ మహత్తును తెలియజేస్తాయని వివరించారు. మహిళల గౌరవం, రైతుల రక్షణ, ప్రజల భద్రతకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం సమగ్ర పరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ జయంతి ప్రతి యువకుడిలో స్వీయ నియంత్రణ, క్రమశిక్షణ, దేశభక్తి విలువలను బలపరచే సందర్భంగా నిలవాలని, స్వదేశాభిమానంతో కూడిన కార్యాచరణే శివాజీ మహారాజ్‌కు నిజమైన నివాళిగా నిలుస్తుందని అన్నారు. శివాజీ యువ సేన



ఆధ్వర్యంలో జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి టప్పా రఘు, నర్సింహ, రమేష్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సేన అధ్యక్షుడు మురళీకృష్ణ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మాధవరం కాంతారావు, మారబోయిన రవికుమార్ యాదవ్, డాక్టర్ కె. నరేష్ కొరడాల, డి. నర్సింగ్ యాదవ్ అతిథులుగా హాజరుకాగా, మణిభూషణ చారి, కేశరావు, రామరాజు, కుమార్ యాదవ్, విజయిత వర్మ, దుర్గా ప్రసాద్, ఎర్రబల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో బీసీలకు పెద్ద పీట వేయాలి

- బీసీలను ఆర్థికంగా బలోపేతం చేయాలి
- బీసీలకు బడ్జెట్‌లో 25వేల కోట్లు కేటాయించాలి
- చీఫ్ సెక్రటరీ రామకృష్ణతో బీసీ నేత, ఎంపీ ఎంపీ ఆర్ కృష్ణయ్య మరియు 14 బీసీ సంఘాలు చర్చలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వచ్చే ఆర్థిక సంవత్సరం బీసీల సంక్షేమానికి, అభివృద్ధికి బీసీల బడ్జెట్ 25వేల కోట్లు కేటాయించాలని 14 బీసీ సంఘాల చీఫ్ సెక్రటరీ రామకృష్ణ తో ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో చర్చలు జరిపారు. ఈ చర్చలలో నీలం వెంకటేష్, సి. రాజేందర్, జిల్లపల్లి అంజే, జి. అనంతయ్య, పగిళ్ళ సతీష్, పర్లగోర్ల మోడీరాందేవ్, శివకుమార్ యాదవ్, వంశీ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో యేటా 25వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించారు. కానీ ఇంతవరకు 10వల కోట్లకు మించి కేటాయించడం లేదు. ఖర్చు పెట్టడం లేదు. గత రెండు సంవత్సరముగా బీసీ సంక్షేమ అభివృద్ధి కుంటు పడింది. కొత్త పథకాలు లేవు. ఫీజులు, స్కాలర్షిప్లు చెల్లించడం లేదు. బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయడం లేదు. ఒక హాస్టల్ బిల్డింగ్ కానీ, గురుకుల పాఠశాల బిల్లులు గాని కట్టలేదు. చివరకు ఒక పైసా ఖర్చు లేని స్థానిక సంస్థల రిజర్వేషన్లు 42 శాతంకు పెంచుతామని వాగ్దానం చేసి పెంచలేదు. బీసీ వ్యతిరేకం చర్యలకు పాల్పడుతున్నారు. పేరుకి బీసీ సంక్షేమ శాఖ కాని ఒక బీసీ ఉన్నత అధికారని కమిషనర్, సెక్రటరీ బీసీని నియమించలేదు. బీసీలను విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో అణచివేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ వ్యతిరేక వైఖరి మార్చుకోకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ బడ్జెటులో క్రింది పద్దులతో బడ్జెటు కేటాయించాలి. బిసి కార్పొరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం రూ. 4 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి. ఒక్కొక కుటుంటానికి 10 లక్షల సబ్సిడీ ఇవ్వాలి. 290 బీసీ గురుకుల పాఠశాలలు అన్నీ అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. భవనాలు, సరైన వసతి సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆశించిన విద్యా ప్రమాణాలు లక్ష్యాలు నెరవేరడం లేదు. కేంద్ర ప్రభుత్వం 80 శాతం నిదులు ఈ పద్దు కింద భవనాల నిర్మాణం కోసం 5 వేల కోట్లు ఇవ్వాలి. కావున దశలవారిగా గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణం చేయడానికి రాష్ట్ర బడ్జెల్లో 20 శాతం కింద 400 కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరారు. మిగతా 80 శాతం కేంద్రం నుంచి తీసుకోవాలి. రాష్ట్రంలో 325 కాలేజీ హాస్టళ్ళు కొనసాగుతున్నాయి. అన్ని కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లోని కొనసాగుతున్నాయి. అద్దె భవనాలకు ఏటా కోట్ల రూపాయల అద్దెలు చెల్లిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 80 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం మ్యాచింగ్ గ్రాంటు కింద దశలవారిగా సొంత భవనాలు నిర్మించడానికి ఈ బడ్జెట్లో 500 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎం .బి .సి కార్పొరేషన్ కు 2 వేల కోట్లు కటాయిండాలి.

5. 12 బి.సి కులాల పెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో 2వల కోట్లు కటాయించాలి.

ఇంజనీరింగ్ / ఎంబీఏ/ఎంసీఏ/పీజీ/డిగ్రీ/ ఇంటర్ తదితర కాలేజ్ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎసి.టి/ ఎస్.సి/ మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బిసి/ఇబిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

విదేశీ విద్య స్టైఫండ్ స్కీమ్ క్రింద అర్హులందరికీ స్టై పండు ఇవ్వడానికి దీని బడ్జెట్ 60 కోట్ల నుంచి 300 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

బి.సి అడ్వకేట్లకు ఇచ్చే పై ఎండ్ నెలకు రూ. 1000 నుంచి 10 వేలకు పెండాలి. బడ్జెటు కేటాయించాలి. అలాగే ఐ.ఐ.టి ఐ.ఐ.ఎం - ఎన్.ఐ.టి తదితర కోర్సులకు కూడా పూర్తి ఫీజులు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. పీజులు కట్టలేక చాలామంది బిసిల సీట్లు వదులు కుంటున్నారు. ఈ సంవత్సరంలో అదనంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంకు ఒక బి.సి గురుకుల పాటశాలలు మంజూరు చేయాలి..

బి.సి స్టడీ సర్కిల్ కు 200 కోట్లు కేటాయించాలి. కోచింగ్ పద్ధతులు మార్చాలి. అర్హులందరికీ ఉద్యోగ, పోలీస్, గ్రూప్-1,2,3,4 సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే ఇతర పోటీ పరికలకు కోచింగ్ ఇవ్వాలి. బి.సి కాలేజీ హాస్టల్ విద్యార్థులకు పాకెట్ మని నెలకు 500 మంజూరు చేయాలి. రాజ విద్యార్థులకు ఇస్తు బి.సి విద్యార్థులకు ఇవ్వకపోవడం న్యాయమా. కులాంతర వివాహాలు చేసుకొని బి.సి కులాల వారికి ప్రోత్సాహక పారితోషికం 2 లక్షల 50 వేలకు పెంచాలి. ఎస్సీ, ఎస్టీ /లకు పిండారు, కాని బి.సి లకు పెందలేదు. ఆడ్ మాదిరిగా పెంచాలి.

# హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ

- క్రూరుడైన ఔరంగజేబుతో పోరాడిన యోధుడు
- శివాజీ పాలన ధర్మ బద్ధంగా కొనసాగింది
- చత్రపతి శివాజీని మతం పేరుతో విమర్శిస్తారు కొందరు
- ఇది మూర్ఖత్వమే అవుతుంది తప్ప న్యాయం కాదు
- బీజేపీ సిద్ధాంతాలు శివాజీకి అనుగుణంగా ఉంటాయి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హిందూ హృదయ సామ్రాట్, మొఘలాయిల అణచివేతకు ఎదురొడ్డి హైందవ సామ్రాజ్య స్థాపననే ధ్యేయంగా అఖండ ధైర్యంతో పోరాడిన ధీరుడు, భారతమాత వీరపుత్రుడు, సాహసానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచిన మహావీరుడు చత్రపతి శివాజీ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి గురువారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు గారు శివాజీ మహారాజ్ గారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, బిజెపి తెలంగాణ పదాధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా దేశ ప్రజలకు, తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శివాజీ మహారాజ్ నుంచి స్ఫూర్తి పొందిన యువత ఈరోజు యావత్ దేశవ్యాప్తంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తోందన్నారు. శివాజీ మహారాజ్ కేవలం ఒక మరాఠా యోధుడే కాకుండా, మొఘలులతో పోరాడి దేశ గౌరవాన్ని కాపాడిన మహనీయుడిగా యావత్ భారతదేశానికి గర్వకారణం అని అన్నారు. శివాజీ మహారాజ్‌ను ఆరాధించడం అనేది ఏ ఒక్క మతానికో, కులానికో పరిమితం కాదు. ఆయన



పాలనలో పరిపాలనా దక్షత, ప్రజాహిత సంస్కరణలు దేశమంతటికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఔరంగజేబు వంటి క్రూర పాలకులతో ధైర్యంగా పోరాడిన శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతిఒక్కరు నడవాల్సిన అవసరం ఉందన్నారు. శివాజీ మహారాజ్ పరిపాలన విధానాలు, ధర్మపాలన, దేశభక్తి భావనలను ప్రతి భారతీయుడు అనుసరించాలని కోరారు.



# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

- 24న ఆర్టీసీ కార్మికుల ఛలో సెక్రటేరియేట్‌కు మద్దతిస్తాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీని విలీనం చేస్తామని మాట ఇచ్చారని ఈ సందర్భంగా కవిత గుర్తు చేశారు. ఈనెల 26 న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న సందర్భంగా ప్రతిరోజు ఒక అంశాన్ని ఆమె ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నారు. తెలంగాణ జాగృతి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. గత ప్రభుత్వమే ఆర్టీసీ విలీన ప్రక్రియ బిల్లును పూర్తి చేసిందని... దానికి గవర్నర్ ఆమోదం తెలుపలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బిల్లు ఆమోదం అయ్యేలా చేస్తే సరిపోతుందని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో రేవంత్ సర్కార్ అమావవీయంగా ప్రవర్తిస్తుందని మండిపడ్డారు. ఆర్టీసీ ఆర్టీసీ ఉద్యోగుల కాళ్లకు ముల్లు గుచ్చితే పంటితో తీస్తా అని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వారి గుండెకు గాయమైన సరే పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకం మొదలైన నాటి నుంచి ఆర్టీసీ ఉద్యోగులపై ఒత్తిడి పెరిగిందన్నారు. చిన్న కారణాలకే వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారంటూ మండిపడ్డారు. ఒత్తిడి తట్టుకోలేక డ్రైవర్లు హార్ట్ ఆటాక్ తో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 16 నుంచి 18 గంటలు పనిచేయిస్తూ ఆర్టీసీ కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ఇబ్బంది పెట్టవద్దని, చిన్న వారిపై ప్రతాపం చూపవద్దని ప్రభుత్వానికి సూచించారు. చిన్న కారణాలకే ఉద్యోగాలు తొలగించిన వారందరినీ వెంటనే ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కవిత కోరారు. ఈ నెల 24 న ఆర్టీసీ ఉద్యోగులు తలపెట్టిన ఛలో సెక్రటేరియేట్ కార్యక్రమానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. అదే విధంగా వారి రిటైర్ మెంట్ బెనిఫిట్స్, జీతాలు పెంపు, పొదుపు చేసుకున్న సొమ్ము ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆర్టీసీ ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం బాధ్యత తీసుకోవాలని కోరారు. మహాలక్ష్మి పథకం పెట్టి ఆర్టీసీకి 3 వందల కోట్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని గుర్తు చేశారు. కానీ ఆక్యుపెన్సీ పెరగటం కారణంగా రూ. 6 వందల కోట్లు అవసరమవుతున్నాయన్నారు. మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టాక ఆర్టీసీకి ఎన్ని నిధులు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని కవిత డిమాండ్ చేశారు. జనంబాటలో భాగంగా ప్రజల దగ్గరకు వెళితే అసలు ఫ్రీ బస్ ఎందుకు పెట్టారంటూ మహిళలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని కవిత చెప్పారు. ఫ్రీ బస్సు పెట్టాక అందుకు అవసరమైన విధంగా బస్సుల సంఖ్యను మాత్రం పెంచటం లేదన్నారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ ను కూడా ఆర్టీసీకి ప్రభుత్వం అందజేయటం లేదని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో 52 రోజుల పాటు ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేశారని, 33 మంది కార్మికులు కూడా చనిపోయారని కవిత గుర్తు చేశారు. కానీ వారికి ఏ మాత్రం న్యాయం జరగలేదన్నారు. పైగా గత ప్రభుత్వం యూనియన్లను కూడా రద్దు చేసిందన్నారు. యూనియన్లను రద్దు చేయటం, ఆర్టీసీకి ఛైర్మన్ ను ఎంపిక చేయకపోవటంతో ఉద్యోగులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పారు. అధికారుల జులుం ఎక్కువై ఆర్టీసీ ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనియన్ల ను పునరుద్ధరిస్తామని మాట ఇచ్చిందని వెంటనే ఆ హామీని నిలబెట్టుకోవాలని కవిత కోరారు.

# బీసీలు తమ హక్కులకై ఉద్యమించాలి

- ప్రభుత్వానికి కనువిప్పు జరిగేలా నేడు నిరసనలు చేపట్టాలి
- కోర్టులో బీసీల బలమైన వాదన వినిపించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః బీసీలు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ పిలుపునిచ్చారు. నేడు ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ..దీక్షలు, నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీల రిజర్వేషన్లపై హైకోర్టులో బలమైన వాదన వినిపించాలని, ఆ తరువాతే ఎంపిటిసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీల్లో చైతన్యం వచ్చిందని, అందుకు ఇటీవల జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలే సాక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలు ఘన విజయం సాధించడం తెలంగాణలో కొనసాగుతున్న 42 శాతం రిజర్వేషన్ ఉద్యమానికి స్పష్టమైన ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా, ఎన్నికలు పూర్తయిన 105 మున్సిపాలిటీల్లో 64 మంది బీసీలు చైర్‌పర్సన్లుగా ఎన్నికై 60.95 శాతం పదవులను కైవసం చేసుకున్నారని తెలిపారు. వైస్ చైర్‌పర్సన్లలోనూ 41 శాతం బీసీలే ఎన్నిక కావడం గమనార్హమన్నారు.

ఏడు కార్పొరేషన్లలో నాలుగు చోట్ల బీసీలు మేయర్ పదవులు దక్కించుకోవడం ద్వారా మొత్తం 57.14 శాతం మేయర్ పదవులను సాధించారని వివరించారు. బీసీ



రిజర్వేషన్ కింద 35 స్థానాలు గెలుచుకోవడంతో పాటు, జనరల్ కోటాలోనూ ఒక మేయర్, 27 మంది మున్సిపల్ చైర్‌పర్సన్లు బీసీ వర్గాలకు చెందడం ఈ ఎన్నికల ప్రత్యేకత అని పేర్కొన్నారు. బీసీలంతా ఏకమై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి రిజర్వేషన్ల అమలుకై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

# కేసీఆర్ తెలంగాణకు ఎలా జాతిపిత అయ్యారు?

- జాతిపిత ప్రజల్లోకి వచ్చి సమస్యలపై ఎందుకు స్పందించడం లేదు
- మాజీ సీఎం కేసీఆర్‌పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః తెలంగాణ రాజకీయాల్లో 'జాతిపిత' అనే పదం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆయన పార్టీ నేతలు 'తెలంగాణ జాతిపిత'గా అభివర్ణించడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశానికి జాతిపిత ఒక్కరేనని, ఆయన మహాత్మా గాంధీ అని.. అలాంటి మహనీయుడితో కెసిఆర్‌ను పోల్చడం గాంధీజీని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. అసలు కెసిఆర్ కు జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆయన అత్యంత ఘాటుగా విమర్శించారు.

నిజంగానే కెసిఆర్ జాతిపిత అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎందుకు స్పందించడం లేదని కడియం శ్రీహరి ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడాల్సిన ప్రతిపక్ష నేత, అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎందుకు నిలదీయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సెంటిమెంట్‌ను వాడుకుని రాజకీయాలు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తీర్చే ఉద్దేశం కెసిఆర్‌కు లేదని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని కడియం ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి, ఓటు వేయడానికి ఇష్టపడలేదని స్పష్టం చేశారు. "కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కూలిపోయేలా నిర్మించడమే కాకుండా, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాళా తీయించారు. ఎన్నో స్కామ్‌లలో ఇరుక్కున్న నేతను జాతిపిత అని ఎలా పిలుస్తారు?" అని ఆయన నిప్పులు చెరిగారు. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదని కడియం దుయ్యబట్టారు.

# బాధ్యత మరింత పెరిగింది : ఎంపీ చామల



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః మున్సిపల్ ఎన్నికల ఫలితాల తో మామీద బాధ్యత పెరిగిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.నా పార్లమెంట్ లో రెండు మున్సిపాలిటిలు ఓడిపోయాం. చేర్యాల,తిరుమల గిరి మున్సిపాలిటీలలో నాయకులకు ,కార్యకర్తలకు మధ్య గ్యాప్ ఉంది, అక్కడ ఉన్న నాయకులు కోవర్టులాగ మరారు. పీసీసి అధ్యక్షుడు .మహేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలసి రెండు మున్సిపల్ పరిధి లోని కోఆర్డినేటర్లతో పోస్ట్ మార్టం చేస్తాం. రిపోర్ట్ తెప్పించి వాస్తవాలను తెలుసుకుంటాం. తిరుమల గిరిలో కాంగ్రెస్ ఓటమికి కారణమైన ఎవరైనా చర్యలు తీసుకోవాలి చర్యలు తీసుకుంటే పార్టీ బాగు పడుతుంది. కేసీఆర్ కవి కృష్ణ శాస్త్రి,శ్రీ శ్రీ లాంటి వాడు. ప్రజల గురించి ఆలోచింది లేదు. కృష్ణ శాస్త్రి లాగ ఆయన బాధలన్ని ప్రజల బాధలు అనుకంటుండు. ఇప్పుడు ఏమైంది ప్రజలు పామ్ హౌస్ లో కూర్చోబెట్టారు. కేసీఆర్ ప్రత్యక్ష పాత్ర పోషించకుండా పామ్ హౌస్ లో పడుకుండు. 2023 నుండి ఆరు సార్లు కేసీఆర్ ఘోరంగా ఓటమి పాలైండు. కేసీఆర్ లక్కీ నెంబర్ ఆరు. కీలకమైన కార్పొరేషన్,మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఓడిపోయాడు. తెలంగాణ లో ఒక నాయకుడికి పది సంవత్సరాలు అధికారం ఇస్తున్నారు. 2023 నుండి 2033వరకు కాంగ్రెస్ అధికారంలో ఉంటది. పది ఏండ్లు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉంటడు. కేటిఆర్ బస్తి మే సవాల్ సోషల్ మీడియా, ట్విట్టర్ కు మాత్రమే బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారం తో ప్రజలు లొంగలేదని ఎంపీ చామల పేర్కొన్నారు.



# ప్రారంభమైన
# రంజాన్ మాసం

**నెలవంక కనిపించడంతో ధృవీకరించిన ముస్లిం పెద్దలు**

**సెహ్రీతో ఉపవాస దీక్షలు ఆరంభం**

**ముప్పై రోజుల తదుపరి ఈద్-ఉల్-ఫితర్ తో ముగింపు**

**ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అతిముఖ్యమైన పండుగల్లో రంజాన్ అత్యంత ప్రధానమైనది. ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో రంజాన్ పండుగను ఆచరిస్తారు. అయితే రంజాన్ అనేది ఒక నెల పేరు. తెలుగు క్యాలెండర్‌లో జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉన్నట్లే.. ముస్లిం ఆచరించే చంద్రమాన క్యాలెండర్‌లో రంజాన్ లేదా రమాదన్ అనేది తొమ్మిదో నెల. ఈ రంజాన్ పండుగ ఆధ్యాత్మిక చింతన, దానధర్మాలు, క్రమశిక్షణ వంటి వాటికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లిం పండితులు చెబుతారు. . రంజాన్ విశిష్టత గురించి తెలుసుకుందాం..**

ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాస దీక్షను విరమించడానికి, ఉపవాస దీక్ష ప్రారంభించే ముందు సెహ్రీ, ఇఫ్తార్ నిర్వహిస్తారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం, రంజాన్ తొమ్మిదో నెలలో.. అది కూడా నెలవంక దర్శనం తర్వాతే ప్రారంభమవుతుంది. ముస్లిం మత విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను పాటించాలి. వీటిని మూడు అష్రాలుగా విభజించారు. తొలి పది రోజుల ఉపవాస కాలాన్ని రహ్మత్ అని, ఈ సమయం దయకు సంబంధించినదిగా, రెండోసారి వచ్చే 10 రోజుల కాలాన్ని బర్కత్ అని, ఇది ఆశీస్సులతో కూడినదిగా, చివరి 10 రోజుల్లో వచ్చే ఉపవాస కాలాన్ని మగ్ఫిరత్ అని, అంటే క్షమాపణకు సంబంధించనదిగా పెద్దలు చెబుతారు. ఈ సందర్భంగా రంజాన్ మాసంలో వచ్చే సెహ్రీ, ఇఫ్తార్ వివరాలను, రంజాన్ ఉపవాస ప్రాముఖ్యత గురించి తెలుసుకుందాం...

**సెహ్రీతో ఉపవాసం ప్రారంభం..**

రంజాన్ మాసం ప్రారంభం అయ్యిందంటే చాలు ముస్లింలందరూ ఉపవాస దీక్షలను ప్రారంభిస్తారు. అరబిక్ నిఘంటువులో ఉపవాసాన్ని సౌమ్ అని అంటారు. ఫార్సీలో ఉపవాసాన్ని రోజా అని అంటారు. సూర్యోదయానికి ముందు సెహ్రీ నిర్వహిస్తారు.

**వివిధ నగరాల్లో సెహ్రీ, ఇఫ్తార్ వివరాలివే**

హైదరాబాద్ నగరంలో ఉదయంం 5:20 గంటలకు సెహ్రీ సాయంత్రం 6:24 గంటలకు ఇఫ్తార్ ఉంటుంది.
బెంగళూరు నగరంలో సెహ్రీ ఉదయం 5:23 గంటలకు.. ఇఫ్తార్ 6:30 గంటలకు
ఢిల్లీ నగరంలో సెహ్రీ ఉదయం 5:22 గంటలకు.. ఇఫ్తార్ సాయంత్రం 6:25 గంటలకు
ముంబైలో ఉదయం 5:42 గంటలకు సెహ్రీ, సాయంత్రం 6:46 గంటలకు ఇఫ్తార్
లక్నోలో ఉదయం 5:08 గంటలకు సెహ్రీ, సాయంత్రం 6:11 గంటలకు ఇఫ్తార్
పూణేలో ఉదయం 5:38 గంటలకు సెహ్రీ, సాయంత్రం 6:42 గంటలకు ఇఫ్తార్
చెన్నైలో ఉదయం 5:12 గంటలకు సెహ్రీ, సాయంత్రం 6:19 గంటలకు ఇఫ్తార్
కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**ఉపవాసం (రోజా)**

ఉపవాసాన్ని అరబీబాష ఇస్లాం దర్శశాస్త్ర పరిభాషలో సామ్ అంటారు. ఉపవాసం అంటే అల్లాహ్ ప్రసన్నత కోసం అల్లాహ్ ఆరాధన ఉద్దేశంతో ఉషోదయం నుంచి సూర్యాస్తమయం వరకు అన్నపానీయాలకు దూరంగా ఉండడంతో పాటు ఉపవాసానికి భంగపరుచు కార్యాలన్నింటికీ విడనాడడం. ఉపవాసాలను ముస్లీంలకు ఫర్జ్ (విధి)గా నిర్ణయించబడింది. ధర్మపరమైన కారణాలు లేకుండా ఉపవాసం పాటించినట్లయితే అతను ఫాసిక్ దురాచారి అవుతాడని హదీస్ చెబుతోంది.

**రంజాన్ సహెరి – ఇఫ్తార్**

ఉపవాస సంకల్పంతో ఉషోదయానికి ముందు తెలవారుజామున ఏదైనా అల్పాహారం తినడం, తాగడాన్ని సహెరి అంటారు. సహెరి భుజించడం ప్రవక్త సంప్రదాయం. సూర్యుడు అస్తమించిన తర్వాత ఉపవాసం విరమించడాన్ని ఇఫ్తార్ అంటారు. సూర్యుడు అస్తమించినట్లు తెలిస్తే ఉపవాసాన్ని వెంటనే విరమించాలి. ఇస్లాం ధర్మశాస్త్రంలో ఉపవాసం (రోజ) పగలు మాత్రమే. ఇఫ్తార్ విందు ఇచ్చేవారికి అల్లాహ్ ఎంతోపుణ్యఫలాన్ని ప్రసాదిస్తాడని ప్రవక్త తెలిపారు.

**సెహ్రీకి ముందే ఆహారం..**

ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, సూర్యోదయానికి ముందు అంటే ఉదయం ఫజ్ర్ ఆజాన్‌తో ప్రారంభమవుతుంది. ఈ సమయంలో సెహ్రీ ప్రారంభమవుతుంది. అంటే రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందే ఆహారం తీసుకుంటారు. దీన్నే సెహ్రీ అంటారు. ఈ సెహ్రీ సమయం ముందుగా నిర్ణయించబడుతుంది.

**ఇఫ్తార్ ప్రాముఖ్యత..**

రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేపట్టే వారందరూ పగటిపూట ఏమీ తినకుండా, తాగకుండా సాయంత్రం నమాజ్ చేసి ఖర్జూర పండ్లతో పాటు ఇతర పండ్లను తిని ఉపవాసాన్ని విరమిస్తారు. సాయంత్రం సూర్యుడు అస్తమించిన సమయాన్ని మగ్రిబ్ అంటారు. దీన్నే ఇఫ్తార్ అంటారు. ఈ సమయంలో ఉపవాసాన్ని విరమించి ఆహారం తీసుకుంటారు. అంటే సెహ్రీకి ముందు ఇఫ్తార్ తర్వాత ఏదైనా తింటారు.. తాగుతారు.

**మతసామరస్యానికి ప్రతీక**

రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతికగా నిలుస్తాయి. రాజరికపు వ్యవస్థ నుంచి నేటి ప్రజాస్వామ్య పాలనలో ఇఫ్తార్విందులకు ప్రాధాన్యం ఉంది. సోదరభావం పెంపొంది.. ఐకమత్యంగా జీవించడానికి దోహదపడుతున్నాయి. రాష్ట్రపతి నుంచి మొదలుకొని గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు అధికారికంగా ఇచ్చే ఇఫ్తార్ విందుల వెనుకసామాజిక అంశాలు దాగి ఉన్నాయి. దేశ ప్రతిష్టను పెంచడమే కాకుండా భారత దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని చాటి చెబుతాయి. గంగా జమున తహజీబ్ అలాగే కొనసాగాలని అశాంక్షిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మతాలకు, కులాలకు అతీతంగా ఇఫ్తార్ సమయంలో పండ్లు ఫలాలు మసీదులకు పంపించడం అనవాయితీగా వస్తోంది.

**రంజాన్ మాసంలో ఏం చేస్తారు?**

ఇస్లాం ధర్మంలోని ఐదు ప్రధాన స్తంభాలలో రంజాన్ ఉపవాసం (సౌమ్) ఒకటి. మిగిలిన నాలుగు: షహాదా (విశ్వాసం), సలాత్ (నమాజ్), జకాత్ (దానం), హాజ్ (యాత్ర).

**ప్రార్థనలు:**

ఈ మాసంలో ముస్లింలు మసీదులకు వెళ్లి సామూహిక ప్రార్థనలు చేస్తారు. పవిత్ర ఖురాన్ పఠనానికి ఎక్కువ సమయం కేటాయిస్తారు.

**దానధర్మాలు:**

తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు జకాత్ రూపంలో దానం చేస్తారు.

**ఉపవాసం నుంచి ఎవరికి మినహాయింపు?**

ఇస్లాం ప్రకారం అందరూ ఉపవాసం ఉండాలని నియమం ఉన్నప్పటికీ, కొందరికి మినహాయిం పులు ఉన్నాయి. అనారోగ్యంతో ఉన్నవారు, ప్రయాణాల్లో ఉన్నవారు ఉపవాసం ఉండాల్సిన అవసరం లేదు. అయితే, వారు కోలుకున్నాక లేదా ప్రయాణం ముగిశాక తప్పిపోయిన రోజులకు బదులుగా మరే రోజైనా ఉపవాసం ఉండాల్సి ఉంటుంది.

## ఉపవాస దీక్ష నియమాలు



రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు కొనసాగిస్తారు. ఉపవాసం ఉన్న వారు కనీసం నోట్లో లాలాజలాన్ని కూడా మింగరు. కనీసం నీరు కూడా తాగరు. మార్చి 02వ తేదీన ప్రారంభమైన రంజాన్ మాసం వచ్చే నెల అంటే 31న మార్చి 2025న ముగుస్తుంది. అయితే నెలవంక కనిపించాకే పండుగ తేదీని నిర్ణయిస్తారు. ఆ మరుసటి రోజే ఈద్-ఉల్-ఫితర్ పండుగను జరుపుకుంటారు. ఉపవాసం ఉండే వారు ప్రతిరోజూ కచ్చితంగా ఐదుసార్లు ప్రార్థన చేయాలి. పవిత్ర రంజాన్ మాసంలో జకాత్ అంటే దానం చేయడం అని అర్థం. జకాత్‌లో భాగంగా తమ ఏడాది సంపాదనలో కనీసం రెండున్నర శాతం నిరుపేదలకు దానం చేయాలి. ఇలా చేయడం వల్ల శుభఫలితాలొస్తాయని నమ్ముతారు.

ఈ మాసంలో చెడు ఆలోచనలకు దూరంగా ఉండి అల్లాహ్‌పై విశ్వాసం ఉంచి, స్వచ్ఛమైన మనసుతో ఉపవాస దీక్షను కొనసాగించాలి.

## ఈ మాసంలో తప్పక టేస్ట్ చేయాల్సిన వంటకాలు



**హలీమ్ :** పవిత్ర రంజాన్ మాసంలో పరిచయం అక్కర్లేని రెసిపీ హలీమ్. ఈ సమయంలో భాగ్యనగరంలో ఏ గల్లీలో చూసినా హలీమ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పుట్టకొస్తాయి. ముస్లిం సోదరులు మాత్రమే కాకుండా నార్మల్గా కూడా చాలా మంది దీనిని టేస్ట్ చేస్తుంటారు. మాంసం, గోధుమలు, పప్పు దినుసులు, మసాలాలు, నెయ్యి, డ్రైఫ్రూట్స్ను గంటల పాటు కట్టెల పొయ్యి మీద ఉడికించి తయారు చేస్తారు. చివర్లో వేయించిన ఉల్లిపాయలు, తరిగిన కొత్తిమీరతో గార్నిష్ చేసి అందిస్తారు. టేస్ట్ చాలా అంటే చాలా బాగుంటుంది.



**పత్తర్ కా గోష్ :** రంజాన్ సమయంలో తప్పక టేస్ట్ చేయాల్సిన ఫుడ్స్ లో ఇదీ ఒకటి. నిప్పు మీద వేడి చేసిన రాతి బండపై మటన్ ముక్కలను కాలుస్తారు. మాంసం లైట్ గోల్డెన్ కలర్ వచ్చేంత వరకు ఉడికిస్తారు. ఆ తర్వాత సుగంధ ద్రవ్యాలు యాడ్ చేసి సర్వ్ చేస్తుంటారు. ఈ నెలలో చాలా హోటల్స్లో ఈ ప్రత్యేకమైన వంటకం అందుబాటులో ఉంటుంది.



**నిహారి – కుల్చా :** హైదరాబాదీలు ఈ రెసిపీని చాలా ఇష్టంగా తింటుంటారు. బీఫ్ లేదా మటన్ లేదా చికెన్ను ఎక్కువ సేపు ఉడికించి ప్రిపేర్ చేస్తారు. సాధారణంగా దీనిని కుల్చా లేదా రోటీతో కలిపి తింటారు. దీని టేస్ట్ కూడా సూపర్గా ఉంటుంది. ఇది ఎక్కువగా ఇరానీ హోటళ్లలో లభిస్తుంది.



**షీర్ ఖుర్మా :** షీర్ ఖుర్మా. సన్న సేమియా, పాలు, డ్రైఫ్రూట్స్, పంచదారతో ప్రిపేర్ చేసే ఈ వంటకం రంజాన్లో చాలా ప్రసిద్ధి కూడా. పండగ నాడు దీనిని కచ్చితంగా టేస్ట్ చేయాల్సిందే. స్వీట్ అంటే ఇష్టపడే వారిని షీర్ ఖుర్మా చాలా బాగా ఆకట్టుకుంటుంది.



**దహీ వడ :** రంజాన్ స్పెషల్ వంటకంగా దీనికి పేరు. పెరుగులో వడను నానబెట్టి ప్రిపేర్ చేస్తారు. ఆపై తరిగిన కొత్తిమీర, దానిమ్మ, ఆమ్చూర్(నేల మామిడి) పొడర్తో గార్నిష్ చేసి వడ్డిస్తారు. ఈ ఐటెమ్ కూడా చాలా హోటల్స్,రెస్టారెంట్లలో లభిస్తుంది.



**షాహి తుక్డా :** రంజాన్ నెలలో రుచి చూడాల్సిన మరో ఫుడ్ ఐటమ్ షాహి తుక్డా. ఈ ఫుడ్ ఇఫ్తార్ విందుకు బెస్ట్ ఆప్షన్ కూడా. పాలు, చక్కెర, యాలకుల పొడి, బాదం, పిస్తా అన్ని వేసి మరిగిస్తారు. ఆ మిశ్రమం దగ్గరకు వచ్చాక అందులో నెయ్యిలో వేయించిన బ్రెడ్ ముక్కలు వేస్తారు. దీని రుచి అద్భుతంగా ఉంటుంది. చాలా ప్రాంతాల్లో ఇది లభిస్తుంది. కేవలం ఇవి మాత్రమే కాకుండా కబాబ్, మటన్ తహారీ, ఖుబానీ కా మీఠా, పాయా, ఖీమ సమోసా వంటివి కూడా రంజాన్ నెలలో టేస్ట్ చేయాల్సిన ఫుడ్స్.

**ఖురాన్ సిద్ధాంతాల ప్రకారం ...**

ప్రతి మనిషి తమ సంపాదనలో ఎంతోకొంత పేదలకు దానం చేయాలి. అందుకే ఈ నెలలో పండ్లు, గోధుమలు, సేమియా, బట్టలు, బంగారం ఎవరి స్థోమతుకు తగ్గట్టు వాళ్ల దాన ధర్మాలు చేయాలని ఖురాన్ చెబుతోంది. నిరుపేదలు కూడా సంతోషంగా ఉండాలన్నదే ఈ దానాల వెనుకున్న ఆంతర్యం అని మతపెద్దలు చెబుతారు.

**వెంకటేశ్వరదాస్ – కల్చరల్ రిపోర్టర్,
విశాఖపట్నం – 99892 65111**



# గూగుల్ ఎఐ క్రికెట్ కోచ్ ఆవిష్కరణ




క్రికెట్ మరియు సాంకేతికత కలిసినప్పుడు, నేటి యువత నుండి ఒక నినాదం వస్తుంది మరియు అది కొత్త ఆట-మార్పుగా మారుతుంది. భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో, ఎఐ -ఆధారిత క్రికెట్ కోచ్ను ఆవిష్కరించడంతో గూగుల్ యొక్క పెవిలియన్ గణనీయమైన దృష్టిని ఆకర్షించింది. ఈ ఎఐ వ్యవస్థ ఆటగాడి బ్యాటింగ్ టెక్నిక్లోని లోపాలను గుర్తించడమే కాకుండా, ప్రొఫెషనల్ కోచ్ లాగా రియల్-టైమ్ దిద్దుబాటు అభిప్రాయాన్ని కూడా అందిస్తుంది. బ్యాటర్ ఎక్కడ తప్పు చేశాడో, ఏ మెరుగుదలలు అవసరమో ఇది గుర్తిస్తుంది మరియు ఖచ్చితమైన సూచనలను అందిస్తుంది; మిగిలినవి ఆటగాడు ఆ దిద్దుబాట్లను ఎంత స్థిరంగా వర్తింపజేస్తాడనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఈ ఎఐ వ్యవస్థ కోసం, గూగుల్ ఎక్స్పో సెంటర్ లోపల ఒక ప్రత్యేక క్రికెట్ పిచ్ను ఏర్పాటు చేసింది. ట్రయల్ డెమోన్స్ట్రేషన్ సమయంలో, ఎఐ కోచ్ కేవలం రెండు నిమిషాల్లో పనితీరు అభిప్రాయాన్ని అందించాడు. పెవిలియన్ను సందర్శించే యువ ఆటగాళ్లకు బ్యాటింగ్ చేసే అవకాశం ఇవ్వబడుతుంది. షాట్ ప్లే అయిన వెంటనే, పిచ్ ముందు అమర్చబడిన హై-డెఫినిషన్ కెమెరాలు మరియు అధునాతన సెన్సార్లు వంటి కీలక సాంకేతిక అంశాలను సంగ్రహించి విశ్లేషిస్తాయి. ఫుట్వర్క్ హెడ్ పొజిషన్ మరియు బ్యాలెన్స్ బ్యాట్ స్వింగ్ మెకానిక్స్ ఆటగాడు షాట్ పూర్తి చేసిన తర్వాత, ఎఐ -జనరేటెడ్ వివరణాత్మక నివేదిక స్క్రీన్పై కనిపిస్తుంది. ఆటగాడు సరైన షాట్ను ఎంచుకున్నాడా లేదా అని సిస్టమ్ మూల్యాంకనం చేస్తుంది మరియు డెలివరీ యొక్క లైన్ మరియు పొడవు ఆధారంగా మెరుగైన ఎంపికను ప్లే చేసి ఉండవచ్చో సూచిస్తుంది. క్రికెట్ 'జెమిని'ని కలుస్తుంది: ఒక కొత్త ఎఐ అనుభవం ఆవిష్కరణ గురించి చర్చిస్తూ, గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ ఇటీవల గూగుల్ ఇప్పుడు మీ 'గూగ్లీ'ని డీకోడ్ చేయడంలో కూడా సహాయపడుతుందని అన్నారు. ఎఐ కోచింగ్ సిస్టమ్ గూగుల్ యొక్క అత్యంత అధునాతన ఎఐ మోడల్, జెమిని ద్వారా ఆధారితం. ఈ సిస్టమ్ ప్రస్తుత పనితీరును విశ్లేషిస్తుంది మరియు షాట్లను చారిత్రక ఐసిసి డేటాతో పోలుస్తుంది. విరాట్ కోహ్లీ లేదా సచిన్ టెండూల్కర్ వంటి క్రికెట్ దిగ్గజాలు అదే డెలివరీని ఎలా సంప్రదించి ఉండవచ్చో కూడా ఇది సూచించగలదు. గ్రాస్రూట్ టాలెంట్ కోసం గ్లోబల్ ప్లాట్ఫామ్ ఐటీ కార్యదర్శి మరియు సీనియర్ స్పోర్ట్స్ జర్నలిస్ట్ విక్రమ్ సింగ్ ప్రకారం, నాణ్యమైన కోచింగ్ అందుబాటులో లేని భారతదేశంలోని మారుమూల ప్రాంతాలలో దాగి ఉన్న ప్రతిభకు ఈ టెక్నాలజీ గేమ్-ఛేంజర్ కావచ్చు. ప్రొఫెషనల్ మౌలిక సదుపాయాలు లేని ప్రాంతాల్లో, ఎఐ కోచ్ వర్చువల్ మెంటర్గా పనిచేయగలదు. కృత్రిమ మేధస్సు ఇకపై కార్యాలయ వ్యవస్థలకే పరిమితం కాదు - ఇది ఇప్పుడు ఆట మైదానంలోకి అడుగుపెడుతోంది, తదుపరి తరం భారత క్రికెట్ ఛాంపియన్లను రూపొందించడంలో సహాయపడుతుంది. గూగుల్ యొక్క ఎఐ కోచ్ యొక్క ముఖ్య లక్షణాలు రియల్-టైమ్ విశ్లేషణ: తక్షణ అభిప్రాయంతో ప్రతి షాట్ యొక్క ఫ్రేమ్-బై-ఫ్రేమ్ వీడియో బ్రేక్డౌన్. సాంకేతిక ఖచ్చితత్వం: బ్యాటింగ్ వైఖరి, బ్యాక్లిఫ్ట్, బ్యాలెన్స్ మరియు టైమింగ్లో లోపాలను గుర్తిస్తుంది. వ్యక్తిగతీకరించిన శిక్షణ: వ్యక్తిగత పనితీరు డేటా ఆధారంగా అనుకూలీకరించిన ప్రాక్టీస్ ప్లాన్లను సృష్టిస్తుంది. మొబైల్ ఆధారిత కోచింగ్: యువ ఆటగాళ్ళు కేవలం మొబైల్ కెమెరాను ఉపయోగించి వారి టెక్నిక్ను మెరుగుపరచుకోవచ్చు, ఖరీదైన కోచింగ్ అకాడమీలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. టెక్నాలజీ క్రీడలో సజావుగా కలిసిపోతున్నందున, ఎఐ -ఆధారిత కోచింగ్ త్వరలో భారతదేశం అంతటా క్రికెట్ ప్రతిభను ఎలా గుర్తించాలి, శిక్షణ ఇవ్వాలి మరియు మెరుగుపరచాలి అనే దానిని పునర్నిర్వచించవచ్చు.







## శ్రీలంక VS జింబాబ్వే

# జింబాబ్వే విజయం



గురువారం కొలంబోలో జరిగిన గ్రూప్ బి టి20 ప్రపంచ కప్ చివరి మ్యాచ్లో జింబాబ్వే శ్రీలంకపై ఆరు వికెట్ల తేడాతో అద్భుతమైన విజయాన్ని సాధించింది. బ్యాటింగ్ ఎంచుకున్న పాతుమ్ నిస్సాంక ఎనిమిది ఫోర్లతో 41 బంతుల్లో 62 పరుగులు చేయగా, పవన్ రత్నాయకే 25 బంతుల్లో 44 పరుగులు చేయడంతో శ్రీలంక 7 వికెట్లకు 178 పరుగులు చేసింది. సమాధానంగా, బ్రియాన్ బెన్నెట్ (63) అర్ధశతకం బాదాడు, కెప్టెన్ సికందర్ రజా (45) అవసరమైన త్వరణాన్ని అందించాడు, జింబాబ్వే 19.3 ఓవర్లలో 182/4 స్కోరు చేసి గ్రూప్లో అగ్రస్థానంలో నిలిచింది. అంతకుముందు, జింబాబ్వే తరపున గ్రేమ్ క్రీమర్ (2/27), బ్లెస్సింగ్ ముజారబాని (2/38) మరియు బ్రాడ్ ఎవాన్స్ (2/35) చెరో రెండు వికెట్లు పడగొట్టారు. రెండు జట్లు సూపర్ 8కి అర్హత సాధించాయి.

## ఇటలీ VS వెస్టిండీస్

# వెస్టిండీస్ విజయం



కెప్టెన్ షాయ్ హోప్ వరుసగా రెండో అర్ధ సెంచరీ మరియు బౌలర్ల క్రమశిక్షణా ప్రదర్శనతో వెస్టిండీస్ ఇటలీపై 42 పరుగుల తేడాతో సునాయాసంగా విజయం సాధించింది, గురువారం కోల్కతాలో జరిగిన ర20 ప్రపంచ కప్లో కరేబియన్లు తమ గ్రూప్ దశ ప్రచారాన్ని అజేయంగా ముగించారు. బ్యాటింగ్లో అస్థిరత ఉన్నప్పటికీ, కరేబియన్ పేస్ మరియు స్పిన్ దాడి కలిసికట్టుగా రాణించి, గ్రూప్ జ నుండి సూపర్ ఎయిట్స్లోకి అడుగుపెట్టి విజయ ఊపును నిర్ధారించింది. 166 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన ఇటలీ 18 ఓవర్లలో 123 పరుగులకు ఆలౌట్ అయింది, మాథ్యూ ఫోర్డ్ (3/19), షమర్ జోసెఫ్ (4/30) మరియు గుడకేష్ మోటీ (2/24) వెస్టిండీస్కు బంతితో ఎక్కువ నష్టం కలిగించారు. కెప్టెన్ హోప్ 46 బంతుల్లో 75 పరుగులు చేసి వెస్టిండీస్ను 165/6 స్కోరుకు నడిపించాడు. ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో హోప్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడటంతో ఇన్నింగ్స్ ఆధిక్యంలో ఉంది, కానీ అనుభవజ్ఞులైన స్పిన్నర్లు బెన్ మనేంటి (2/37) మరియు క్రిషన్ కలుగమగే (2/25) బ్యాక్ ఎండ్లో పరుగుల ప్రవాహాన్ని అడ్డుకుని మొత్తాన్ని అదుపులో ఉంచారు. బ్యాటింగ్కు అనుకూలమైన ఈడెన్ ఉపరితలంపై మెరుపు అవుట్ఫీల్డ్లో, ఇంగ్లాండ్ జట్టు 202 పరుగుల లక్ష్యాన్ని ఇటలీ దాదాపుగా ఛేదించింది, ఇన్నింగ్స్ బ్రేక్ వద్ద లక్ష్యం బలహీనంగా కనిపించింది. కానీ వెస్టిండీస్ బౌలర్లు పెద్దగా ఇబ్బంది లేకుండా ఆ పనిని పూర్తి చేశారు."ఫోర్ అండ్ ఫోర్ అనేది ఫలితం, మీరు మళ్ళీ తదుపరి దశలో కోరుకుంటారు. కాబట్టి దానిని ఒక్కొక్క రోజు తీసుకుందాం" అని ఇప్పటివరకు టోర్నమెంట్లో తన జట్టు అజేయంగా పరుగులు సాధించడం గురించి హోప్ అన్నారు. ముంబైలో నేపాల్తో జరిగిన మ్యాచ్లో కేవలం 10 పరుగులు మాత్రమే ఇచ్చి వికెట్ తీసుకున్న యువ పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ ఫోర్డ్, మరో చక్కని స్పెల్తో పవర్ప్లేలో టోన్ సెట్ చేశాడు. అతను కొత్త బంతితో అసాధారణంగా ఉన్నాడు, మూడు ఓవర్లలో 2/17 గణాంకాలను అందించాడు. జస్టిన్ మోస్కా బౌలింగ్లో 2 పరుగులు చేసి ఇండకర్ బౌలింగ్లో ఔటయ్యాడు. ఆ తర్వాత అతను సయ్యద్ నఖ్వీని హార్డ్-లెంగ్త్ డెలివరీతో అవుట్ చేశాడు. ఆ బంతిని బ్యాట్స్మన్ స్మాష్ చేయడానికి ప్రయత్నించగా మిడ్-ఆఫ్లో క్యాచ్ ఇచ్చాడు. షామర్ జోసెఫ్ బౌలర్లలో ఎంపికయ్యాడు, షార్ట్-బాల్ వ్యూహాన్ని తెలివిగా ఉపయోగించాడు. 15వ ఓవర్లో గ్రాంట్ స్టీవర్ట్ కీలక వికెట్ తీయడం ద్వారా అతను ఇటలీ ప్రతిఘటనను ముగించాడు, పోటీని సమర్థవంతంగా ముగించాడు. మిడిల్ ఓవర్లలో తెలివిగల ఎడమచేతి వాటం స్పిన్నర్ మోటీ అద్భుతంగా ఆడాడు. అతను తన కపటత్వంతో బ్యాట్స్మన్ను దెబ్బతీశాడు, స్కోరుబోర్డు ఒత్తిడిని అలాగే ఉంచాడు మరియు జీజీ స్మట్స్ (24) మరియు ఫామ్లో ఉన్న బెన్ (26)లను వారు వేగవంతం చేయాలని చూస్తున్న సమయంలోనే తొలగించాడు. సగం దశలో, బెన్ క్రీజులో ఉన్నందున, ఛేజింగ్ ఇప్పటికీ సాధ్యమే అనిపించింది. కానీ ఫోర్డ్ నుండి ప్రారంభ దెబ్బల తర్వాత ఇటలీ వికెట్లు కోల్పోతూనే ఉంది. ఇంగ్లాండ్తో జరిగిన మ్యాచ్లో 48 బంతుల్లో 92 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్న స్టీవర్ట్ మరియు మానెంటి వరుసగా ఔట్లు చేయడం వారిని తీవ్రంగా బాధించింది. ఇటలీ నాలుగు మ్యాచ్లో ఒకే ఒక్క విజయంతో తమ ప్రచారాన్ని ముగించింది, నేపాల్పై వారి ఏకైక విజయం. సూపర్ ఎయిట్స్ బెర్త్ను ఇప్పటికే ఖరారు చేసుకున్న వెస్టిండీస్, అన్ని విజయాలతో గ్రూప్లో అగ్రస్థానంలో నిలిచింది.

# అభిషేక్ వరుసగా మూడుసార్లు డకౌట్

బుధవారం నరేంద్ర మోడీ స్టేడియంలో నెదర్లాండ్స్తో జరిగిన ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026 గ్రూప్ ఎ మ్యాచ్లో భారత ఓపెనర్ మరియు ప్రపంచ నంబర్ 1 టీ20 బ్యాటర్ అభిషేక్ శర్మ మూడు బంతులకు డకౌట్గా అవుటైన




తర్వాత అవాంఛనీయ రికార్డును నమోదు చేశాడు. నెదర్లాండ్స్ స్పిన్నర్ ఆర్యన్ దత్ తొలి ఓవర్లోనే సెంచరీ సాధించి శర్మను క్లీన్ అవుట్ చేశాడు. భారతదేశం యొక్క మునుపటి గ్రూప్ ఎ మ్యాచ్లలో ఖూూా మరియు పాకిస్తాన్లపై డకౌట్ అయిన తర్వాత శర్మ కొనసాగుతున్న టోర్నమెంట్లో ఇది వరుసగా మూడవ డకౌట్. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్మన్ ర20 ప్రపంచ కప్లో ఇంకా తన ఖాతాను తెరవలేదు. తాజా అవుట్తో, శర్మ 2026లో ర20×లలో ఐదు డకౌట్లను నమోదు చేశాడు, అతి తక్కువ ఫార్మాట్లో ఒకే క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక డకౌట్లు చేసిన ఓపెనర్లలో కొంతమందిగా అతనిని నిలిపాడు. అవాంఛిత జాబితాలో పాకిస్తాన్కు చెందిన సైమ్ అయూబ్ కూడా ఉన్నాడు, అతను 2025లో ఆరుసార్లు డకౌట్ అయ్యాడు. ఓపెనర్గా ఐదుసార్లు డకౌట్ అయిన శర్మ, చలోమ్వాంగ్ చాట్ఫైసన్ (థాయిలాండ్, 2024), కుశాల్ భుర్టెల్ (నేపాల్, 2024), ధర్మ కేసుమా (ఇండోనేషియా, 2025) మరియు పర్వేజ్ హొస్సేన్ ఎమోన్ (బంగ్లాదేశ్, 2025) లతో పాటు రెండవ స్థానంలో ఉన్నాడు - వీరందరూ ఒక్కొక్కరు ఐదుసార్లు డకౌట్ అయ్యారు. ఒక క్యాలెండర్ సంవత్సరంలో ర20× లలో అత్యధికంగా డకౌట్ అయిన భారతీయుడిగా అభిషేక్ సంజు సామ్సన్ను సమం చేశాడు. 2024లో సామ్సన్ ఐదు సున్నాలు సాధించాడు. ఈ మ్యాచ్కి వచ్చేసరికి, భారత సంక్షోభ వ్యక్తి శివమ్ దుబే మరోసారి అద్భుతమైన అర్ధ సెంచరీతో రాణించాడు, ఇది బుధవారం అహ్మదాబాద్లో జరుగుతున్న ర20 ప్రపంచ కప్లో చివరి గ్రూప్ దశ మ్యాచ్లో నెదర్లాండ్స్తో జరిగిన మ్యాచ్లో నెదర్లాండ్స్తో జరిగిన మ్యాచ్లో 193/6 స్కోరుకు చేరుకోవడానికి తన జట్టుకు సహాయపడింది. ర20 ఔజలో దూబే కేవలం 25 బంతుల్లోనే తన తొలి అర్ధ సెంచరీని నమోదు చేశాడు. దూబే 31 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 66 పరుగులు చేశాడు. దూబే, హార్దిక్ పాండ్యాతో కలిసి ఐదవ వికెట్కు 76 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అభిషేక్ శర్మ మూడు మ్యాచ్లలో మూడు డకౌట్లతో కొనసాగుతోంది. రెండు వరుస సున్నాల తర్వాత, అతను ఆందోళన చెందుతూ తిరిగి ఫామ్లోకి రావడానికి ప్రయత్నించాడు, కానీ డచ్ ఆఫ్ స్పిన్నర్ ఆర్యన్ దత్ బంతి అతని బ్యాట్ను దాటి స్టంప్లను ఢీకొట్టింది. దత్ ప్రారంభంలోనే భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు మరియు బంతి స్టంప్స్పైకి జారిపోతుండగా ఇషాన్ కిషన్ (18) ను కూడా అవుట్ చేశాడు - భారతదేశం 51/2 వద్ద పవర్ప్లేను ముగించింది. రోలోఫ్ వాన్ డెర్ మెర్వే, 41, లాంగ్-ఆఫ్లో అద్భుతమైన, డైవింగ్ క్యాచ్ను తీసి సూర్యకుమార్ యాదవ్ మరియు తిలక్ వర్మ (31) మధ్య ప్రారంభ భాగస్వామ్యాన్ని ముగించాడు. 10 ఓవర్ల తర్వాత భారత్ స్కోరు 74/3. కొన్ని ఓవర్లు ప్రశాంతంగా ముగిసిన తర్వాత, 12వ ఓవర్లో భారత్ దాడికి దిగింది, యాదవ్ లెగ్ సైడ్లో ఒక సిక్స్ కొట్టాడు. 13వ ఓవర్లో భారత్ 19 పరుగులు చేసింది.

# స్టాపేజ్లో ఆర్సెనల్ 2-2 డ్రా

బుధవారం రాక్-బాటమ్ వోల్వ్స్తో జరిగిన మ్యాచ్లో రెండు గోల్స్ ఆధిక్యాన్ని వృధా చేయడంతో పాటు, స్టాపేజ్-టైమ్ ఈక్వలైజర్ను వదులుకోవడంతో ఆర్సెనల్ ప్రీమియర్ లీగ్ టైటిల్ ఛాలెంజ్కు పెద్ద దెబ్బ తగిలింది. బుకాయో సాకా తొలి ఓపెనర్ మరియు పియరో హింకాపీ రెండవ అర్ధభాగంలో చేసిన స్ట్రైక్ మోలినెక్స్లో తమ నియంత్రణను నిలబెట్టుకోవడంతో మైకేల్ ఆర్టెటా జట్టు అగ్రస్థానంలో ఏడు పాయింట్ల ఆధిక్యంలోకి వెళ్లే దిశగా సాగింది. కానీ చివరి సెకన్లలో రికార్డో కాలాఫియోరి టామ్ ఎడోజీ షాట్ను తన నెట్లోకి మళ్లించే ముందు హ్యూగో బ్యూనో లోటును తగ్గించడంతో ఆర్సెనల్ ముగింపు దశలో కుప్పకూలింది. గోల్ కీపర్ డేవిడ్ రాయ మరియు సెంటర్-బ్యాక్ గాబ్రియేల్ మగల్హేస్ మధ్య జరిగిన గందరగోళం తర్వాత, సందర్శకులను షాక్కు గురిచేసింది. వరుసగా రెండవ లీగ్ గేమ్లో, గన్నర్స్ గత గురువారం బ్రెంట్ఫోర్డ్లో జరిగిన 1-1 డ్రా తర్వాత ఆధిక్యాన్ని నిలుపుకోలేకపోయింది. వోల్వ్స్ జట్టు చివరి ఏడు లీగ్ మ్యాచ్లలో కేవలం రెండు మాత్రమే గెలిచి, టైటిల్ రేసులో రెండవ స్థానంలో ఉన్న మాంచెస్టర్ సిటీకి కొత్త ఆశలు కల్పించింది. సిటీ ఆర్సెనల్ కంటే కేవలం ఐదు పాయింట్లు వెనుకబడి ఉంది మరియు వారి ప్రత్యర్థులపై చేతిలో ఒక ఆట ఉంది, అలాగే ఏప్రిల్లో గన్నర్స్తో హోమ్ గేమ్ కూడా ఉంది. సిటీతో గతంలో జరిగిన రెండు టైటిల్ పోరాటాలలో కమాండింగ్ ఆధిక్యాన్ని వృధా చేసిన ఆర్టెటా జట్టు, వారి గత వైఫల్యాల దెయ్యం వెంటాడే ప్రమాదంలో ఉంది. వోల్వ్స్తో జరిగిన మ్యాచ్లో నిమిషాలు తగ్గుముఖం పట్టడంతో ఆర్సెనల్ మరింత ఆందోళన చెందింది, లీగ్ నాయకులు 2004 తర్వాత తమ తొలి ఇంగ్లీష్ టైటిల్ కోసం తమ ప్రయత్నంలో ఒత్తిడిని అనుభవిస్తున్నారనే స్పష్టమైన సంకేతం ఇది. ఆర్టెటా ఆందోళనకు తోడు, సాకా రెండవ భాగంలో మోకాలి గాయంతో బయటకు వెళ్లాల్సి వచ్చింది. ఈ వారం క్లబ్లో అత్యధిక పారితోషికం పొందిన ఆటగాడిగా కొత్త ఒప్పందంపై సంతకం చేసిన ఇంగ్లాండ్ స్టార్ను కోల్పోవడం ఆర్సెనల్ టైటిల్ కలలకు సుత్తి దెబ్బ అవుతుంది. సేఫ్టీలో 17 పాయింట్లతో 11 ఆటలు మాత్రమే మిగిలి ఉండగా, వోల్వ్స్ జట్టు వెనక్కి తగ్గడం దాదాపు ఖాయం, కానీ వారు అద్భుతమైన ఫైట్బ్యాక్తో ధైర్యం పొందవచ్చు. ఆర్సెనల్ ఆశ్చర్యపోయింది గత వారాంతంలో విగాన్పై ఆ స్థానంలో మెరిసిన తర్వాత మరోసారి ఆర్సెనల్ నంబర్ 10గా ఆడుతున్న సాకా, కుడి వింగ్లో తన సాధారణ బెర్త్ నుండి ఎంత దూరంగా ఉన్నాడో చూపించడానికి కేవలం ఐదు నిమిషాలు మాత్రమే తీసుకున్నాడు. డెక్లాన్ రైస్ సాకా వైపు పిన్-పాయింట్ క్రాస్ను ఎగరవేశాడు మరియు




అతను తన పరుగును సరిగ్గా టైం చేసి జోస్ సాను దాటి దగ్గరి నుండి వంగి ఉన్న హెడర్ను నడిపించాడు. డిసెంబర్ 3 నుండి జరిగిన అన్ని పోటీలలో సాకా చేసిన 15 మ్యాచ్లలో ఇది అతని మొదటి గోల్, ఇది ఆర్సెనల్ ఆటగాడిగా అతని సుదీర్ఘ కరువును ముగించింది. ఆర్సెనల్ మదుకే డ్రైవ్ సా నుండి మంచి సేవ్ను బలవంతం చేసింది.

# #CULT పవర్ ఫుల్ ఫస్ట్ లుక్



మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మరోసారి బౌండరీస్ ని దాటి ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. ఫలక్‌నుమా దాస్, దాస్ కా ధమ్కీ వంటి చిత్రాలతో హీరో, దర్శకుడు, నిర్మాత, రచయితగా ఆకట్టుకున్న విశ్వక్సేన్ ఇప్పుడు తన స్వీయ రచన, దర్శకత్వంలో చజఖూ తో రాబోతున్నారు. తారక్ సినిమాస్ బ్యానర్ పై సందీప్ కాకరాల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారతదేశంలో తొలి స్లాషర్ ఫిల్మ్‌గా రూపొందుతున్న ఈ సినిమా టాలీవు డ్‌లో ఇప్పటివరకు చూడని కొత్త ప్రయత్నంగా నిలవనుంది. ఈరోజు, మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ సూట్ ధరించి, నోట్లో సిగరెట్‌తో ముందుకు నడుస్తూ కనిపిస్తు న్నారు. అతని చేతిలో రక్తంతో తడిసిన గొడ్డలి ఉండగా, అతడు వేసే ప్రతి అడుగుతో రక్తం వ్యాపిస్తూ పోస్టర్‌కు డార్క్ టోన్‌ను తీసుకొచ్చింది. ఈ పోస్టర్ మొత్తం చూస్తే వైలెంట్, స్టైలిష్, బోల్డ్ అనుభూతిని కలిగిస్తూ డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తోంది. ఈ చిత్ర టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయను న్నారు. విశ్వక్‌సేన్ మరో పెద్ద అడుగు వేస్తూ 40 మంది కొత్త నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు.

## యూత్‌తో పాటు ఫ్యామిలీకి
# కనెక్ట్ అయ్యే 'బూకి'
### - నిర్మాత రామాంజనేయులు జవ్వాజీ

**అజయ్ దిషన్, ధనుషా హీరో హీరోయిన్స్ గా గణేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్టైనర్ 'బూకి'. విజయ్ ఆంటోనీ సమర్పణలో శరవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. సునీల్, లక్ష్మి మంచు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే తమిల్ లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ ని అందుకుంది. తెలుగులో ఈ సినిమా ఫిబ్రవరి 20న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రామాంజనేయులు జవ్వాజీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.**

**ఈ సినిమా ఎలా ఉండబోతుంది?**
ప్రతి లవ్ స్టోరీ లో కథ ప్రేమతోనే మొదలవుతుంది. కానీ ఈ కథ మాత్రం బ్రేకప్ తో మొదలవుతుంది. బ్రేకప్ తర్వాత ఇప్పటి టీనేజర్స్ ఎలా సఫర్ అవుతున్నారు? ఎలాంటి డిప్రెషన్ కి వెళ్తున్నారు? ఆ బాధను ఎలా హ్యాండిల్ చేస్తున్నారు? అనేది ఈ సినిమాలో ఆసక్తికరంగా చూపించడం జరిగింది. పేరెంట్స్ కి కూడా ఇది చాలా మంచి మెసేజ్ లాగా ఉంటుంది. ఇప్పుడు జనరేషన్ ఎంత స్పీడ్ గా ప్రేమలో కి వెళ్తున్నారో అంత స్పీడ్ గా విడిపోతున్నారు. అప్పుడు ఎదురయ్యే బాధ ఎలా ఉంటుంది? వాళ్ళని సరిగ్గా గమనించి మళ్లీ రైట్ ట్రాక్ లోకి ఎలా తీసుకురావాలనేది చాలా ఇంట్రెస్టింగ్ గా ఈ సినిమాలో చూపించడం జరిగింది.

**తమిళ్ లో ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?**
13న ఈ సినిమా తమిళ్లో రిలీజ్ చాలా అద్భుతంగా అద్భుతంగా వెళుతుంది. నిర్మాతలుగా చాలా హ్యాపీగా ఉన్నాం. సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా తెలుగులో రిలీజ్ కావడం చాలా ఆనందంగా వుంది. దాదాపు 200కు పైగా స్క్రీన్స్ లో ఈ సినిమా రిలీజ్ కాబోతోంది.

**విజయ్ ఆంటోనీ గారితో అసోసియేషన్ గురించి?**
2012లో నేను తమిళ్ లో బ్యాక్ టు బ్యాక్ డిస్ట్రిబ్యూషన్ చేస్తుండే వాడిని. ఆయన మ్యూజిక్ డైరెక్టర్ గా ఉండే సమయం నుంచి నాకు పరిచయం. ఫస్ట్ హీరోగా చేస్తున్నప్పుడు మా ఆఫీస్ కి వచ్చి హీరోగా పరిచయం అవుతున్నానని చెప్పారు. వారి ఫస్ట్ సినిమా కూడా మేము తెలుగులో రిలీజ్ చేయడం జరిగింది. ఆయనతో మళ్లీ రీకనెక్ట్ అయి మంచి సినిమాలు చేయాలని ప్లాన్ చేసాము. మార్గాన్, భద్రకాళి సినిమాలు చేశాం. ఇప్పుడు బూకి వస్తుంది. అలాగే వందదేవుళ్ళు సినిమా చేస్తున్నాము. అది కూడా మేలో రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

**అజయ్ దిషన్ గురించి?**
అజయ్ అద్భుతంగా నటించాడు. అలాగే హీరోయిన్ ధనుషా కూడా తమిళనాడులో సోషల్ మీడియాలో చాలా పాపులర్. తనను కూడా చాలా ఆకట్టుకుంటుంది. డైరెక్టర్ డీవోపీ కావడంతో సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. విజయ్ ఆంటోనీ గారి మ్యూజిక్ కూడా ఈ సినిమాకి చాలా పెద్ద ఎసెట్. ఈ నలుగురు ఈ సినిమాకి నాలుగు పిల్లర్స్.



## శ్రీ విజయ వారాహి మూవీస్ ప్రొడక్షన్ 1 లాంచ్



ఆర్యా హీరోగా పోలూరు కృష్ణ దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్ రూపొందుతోంది. శ్రీ విజయ వారాహి మూవీస్ బ్యానర్ పై మురుకుంట్ల అరవింద్ ఒ విజయ భారతి నిర్మిస్తున్న ఈ కొత్త చిత్రం ఈ రోజు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైయింది. ముహూర్తపు సన్నివేశానికి దశరథ్ క్లాప్ కొట్టారు. నిర్మాత విజయ భారతి కెమరా స్విచాన్ చేయగా, నిర్మాతలు టీంకు స్క్రిప్ట్ అందజేశారు. మూవీ యూనిట్ అందరూ వేడుకలో పాల్గొన్నారు. ఈ చిత్రంలో దశరథ్, వాసుకి, ఆడుకలం నరేన్, సమ్మిట గాంధీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తోంది. రధన్ మ్యూజిక్ అందిస్తుండగా, రామ్ కె మహేష్ డీవోపీ, నార్నీ శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్, అనిల్ పసల ఎడిటర్. మార్చి మొదటి వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మూవీ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత మురుకుంట్ల అరవింద్ మాట్లాడుతూ... నాకు సినిమాలంటే చాలా ఆసక్తి, నా కల మా అబ్బాయి ద్వారా తీరడం చాలా సంతోషంగా ఉంది. మా అబ్బాయికి నటన అంటే చాలా పాషన్. ముంబైలో శిక్షణ తీసుకున్నాడు. అలాగే వైజాగ్ లో సత్యానంద్ మాస్టర్ దగ్గర, అన్నపూర్ణ స్టూడియోలో రాఘవ్ గారి దగ్గర కూడా నటనలో శిక్షణ పొందాడు. తన ఆసక్తి చూసి సొంతంగా ఒక బ్యానర్ ఏర్పాటు చేసి తనని హీరోగా పరిచయం చేయాలని అనుకున్నాము.

## 'హే బల్‌వంత్'తో కచ్చితంగా
# హిట్టు కొట్టబోతున్నాం



'లిటిల్‌హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి', 'ఈషా' వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే బల్‌వంత్' అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోన్నారు. ఈ మూవీలో సుహాస్, శివానీ నగరం, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి ప్రముఖ పాత్రల్ని పోషించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో చిత్రయూనిట్ రిలీజ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశీ నందిపాటి మాట్లాడుతూ .. "ఇప్పటి వరకు మా 'హే బల్‌వంత్' మూవీ గురించి చాలా సార్లు చాలా వేదికలపై చెప్పాం. 650 పైగా స్క్రీన్లలో మా సినిమాను రిలీజ్ చేయబోతోన్నాం. ఇది మా కాన్ఫిడెన్స్‌కి నిదర్శనం. రేపు రిలీజ్ అవుతుండగా.. గురువారం సాయంత్రం నుంచే చాలా చోట్ల పెయిడ్ ప్రీమియర్లను స్టార్ట్ చేశాం.

అన్ని ఏరియాల్లో ఈ పెయిడ్ ప్రీమియర్లను ప్లాన్ చేశాం. వన్ మంత్ డైట్ చేయాల్సిన అవసరం లేకుండా.. వన్ మంత్ జిమ్, రన్నింగ్‌కి వెళ్లాల్సిన పని లేదు. ఒక్క మూడు గంటలు మాకిస్తే.. వన్ మంతకి సరిపడే ఆరోగ్యాన్ని మేం మీకు ఇస్తాం.. మా దగ్గర మంచి స్టోరీ, మంచి ఎమోషన్ ఉంది. మా దగ్గర మంచి ఎంటర్టైన్మెంట్ ఉంది. థియేటర్లోనే చూడాల్సిన సినిమా ఇది. అందరూ వచ్చి హాయిగా నవ్వుకుని వెళ్లండి. మేం కచ్చితంగా హిట్టు కొట్టబోతోన్నామ'ని అన్నారు.

## ఉత్కంఠను రేకెత్తించేలా
# 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' ట్రైలర్

రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన వెబ్ సిరీస్ 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. 'రెక్కీ', 'విరాటపాలెం' మేకర్స్ నుంచి రాబోతోన్న మరో ఇంట్రెస్టింగ్, క్రైమ్, థ్రిల్లర్ 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. సౌత్ ఇండియా స్క్రీన్స్ బ్యానర్ మీద కె.వి. శ్రీరామ్ నిర్మించిన ఈ చిత్రానికి కృష్ణ పోలూరు దర్శకత్వం వహించారు. ఆరు ఎపిసోడ్స్‌గా రూపొందిన ఈ సిరీస్‌ని ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో దీనికి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు. 'అమ్మికి ఏమైందో అని భయంగా ఉంది రమేషా' అనే డైలాగ్‌తో ట్రైలర్‌ను ఓపెన్ చేశారు. ఆ తరువాత కూతురి మీద తండ్రికి ఉన్న ప్రేమను చూపించారు. 'నాకు జాబ్ ఎక్కడ వచ్చిందో తెలుసా?'.. 'ఫస్ట్ జీతం రాంగానే తీసుకెళ్లి మా నాన్న చేతిలో పెట్టాలి' అని చెప్పే డైలాగ్స్‌తో కూతురికి తండ్రి మీదున్న ప్రేమను చూపించే ప్రయత్నం చేశారు. ఆ తరువాత కూతురు మిస్ అవ్వడం, పోలీస్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభమయ్యే సీన్లతో ట్రైలర్ ఆద్యంతం ఇంట్రెస్టింగ్‌గా మారింది. 'కళ్ల ముందే ఏదో ఉంది.. కానీ నేను ఏదో మిస్ అవుతున్నాను.. నేను ఏం మిస్ అవుతున్నాను' అని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రెబెకా జోసెఫ్ పాత్రలో ఉదయ భాను చెప్పిన డైలాగ్స్‌తో చాలానే ట్విస్టులు సినిమాలో ఉన్నాయని అర్థం అవుతోంది. ఇక స్వాతి అనే అమ్మాయి ఎలా మిస్ అయింది? దీని వెనుకున్నది ఎవరు? హాస్టల్‌లో స్నేహితులు కారణమా? ఆఫీసులో గొడవలా? ఈ కేసులో తండ్రి పాత్ర ఏంటి? అనే పలు రకాల ప్రశ్నల్ని లేవనెత్తేలా ట్రైలర్‌ను అద్భుతంగా కట్ చేశారు. ఇక ఈ మిస్టరీలు తేలాలంటే ఫిబ్రవరి 27 వరకు ఆగాల్సిందే. జీ5లో ఈ వెబ్ సిరీస్‌ని ఫిబ్రవరి 27 నుంచి స్ట్రీమింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే.



## 20న
# 'టాక్సిక్' టీజర్



రాకింగ్ స్టార్ యశ్ నటించిన 'టాక్సిక్ : ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' నుంచి మేకర్స్ న్యూ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ సినిమా టీజర్‌ను ఫిబ్రవరి 20న ఉదయం 9:35 గంటలకు విడుదల చేస్తామని టీం ప్రకటించింది. ఈ మేరకు రిలీజ్ చేసిన న్యూ పోస్టర్ అందరిలోనూ అంచనాల్ని పెంచేసింది. ఇందులో రాయ పాత్రలో యశ్ రక్తాన్ని ఏరులై పారించినట్టుగా కనిపిస్తోంది. మంచు ప్రాంతమైనా కూడా ఎర్రని రక్తంతో నిండిపోయింది. ఇక అలా రక్తపాతాన్ని సృష్టించిన అనంతరం యశ్ మత్తులో మునిగేందుకు మందు తాగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ ఏడాది జాతీయ, అంతర్జాతీయంగా సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రాల్లో 'టాక్సిక్' ఒకటిగా నిలిచింది. ఒక్కో కారెక్టర్, పాత్రకు సంబంధించిన సంబంధించిన లుక్‌ను రివీల్ చేస్తూ వదిలిన పోస్టర్లు ఎంతటి సంచలనాన్ని క్రియేట్ చేశాయో అందరికీ తెలిసిందే. 'టాక్సిక్' వరల్డ్‌ని పరిచయం చేసేలా యశ్ బర్త్ డే సందర్భంగా వదిలిన గ్లింప్స్ ఒక్కసారిగా అంచనాల్ని రెట్టింపు చేసింది. ఇక ఈ మూవీ నుంచి మరి కొంత కథను రివీల్ చేసేలా టీజర్‌ను కట్ చేశారు. ఇది సినిమాలో స్పష్టమైన చిత్రాలను, వాతావరణాన్ని, ఆ ప్రపంచాన్ని ప్రేక్షకులకు తెలియజేస్తుంది. 'టాక్సిక్' సినిమాలో కియారా అద్వానీ నదియాగా, హుమా ఖురేషి ఎలిజబెత్‌గా, నయనతార గంగగా, తారా సుతారియా రెబెక్కాగా, రుక్మిణి వసంత్ మెల్లిసాగా అద్భుతమైన పాత్రల్లో కనిపించనున్నారు. చివరగా రాయ పాత్రలో యశ్‌ను చూపించిన తీరు, వదిలిన పోస్టర్ ఫ్యాన్స్‌కి కిక్కిచ్చింది.

## శ్రీనాథ్ మాగంటి
# 'మెన్షన్ హౌస్ మల్లేష్' సాంగ్



శ్రీనాథ్ మాగంటి హీరోగా బాల సతీష్ దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం 'మెన్షన్ హౌస్ మల్లేష్'. గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల హీరోయిన్స్. కనకమేడల ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజేష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలలై ఈ సినిమా ఫస్ట్ సింగిల్, టీజర్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ మింగలేక మంగళారాం సాంగ్ రిలీజ్ చేశారు. సురేష్ బొబ్బిలి అందరికీ కనెక్ట్ అయ్యే ట్యూన్ ని కంపోజ్ చేశారు. బిత్తిరి సత్తి పెక్యులర్ వోకల్స్ సాంగ్ లో హైలెట్ గా నిలిచింది. మల్లేష్ క్యారెక్టర్ గురించి ఎంటర్టైనింగ్ చెప్పిన విధానం అలరించింది. తరుణ్ సైదుల్ రిలిక్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, రాజ్ కుమార్ కసిరెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీవోపీ అమ్మముత్తు, ఎడిటర్ గ్యారీ బి.హెచ్. 'మెన్షన్ హౌస్ మల్లేష్' మార్చి 6న గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

## అమ్మా... నాకు ఆ
# అబ్బాయి కావాలి



జి.ఎస్.ఆర్.మూవీ మేకర్స్ పతాకంపై పవన్ మహావీర్ ను హీరోగా పరిచయం చేస్తూ... ప్రముఖ మహిళా వ్యాపారవేత్త జి.శైలజా రెడ్డి నిర్మిస్తున్న ముక్కోణపు ప్రేమకథాచిత్రం అమ్మా... నాకు ఆ అబ్బాయి కావాలి. శివాల ప్రభాకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ వినూత్న ప్రేమ కథాచిత్రం షూటింగ్ కి ముందే పాటల రికార్డింగ్ పూర్తి చేసుకుని సంగీత సౌరభాలు వెదజల్లుతోంది. పవన్ మహావీర్ సరసన సుహాన జంటగా నటిస్తున్న ఈ చిత్రంలోని మరో హీరోయిన్ ను త్వరలో రివీల్ చేస్తారు. ప్రముఖ సంగీత దర్శకుడు సాయి కార్తీక్ స్వర సారథ్యంలో... దర్శకుడు శివాల ప్రభాకర్ సమకూర్చిన సాహిత్యానికి సుప్రసిద్ధ గాయనీగాయకులు చిత్ర, హరిణి, బృంద, అరుణ్, సాయి చరణ్, కృష్ణ తేజస్వి గాత్రమందించారు. హైదరాబాద్, సారధి స్టూడియోలో అత్యంత ఘనంగా అతిరథమహారధుల సమక్షంలో ప్రారంభోత్సవం జరుపుకున్న ఈ చిత్రం ఈనెల 19 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. రాజమండ్రి సమీపంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం పట్టిసీమలో ప్రారంభమయ్యే ఈ షూటింగ్ తదుపరి వైజాగ్, అరకు ప్రాంతాలకు షిఫ్ట్ కానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044